



రామాయణం


విచారణ

శ్రీరామ కాల నిర్ణయ బోధిని









సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

నన్ను "నేను" చేరుకోవటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంధ వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2030020024995

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాధ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీరామచన్ద్ర పరబ్రహ్మణే నమః.

శ్రీరామకాలనిర్ణయబోధిని.

ఇది

శ్రీమా౯ శ్రీ కోవిల్ కందాడై
వేంకట సుందరాచార్యులయ్యావారులుంగారిచే
రచింపఁబడినది.

చెన్నపట్టణము
ఆనందముద్రాయంత్రాలయాధికారులగు
ఆర్. వేంకటేశ్వర కంపెనివారివలనఁ
ప్రకటింపఁబడినది.

1913.

దీని వెల.] [౦-౮-౦.

ఉపోద్ఘాతము.

శ్రియఃపతియు, శ్రీవైకుంఠనికేతనుఁడును, నిత్యముక్తానుభావ్యుండును, నిరతిశయానందయుక్తుండును, సర్వజనమోక్షప్రదుండు నగు శ్రీమన్నారాయణుని విభవావతారంబగు శ్రీరామచంద్రుని మహిమల ననేకు లనేకవిధముల విరచించిరి. అందుముందుగ రచితంబయినదియు, కావ్యంబుల కాదిమకావ్యంబైనదియు, నవరసభరితంబైనదియు వాల్మీకంబు. దానిని బ్రధానంబుగా గ్రహించి కొందఱును, పురాణేతరంబులనుండు గాథలనందుకొని రామకథకు సందర్భింపఁజేసి మఱికొందఱును, రామాయణంబు లను పేరట కథాబాహుళ్యముఁ బెంచి వారివారిచిత్తవృత్తుల ననుసరించిన గ్రంథములు రచించియుండిరి. నేనీగ్రంథమును రచింపఁబూని యీమహాపురుషమహిమాభివర్ణితంబులగు ననేకగ్రంథములను జూచితినిగాని శ్రీరామమహిమార్ణవంబనదగు వాల్మీకమునకంటె నధికరుచికరంబై యకళంకముగ నవతారచరితమును దెలుపు గ్రంథమింకొకటి కలదనితలంప నవకాశమించుకయుఁ గలుగలేదు. కనుకనే వ్రాయఁబూనిన యీరామాయణకాలనిర్ణయబోధినికి వాల్మీకమునె ప్రమాణంబుగఁగొని దానికనుగుణంబులగు శ్లోకరత్నంబుల నామహార్ణవంబును దఱచిచేకొని యీమహాపురుషునికాలనిర్ణయంబు నిందు వివరించితిని. కొంద ఱీగ్రంథమువలన నేమిప్రయోజనంబని తలంతురు. పలువురయభిప్రాయంబులు పలుతెఱంగులఁ జెలంగుఁగాని యొక్కగతినేకీభవించుట యరుదు. ఒరులయభిప్రాయంబుల నందుకొని వారివారియుద్దేశముల ననుసరించి గమనించుటకుఁ గవికిని సాధ్యంబు గాదు. రామాయణాదిగ్రంథంబుల నెన్నిటిని జదివినఁ జదువరులు ప్రధానంబుగాఁ దెలిసికొనఁదగిన శ్రీరామజననము, శూర్పణఖాదుల పరిభవంబును, రావణవధయు, నింక నేకాలమందెచ్చోట నేయేవైభవంబులను నడపికో యాయావివరములను దెలిసికొనుట కాయాగ్రంథంబులు సూక్ష్మబోధకంబులు గావనుట యందఱికిని తెలిసినయంశమే. పైవిషయములను గుఱించి నిరంతరరామకథాహ్లాదులై రామాయణాదిగ్రంథములను బఠించువారి నెవరడిగిన వారనుమానించి యాయావిషయంబులు పరిశీలించి చెప్పవలసినవని పుస్తకాపేక్షను గోరుచు వారిని తృప్తిపఱచుట కాని విస్పష్టముగ కాలనిర్ణయంబుచేయుటకు సంకోచించుచుందురు. కనుకనీగ్రంథమును బరిశీలించిన సర్వజనులు నట్టిసంకోచమించుకయు లేకయే శ్రీరామావతారకాలనిర్ణయంబును దెలిసికొని యానందింతురని దీనిని రచించితిని. నేనిందులకై చేసినకృషి నేస్తవంబుగాఁ గొ

నుట యనుచితంబుగాన నదిచదువరులె గ్రహింపవలయునని వారికివిడిచితిని. మఱియు దీనిని నే రచించుకాలమున శ్రీరామాయణకాలనిర్ణయప్రకాశిక యని నామకరణంబు చేయుటవలన నీగ్రంథమునుచూచినపండితోత్తములు తా మిచ్చినయభిప్రాయంబు లానామముననే యిచ్చిరి. పిదప నొకరు దీనికి శ్రీరామకాలనిర్ణయబోధిని యనుపేరి నుంచిన బాలబోధకంబని దీనిమీఁదనిచ్చువారి యభిప్రాయంబున నభివర్ణించుటచే సుకరమని దానినే నేనీగ్రంథమునకు ముద్రాపణకాలంబున స్థిరపఱిచితిని. ఆనామములు రెండును నేకార్థమునే విశదపఱచుచుండిన నియ్యది సుఖబోధకము గాన నిటుల నామకరణ మొనర్చుటకుఁ గారణము.

విద్వజ్జనవిధేయుఁడు,
శ్రీవేంకట సుందరాచార్యస్వామి,
గ్రంథకర్త.

శ్రీమతే రామానుజాయ నమః.

శ్రీరామకాలనిర్ణయబోధిని.

బాలకాండము.

శ్లో॥ రామాయ రామభద్రాయ రామచన్ద్రాయ వేధసే
రఘునాథాయ నాథాయ సీతాయాః పతయే నమః ॥

శ్రీరాముఁడు పరంధాముఁ డనియు, సీత లోకమాత యనియు, భరతుఁడు నిఖిలజనరక్షణదీక్షాదక్షవైరివిక్రమహారశ్రీచక్ర మనియు, లక్ష్మణుఁడు త్రివిధాసదృశకైంకర్యగుణలక్షణుఁ డగుననంతుఁ డనియు, శత్రుఘ్నుఁడు నిజధ్యానధ్వస్తపాతకసంచయం బగుపాంచజన్య మనియుఁ, దమతమ గుణానురూప నామములం గొనియాడఁబడియెదరు. జ్ఞానబలైశ్వర్యవీర్యశక్తితేజము లను నాఱుగుణంబులం బరిపూర్ణుం డగునారాయణుం డీతెఱఁగునం దనచే సృజింపఁబడినయిజ్జగంబున నెటనో యొకగ్రామమున నొకనరునికిం దా సుతుఁడై పరివారము సందడ పొందుపఱచి యవతరించుటం జూఁడ నభాగ్యు లగుచేతనుల సభాగ్యులఁగఁ జేయుటకే! కానిచో! సర్వమంగళస్వరూపునకు నీనరజన్మ మేల? ఘోరారణ్యసంచరణ మేల? ఈ పత్నీహరణజనితదుఃఖ మేల? స్వభావచపలమర్కటరాజాశ్రయణాదు లేల? ఇట్టియాపదల వినినంతనె యాపాదమస్తకము గగుర్పొడిచి పగఱకైన నిట్టియిక్కట్టు రాఁగూడదని తోఁచుఁగద! ఇక నట్టిజగదవనదీక్షాబద్ధకంకణుఁ డగుమన కథానాయకునిపట్ల నుడువంబనిలేదు. భారతరామాయణము లను రెండుగ్రంథము లితిహాసము లనంబడు. అందులో భారతము వర్తమానయుగ సన్నిహిత పూర్వయుగాంతమున జరగినటులు గన్పట్టు. శ్రీరామాయణము పంచమ త్రేతాయుగ చతుర్థభాగమునం జరగినటులు దెలివిడి యగు. ఇదియే యొకచిత్రము. మనచిఱుతందనమున నొనర్చినకర్జముల నెన్నఁట మనకశక్యముగ నుండ నిరువదిమూఁడు మహాయుగములకుం బూర్వ మగుకథ నిరికను బోనీయక కాపాడినందులకు మనపూర్వుల కెంతయు వందనములఁ జలుపంజను. ఇయ్యది యటు లుండనిండు. అనాది యగువేదమున కవిచ్ఛిన్నముగ ఘనజటాదుల నభ్యసింపఁ గలయతిశయ శేముషీకుల కిది యొక వింతయా? ప్రకృతము ననుసరింతము. శ్రీరాముం డేసంవత్సరమున నవతరించెనో కొంచెము విచారింతము. కృత, త్రేతా, ద్వాపర, కలి లని యుగములు నలుదెఱంగులఁ బరఁగు. నాల్గింటిమొత్త మొకమహాయుగ మనంబడు. డెబ్బదియొక్క మహా

యుగము లోకమన్వంతరము. ఆర్గురుమనువులకాలం బిదివఱకు గతం బయ్యె. ఇవుడేడవది యగు వైవస్వత మన్వంతరమున నిరువదియెనిమిదవ మహాయుగము జరగుచున్నయది. మన కథానాయకునిజనన మీ మన్వంతరమున నైదవమహాయుగమునం గడచిన త్రేతాయుగమున నాల్గవభాగమున ముప్పదివేలసంవత్సరము లుండుతఱి విలంబిసంవత్సర చైత్రశుద్ధ నవమీ సౌమ్యవాసరమున మధ్యాహ్నము కర్కటకలగ్నమున నవతరించెనని కబ్బములఁ గన్పట్టు. [1] గర్భము ధరించినపండ్రెండవమాస మగుచైత్రమున శుక్లపక్షనవమీ పునర్వసు నక్షత్రమున మధ్యాహ్నము కటకలగ్నమున గురుచంద్రయోగమున నైదుగ్రహంబు లుచ్చస్థితి నుండుసమయమునఁ గౌసల్య రామునిం గనియె. [2] ప్రమాది, ఖర, శోభకృత్, రాక్షస, ప్రభవ, సంవత్సరములందు ధనుస్సున గురుఁడుండిన కుంభ, కర్కటక, ధను, ర్మేష, కన్యా, రాసులను శనియుండు. కాన ఖర సంవత్సరమున ధనుస్సున గురుఁడుండఁగఁ గటకమున శని యుండును. తదాదిగ నెనిమిదవది యగు విలంబి సంవత్సరమున కర్కటకమున గురుఁడుండి తులయందు శని యుండెను. కాన జననము విలంబియనుట నిజము. పంచగ్రహోచ్ఛయనునది గణితమార్గమున సాధింపఁదగు నంశముగాన దానినిందుఁ గనఁబఱచిన నది సుఖబోధకంబుగాక చదువరుల కగమ్యగోచరముగ నుండనోపునని విరమించితిని. ఇట్టిగ్రహసంపత్తి గలచైత్రమాసమున శుక్లపక్షనవమిని, పునర్వసు నక్షత్రయుత మగుమధ్యాహ్నకాలమున, కర్కటకలగ్నమున గురుచంద్రయోగము పంచగ్రహోచ్ఛ మొదలగువిషయము లన్నియు నావిలంబిసంవత్సరమునఁ గలిగి యుండియు నితరసమయమున లేకుండుటనుబట్టి చూడ నయ్యదియే జననసమయమని నుడువవలసివచ్చె. ఇక్ష్వాకుఁడు భగవంతుని కొఱకుఁ దపంబొనర్ప [3] నీచే నారాధింపఁబడు నేను రఘువంశజులకు రాజధాని యగునయోధ్యకుం జనఁ గోర్కెగలదనియు వార లచట నన్నుఁ జతుర్యుగ చతుష్టయకాలముం బూజింపఁ జోళదేశమునఁ గావేరీతట పరిసర చంద్రపుష్కరిణీ తీరమున శయనింపంగలననియుఁ బితామహునకు శ్రీరంగనాథుఁడు దెలుప నాతఁడు శ్రీరంగధామము నిక్ష్వాకునకు సమర్పించు

---

(1) 1-18-8 శ్లో॥ తతశ్చ ద్వాదశేమాసే చైత్రే నావమికే తిథౌ। నక్షత్రేదితిదైవత్యే స్వోచ్చసంస్థేషు పంచసు ॥ గ్రహేషు కర్కటే లగ్నే వాక్పతావిందునా సహ । ప్రోద్యమానే జగన్నాథం సర్వలోకనమస్కృతం॥ కౌసల్యా జనయద్రామం సర్వలక్షణసంయుతం । విష్ణోరర్ధ మ్మహాభాగ మిక్ష్వాకుకులనందనమ్ ॥

(2) కాలప్రకాశికాయాం॥ ప్రమాదిఖరశోభకృద్రాక్షసప్రభవేషుచ । ధనుర్గురుః ప్రమాద్యాది వర్షాణాంతు యథాక్రమాత్ ॥ కుంభికర్కిధనుర్మేష కన్యారాశౌ శనిః క్రమాత్ ॥

(3) శ్రీరంగమాహాత్మ్యే॥ శ్రీభగవానువాచ॥ త్వయార్చితోహమధునా శ్రీరంగేధామ్నిపద్మజ॥ అయోధ్యాం గంతుమిచ్ఛామి రఘుభిఃపరిపాలితామ్॥ తే మాం తత్రార్చయిష్యంతి చతుర్యుగచతుష్టయమ్॥ తతఃపరం ప్రయాస్యామి కావేరీం చోళరక్షితాం। చంద్రపుష్కరిణీతీరే శయిష్యేహంచతుర్ముఖ॥

టయుఁ [1] బుత్రపౌత్రయుతుండై ఫాల్గుణశుద్ధ పూర్ణిమా ఫల్గునీనక్షత్రమున నుత్సవముల నతండు జరపుటయు నటులు జరగుచునుండ [2] నైదవ త్రేతాయుగమునఁ బుత్రార్థియై దశరథుఁడు హయమేధ మొనర్చెననియుం గలదు. కాన నైదవ మహాయుగాంతర్గత త్రేతాయుగమునం బీయనయవతార మని నిర్ణయింపఁదగును. [3] తదనంతరము, రవి మీనమందుండ వసంత ఋతువున రోహిణీనక్షత్ర భద్రవాకరణ మందవాసరమున నుషఃకాలమున నిక్ష్వాకుకులధన మగుశ్రీరంగధామమును ధ్వజసహితముగఁ బ్రియుండగువిభీషణునకు శ్రీరాముఁ డొసంగె. [4] ఇక్ష్వాకుకులధనమును బొంది లంకకుం జనునెడఁ జోళదేశమునఁ గావేరీతీరమున నతండు (శ్రీరంగనాథుఁడు) శయనించె. కాన పంచమ త్రేతాయుగ చతుర్థభాగమున విలంబిసంవత్సర చైత్రశుద్ధ నవమి శ్రీరామజనన మనియు వనవాసాంతమున నన ధాతృసంవత్సర చైత్రశుద్ధ సప్తమీ గురువార పుష్యమీనక్షత్రమునఁ బట్టాభిషేకంబు జరగం దదుత్సవావలోకనాగతుఁ డగువిభీషణునకు నామాసాంత మమావాస్యా రోహిణీనక్షత్ర భద్రవాకరణ మందవాసరమున నుషఃకాలమున విభీషణునకు దయచేయుటయు నను నంశములు స్థిరపడినవి. ఇఁకఁ బాయసవిభాగవిషయము విచారింతము. [5] దశరథుఁడు కౌసల్యకుఁ బాయసమునం దర్ధమిచ్చె. కైకేయికి మిగిలినసగము నిచ్చె. అమృత తుల్య మగుపాయసమున నామిగిలిన సగము వెండియు సుమిత్ర కిచ్చెనని యున్నది. ఇటు లర్థ మొనర్చినఁ బరస్పర విరోధము లుప్పతిల్లు. [6] ప్రత్యక్షముగ విష్ణుచతుర్భాగము భరతుఁడనియు, సుమిత్రా పుత్రు లగులక్ష్మణశత్రుఘ్ను లిరువురు విష్ణ్వర్ధభాగ మనియుం గలదు. కాన తదనుగుణ్యముగ నర్థముం జేయవలయు. అనఁగఁ గౌసల్యకు సగభాగమును సుమిత్రకు సగములో సగము (నాల్గవభాగమును,) కైకేయికి మిగిలినసగమును నీయఁ బాయసము తుదముట్టును. శత్రుఘ్నజననకారణ మగుపాయస ముండదు. కాన యొకవిరోధము. కౌసల్యకు సగభాగమును సుమి

---

(1) ఫాల్గునేమాసి దేవస్య నక్షత్రే భగదైవతే। ఉత్సవావభృథంచక్రే పుత్రపౌత్రైస్సమన్వితః॥ (2) త్రేతాయుగే పంచమే తు రాజా దశరథోనఘః। పుత్రార్థం హయమేధేన యష్టుం సముపచక్రమే॥ (3) అథమీనరవౌమాసే వసంతర్తౌశుభాన్వితే। ప్రాజాపత్యేచనక్షత్రే భద్రాయాంమందవాసరే॥ ఉషఃకాలే శుభే లగ్నే రామేణాక్లిష్టకర్మణా। ఇక్ష్వాకూణాంకులధన మాత్మనోఽభ్యధికం తదా॥ శ్రీమద్రంగం మహద్ధామ సధ్వజం సపరిచ్ఛదం। విభీషణాయ దత్తంస్యాత్ప్రియాయ ప్రియకారిణే॥ (4) 6-131-91 లబ్ధ్వాకులధనం రాజా లంకాంప్రాయాద్విభీషణః॥ (5) 1-17-30 కౌసల్యాయైనరపతిఃపాయసార్థం దదౌతదా। అర్ధాదర్ధం దదౌచాపి సుమిత్రాయైనరాధిపః। కైకేయ్యైచావశిష్టార్ధం దదౌపుత్రార్థకారణాత్। ప్రదదౌచావశిష్టార్ధం పాయసస్యామృతోపమమ్॥ అనుచిన్త్యసుమిత్రాయై పునరేవ మహీపతిః। (6) 1-18-13 భరతోనామ కైకేయ్యాం జజ్ఞే సత్యపరాక్రమః। సాక్షాద్విష్ణోశ్చతుర్భాగ స్సర్వైస్సముదితోగుణైః॥ అథలక్ష్మణశత్రుఘ్నౌ సుమిత్రాజనయత్సుతౌ। వీరౌ సర్వాస్త్రకుశలౌ విష్ణోరర్ధసమన్వితౌ॥

త్రకు సగములో సగము (నాల్గవభాగము)ను నీయ, మిగిలిననాల్గవభాగము రెండు గ విభజించి కైకేయికి నొకభాగమును సుమిత్రకు నొకభాగమును, నిచ్చెనని నుడివిన లక్ష్మణశత్రుఘ్ను లిరువురుం గలసి విష్ణ్వర్ధభాగ మనుటకు విరోధము. భరతుం డష్టమాంశజనితుఁ డనినఁ బ్రత్యక్షముగ విష్ణువున నాల్గవభాగము ననుదానికి విరోధము. కాన శ్రీరాముండు పాయసార్ధభాగజనితుఁ డనియు భరతుఁడు పాదభాగజనితుఁ డనియు, లక్ష్మణశత్రుఘ్ను లిరువురుం గలసి పాదభాగజనితు లనియు నుడువవలెను. ఇంతియకాక వీరలజననసక్షత్రముల విచారించియు, యౌవరాజ్యార్హతను గమనించియు, పాయసభాగమునకును వయసునకును భరతుఁడే పెద్ద. ఎటు లనిన పునర్వసు నక్షత్రమున శ్రీరామమూర్తిజననమును, [1] పుష్యమీనక్షత్రమున భరతునిజననమును, నాశ్లేషానక్షత్రమున లక్ష్మణశత్రుఘ్ను లిరువురజననమును. కాఁబట్టి యీవిషయముచేతను భరతుఁడు పెద్దయే యగు. కావుననే యౌవరాజ్యార్హతయుం గూడ నితనిదే. అనంతర ముపనయనాదికర్మకాలమును విచారింతము. [2]జననాది పదునొకండుదినంబు లయినపిదప దశరథుఁడు పుత్రులకుం బుణ్యాహాదికర్మముల నొనర్చ జ్యేష్ఠునకు రాముఁ డనియు, కైకయీసుతునకు భరతుఁ డనియు, సుమిత్రాసుతులలో జ్యేష్ఠునకు లక్ష్మణుఁ డనియు, కనిష్ఠునకు శత్రుఘ్నుఁ డనియు, వసిష్ఠుఁడు నామముల నిడె. అనంతరము దినదినప్రవర్ధమాను లగుసుతులం గాంచి [3] సర్వకర్మములను జరపెనన నుపనయనపర్యంతము గలకర్మముల నాచరించెనని యెంచవలయు. [4] గర్భసంఖ్యయుఁ గలసి పదునొకండువత్సరములలోపల క్షత్రియున కుపనయనకాలనిర్ణయము గాన "ఏకాదశేషు" అను బహువచనార్థము మూఁడుసంఖ్యలు గ గ్రహించి గర్భనవమ గర్భదశమ గర్భైకాదశము లని స్థిరపఱుప జననానంతర మెనిమిది తొమ్మిది పదిసంవత్సరములుగ నేర్పడినను మొదటి దగు నెనిమిదవసంవత్సర మే ముఖ్యముగఁ బరిగణింపఁ బడుటం జేసి యాసమయమున నుపనయనం బని నుడువం దగు. ఇంతియకాక వనప్రయాణసమయమున [5] శ్రీరామునకుఁ బదునేడవయేఁటను కౌసల్యాదేవివాక్యము నెంచ నుపనయనప్రయుక్తద్వితీయజననాది గ నుండును. [6] లేనిచో తనభర్త కిరువదియైదువత్సరములవయ సనియు తనకుం బదునెనిమిదివత్సరము లనియు సీత నుడివినయంశమునకు విరోధముగ నుండును. దానిచే నుపన

(1) పుష్యేజాతస్తు భరతో మీనలగ్నే ప్రసన్నధీః। సార్పేజాతౌతు సౌమిత్రీ కుళీరేభ్యుదితేరవౌ॥ (2) 1-18-20 అతీత్యైకాదశాహంతు నామకర్మ తథాకరోత్ । జ్యేష్ఠంరామంమహాత్మానం భరతం కైకయీసుతమ్॥ సౌమిత్రిం లక్ష్మణమితి శత్రుఘ్నమపరంతథా ॥ వసిష్ఠః పరమప్రీతో నామానికృతవాంస్తదా ॥ (3) 1-18-22½ తేషాంజన్మక్రియాదీని సర్వకర్మాణ్యకారయత్ ॥ (4) ఆ॥ సూ॥ గర్భైకాదశేషురాజన్యమ్॥ (5) 2-20-45 దశసప్తచవర్షాణి తవజాతస్యరాఘవ. (6) 3-47-10 మమభర్తా మహాతేజా వయసా పంచవింశకః ॥ అష్టాదశహి వర్షాణి మమజన్మని గణ్యతే ॥

యన మెనిమిదవసంవత్సరమున ననియే నిశ్చయింపవలయు. [1] తలిదండ్రులవలనఁ గలిగినది మొదటిజన్మ మనియుఁ బిదప మౌంజీబంధనమున రెండవజన్మము గలుగు ననియు దీనం దండ్రి యాచార్యుఁ డనియు, దల్లి సావిత్రి యనియుం గలదు. [2] తదనంతరము వేదములం జదువుటయు విలువిద్య నేర్చుటయు గజాశ్వరథారోహణాదిచతుష్షష్టివిద్యలం గడతేఱి యుండుపుత్రులం గాంచి [3] యుపాధ్యాయబంధుమిత్రామాత్యులం గూడి దశరథుం డుద్వాహచింతం జేయునెడ, [4] నగాధమహిమార్ణవుఁ డగు గాధిసూనుఁ డేతెంచి రాజదర్శన మొనర్చి యట సపర్యలంగొని సంతసించి విశ్రమించియుండుతఱి [5] పంక్తిరథుఁడు కోరినకోర్కె నిచ్చెద నడుగుమని యాఋషికిం జెప్పఁ బ్రహృష్టవదనుఁ డై యతండు [6] యజ్ఞదీక్ష వహించెదననియు, తద్భంగముల నొనర్చునిద్దఱురక్కసుల నుక్కడంప రామలక్ష్మణుల నంపిన నిర్విఘ్నముగ నద్దానిం గడపి వెండియు నిటఁ దోడ్కొని రాఁగలననియు నుడువ నతిప్రయత్నలబ్ధపుత్రుల నంప నిష్టము లేమిని [7] కమలలోచనుం డగు రాముండు పదియాఱువత్సరములవయసునకు లోఁబడి క్షీరకంఠుఁ డగువాఁడు గాన రక్కసులతోఁ బోరాడుట కీయనకు యోగ్యతఁ గానమని నుడివె. ఎంతవయసు గలవాఁడుగ నుండునని విచారణచేయ, [8] మారీచవాక్యమునఁ బండ్రెండువత్సరము లని స్పష్టమగుచున్నయది. [9] వనవాససమయ మిరువదియైదవయేఁ డనియు, [10] తత్పూర్వమునఁ బదిరెండుసంవత్సరము లత్తవారింటఁ దా నుండెననియు సీతవాక్యము గలదు కాన పండ్రెండుసంవత్సరములు నిండువఱ కీయనకు వివాహ మగుటయు ననంతరమునఁ బదు రెండువత్సరము లయోధ్య నుండుటయుం గలసి యిరువదినాల్గువత్సరములు ముగియును. ఇరువదియైదవవత్సర ప్రారంభము వనవాసమే యగును. కాన వివాహాత్పూర్వ మహల్యాశాపమోచన యజ్ఞరక్షణ తాటకావధాదికార్యములు జరగుటయును, మాఘమాసమున యజ్ఞారంభమునకుం బ్రశస్తమాస మగుటను శోణానదీతీరమున శ్రీరామలక్ష్మణులు విశ్వామిత్రునితోడం గలసి యుండునెడ నపరరాత్రమున చంద్రోదయవర్ణనను జేయుటచే నది యపరపక్షమని నిర్ణయించుచు, తత్పూర్వము యజ్ఞరక్షణతాటకావధాదులను,

(1) యోగయాజ్ఞవల్క్యః॥ మాతర్యద్రగజాయంతే ద్వితీయంమౌంజిబంధనాత్ । తత్రాస్య మాతా సావిత్రీ పితా త్వాచార్య ఉచ్యతే॥ బ్రాహ్మణక్షత్రియవిశ స్తస్మాదేతే ద్విజాతయః॥ (2) 1-18-35 తే చాపి మనుజవ్యాఘ్రా వైదికాధ్యయనే రతాః। పితృశుశ్రూషణరతా ధనుర్వేదే చ నిష్ఠితాః ॥ (3) అథ రాజా దశరథ స్తేషాం దారక్రియాం ప్రతి। చిన్తయామాస ధర్మాత్మా సోపాధ్యాయ స్సబాంధవః ॥ (4) అభ్యాగచ్ఛ న్మహాతేజా విశ్వామిత్రో మహామునిః॥ (5) 1-18-51 కం చ తే పరమం కామం కరోమి కిము హర్షితః॥ (6) 1-19-4 అహం నియమమాతిష్ఠే సిద్ధ్యర్థం పురుషర్షభ। తస్య విఘ్నకరౌ ద్వౌ తు రాక్షసౌ కామరూపిణౌ ॥ (7) 1-20-2 ఊనషోడశవర్షో మే రామో రాజీవలోచనః ॥ న యుద్ధయోగ్యతామస్య పశ్యామి సహ రాక్షసైః॥ (8) 3-38-6 బాలో ద్వాదశవర్షోయ మకృతాస్త్రశ్చ రాఘవః॥ (9) 3-47-9½ మమ భర్తా మహాతేజా వయసా పంచవింశకః॥ (10) 3-47-4 ఉషిత్వా ద్వాదశ సమాః । ఇక్ష్వాకూణాం నివేశనే॥

తత్పరమున నహల్యాశాపమోచన సీతావివాహాది కృత్యములను సాకల్యముగ గణింప నేఁబదిమూఁడుదినములు తక్కువ పండ్రెండువత్సరములవయసున విశ్వామిత్రయజ్ఞరక్షణంబు సేయ రామలక్ష్మణు లిరువురును బంపఁబడిరి. ఎటులనిన విలంబిసంవత్సర చైత్రశుక్ల నవమియం దవతరించినశ్రీరామచంద్రునకు సాధారణసంవత్సర చైత్రశుక్ల నవమీపర్యంతము పండ్రెండుసంవత్సరములవయ సగును. సౌమ్యసంవత్సర మాఘబహుళ ద్వితీయకు శ్రీరామునికిఁ బదునొకండు వత్సరముల పదిమాసముల యెనిమిదిదినములు. ఆదినము నుదయమున విశ్వామిత్రునితో శ్రీరామలక్ష్మణులు బయలుదేఱుటయు విశ్వామిత్రునివలన వారు బలాతిబల లనువిద్యలఁ గొనుటయు, [1]నాసాయంతనమున సరయూతీరవాసమును [2]మఱునాఁ డుదయమున (బహుళతృతీయ)న చ్చోటువిడిచి కామాశ్రమమునకుం జని యాదినమంతయు గంగా సరయూసఙ్గమ ప్రదేశమునఁ గాలంబు గడపుటయు [3] నామఱునాఁ (బ 4) డుదయమున నదిని దాఁటి తాటకావనమునకుం జని యారేయి యచ్చోటనే కడపి తద్వధయుం గావించి [4] మఱుదినము (బ 5) దయమునఁ గౌశికుం డతిముదమున నస్త్రముల నుపదేశింప నటసన్నియుంగొని సిద్ధాశ్రమ ప్రవేశ మొనర్చి ఋషులం గాంచి నమస్కరింప వారందఱమందానందకందళితహృదయు లై యుండు నెడఁ, గుశికసుతుండు యజ్ఞదీక్ష వహించి నేఁడు మొదలాఱహోరాత్రము లప్రమత్తులై రక్షయొనర్పుఁడని నుడివి మౌనమువహింప నాతెఱంగున [5] నాఱహోరాత్రములు (పంచమి మొదలు దశమ్యంతము) యజ్ఞరక్షం గావించి కృతకృత్యు లై ఋషులచే నాశీర్వచనములం బొంది యారేయి నచటఁ గడపి మఱుదినము (ఏకాదశి) నుదయమున ఋషులచే ననుజ్ఞాతులై విశ్వామిత్రునిఁ గూడి నడచుచు శోణాకూలమున నారేయి గడపుతఱిఁ గుశనాభాదులచరితంబు నుడువ నంత [6] నర్ధరాత్రము గతించె. [7] దిశలెల్లం దమము నిండి యున్నయది; తరుజాలములుఁ జలింపక యున్నవి; యనుచు [8]లోకంబునఁ జీఁకటిని వెడలఁగొట్టు శీతాంశూదయ మగుచున్నయది యని నుడివిన [9] యనంతరమందఱు నిద్రింగూరిరి. ఆమఱుదిన (ద్వాదశి) ముదయానంతరము కాల్యకృత్యములం జరపి గమనోన్ముఖు లై చని చని [10] మధ్యాహ్నసమయమునకుం

(1) 1-22-23½ ఊషుస్తాంరజనీంతీరేసరయ్వాస్సుసుఖంత్రయః ॥ (2) 1-23-21 న్యవసన్సుసుఖం తత్రకామాశ్రమపదేతదా ॥ (3) 1-26-36½ ఉవాసరజనీంతత్ర తాటకాయావనేసుఖమ్ ॥

(4) 1-28-1 ప్రతిగృహ్యాతతోస్త్రాణి ప్రహృష్టవదనశ్శుచిః ॥ (5) 1-30-5 అనిద్రావషడహోరాత్రం తపోవన మరక్షతామ్ ॥

(6) 1-34-1½ గతోర్ధరాత్రః కాకుత్స్థకథాః కథయతోమమ. (7) 4½ నిస్పందాస్తరవస్సర్వే నిలీనామృగపక్షిణః। నైశేనతమసా వ్యాప్తా దిశశ్చ రఘునందన॥ (8) 16½ ఉత్తిష్ఠతిచశీతాంశుశ్శశీలోక తమోనుదః॥ (9) 1-35-1 ఉపాస్యరాత్రిశేషంతు శోణాకూలేమహర్షిభిః॥ (10) 1-35-7 తేగత్వాదూరమధ్వానం గతేర్ధదివసేతదా । జాహ్నవీంసరితాం శ్రేష్ఠాం దదృశుర్మునిసేవితామ్ ॥

గంగాతీరముం జేరి స్నానతర్పణాదులను జరపి విశ్వామిత్రుని గంగాచరితమంతయు నుడువు మన నాతండు వల్లె యని యారంభ మొనర్చి సగరునిచరితమును నుడువ *a* నా రేయి యట గతించె. ఆమఱుసటిదిన (బ 13) ముదయమున *b* నిత్యకృత్యములం జరిపి విశాలాపట్టణముం జేరి యాస్థలపాలకులవృత్తాంతంబు విశ్వామిత్రుండు నుడువను నచటనే *c* యారాత్రి యంతయుం గడిపిరి. అనంతరదినము నుదయమున (బ 14) మిథిలాపట్టణముం జేరి *d* తత్సమీపమున రమ్యమై నిర్జనముగ నుండు నాశ్రమముం గని యిట్టులుండుటకుం గతంబేమి యని రాముం డడుగ నహల్యావృత్తాంత మంతయు నాతండు దెల్ప నచటికిం జని శాపాంతమున నామెచే నాతిథ్యాదులం గొని *e* యీశాన్యదిక్కునకుం జని యజ్ఞవాటమును జేరి జనకునిచే నర్ఘ్యాదులను గొని యాసీనులై నతఁడి నాతం డీరాజపుత్రు లెవరని ప్రశంసింపఁ దెలిసి స్వాగత కార్యమును నుడువ నింతనే శతానందున కీఋషికి జరుగుసంభాషణలచే సాయంతనమగుడుఁ *f* గర్మకాలమగాన నెల్లిదర్శన మిండని జనకుఁడు నుడువఁ జని *g* మఱుదిన (అనునస) ముదయమున సంధ్యాదికృత్యములం దీర్చి యుపవిష్టుఁ డగు జనకునిం గాంచి యతనియాజ్ఞచేనటఁ గొని తెచ్చిన *h* ధనుస్సును నెక్కిడెడుసమయమున నది విఱిగిపోవం జూచి సంతస మినుమడింప *i* వీర్యశుల్కయు నయోనిజయునగు సీత శ్రీరాముని భర్తగఁ గైకొని *j* జనకవంశమునకుఁ గీర్తిఁ దేఁగలదని నుడివి *k* యయోధ్యకు (ఫాల్గున శు 3) దూతలనంపె. వారలు *l* త్రిరాత్రము మార్గమధ్యమునఁ గడపి (శు 6) యయోధ్యం జేరి దశరథున కీవార్త నెఱింగింప నతిముదమున *m* నావఱుదినము (శు 7) న బంధుమిత్రపురోహితామాత్యసహితుఁడై చతురంగబలము వెంటనంటిరాఁ బ్రయాణ మొనర్చి *n* నాల్గుపవళులు మార్గమున నడచి మిథిలకు ద్వాదశియుదయమునఁ జేరిరి. అంత జనకుండు మితపరివారుఁడై యెదుర్కొని పూజా

---

a 1-35-9 తస్యాస్తీరే తతశ్చక్రుస్తే ఆవాసపరిగ్రహం॥ *b* 1-45-10 తతో మునివరస్తూర్ణం జగామ సహరాఘవః। విశాలాం నగరీం దివ్యాం రమ్యాం స్వర్గోపమాం తదా॥ *c* 1-48-9½ ఉష్య తత్ర నిశామేకాం జగ్మతుర్మిథిలాం తతః॥ *d* 1-48-11 మిథిలోపవనే తత్ర ఆశ్రమం దృశ్య రాఘవః। పురాణం నిర్జనం రమ్యం పప్రచ్ఛ మునిపుఙ్గవం॥ *e* 1-50-1 తతః ప్రాగుత్తరాం గత్వా రామస్సౌమిత్రిణా సహ। విశ్వామిత్రం పురస్కృత్య యజ్ఞవాట ముపాగమత్॥ *f* 1-65-3 కర్మకాలం మునిశ్రేష్ఠ లంబతే రవిమండలం। శ్వః ప్రభాతే మహాతేజ ద్రష్టుమర్హసి మాం పునః॥ *g* 1-66-1 తతః ప్రభాతే విమలే కృతకర్మా నరాధిపః॥ *h* 1-67-17 ఆరోపయిత్వా ధర్మాత్మా పూరయామాస తద్ధనుః॥ తద్బభంజ ధనుర్మధ్యే నరశ్రేష్ఠో మహాయశాః॥ *i* 1-66-15 వీర్యశుల్కేతి మే కన్యా స్థాపితేయ మయోనిజా॥ *j* 1-67-22 జనకానాం కులే కీర్తి మాహరిష్యతి మే సుతా। సీతా భర్తారమాసాద్య రామం దశరథాత్మజమ్॥ *k* 1-67-27 అయోధ్యాం ప్రేషయామాస ధర్మాత్మా కృతశాసనాత్॥ *l* 1-68-1 త్రిరాత్రముషితా మార్గే తేయోధ్యాం ప్రావిశన్ పురీమ్॥ *m* 1-68-20 సుప్రీతశ్చాబ్రవీద్రాజా శ్వో యాత్రేతి సమంత్రిణః॥ *n* 1-69-6 గత్వా చతురహం మార్గం విదేహానభ్యుపేయివాన్॥

దులను జరపి *a* యజ్ఞాంతమున వివాహ మొనర్చుట ఋషిసమ్మతము గాన కోదువకా
ర్యములు *b* రేపుదయమున జరపుండని నుడివి వారినినొకచో విడియింప *c* నతిసంత
సమున నారాత్రియుఁ గడచెను. *d* వెండియు నావలిదినమున (త్రయోదశి) పూ
ర్వాహ్ణకృత్యములనొనర్చి జనకుఁడు పురోహితుం డగు శతానందునిఁ జూచి మదను
జునిఁ గుశధ్వజుని రావింప దూతలనంపుమనుటయు నాక్షణమె యతం డేఁగుదెంచిన
యనంతరమున మంత్రిచేత దశరథుని రప్పింప నుభయపురోహితశ్రేష్ఠు లుభయ
వంశములం గొనియాడ సీతను రామునకును, నూర్మిళను లక్ష్మణునకును, ననుజుని
దుహితలగు మాండవ్య, శ్రుతకీర్తి యనునిరువుర బాలికలను భరతశత్రుఘ్నులకు
నీయనిశ్చయమొనర్చి *"నేఁడు మఖానక్షత్రము నాందీశ్రాద్ధములజరపి రామలక్ష్మ
ణులకు గోదానవ్రత మొనరించి నేఁటికిమూఁడవదినము (ఫల్గునీనక్షత్రము)న వివాహ
ముఁ జేయు" మని నుడివె. §అనంతరము దశరథుఁడు విడిదికింజని యాదినమే నాందీ
శ్రాద్ధ మొనరించి మఱుదినముఁ నుదయమునఁ (చతుర్దశి) బ్రాతఃకాలకృత్యము లొనర్చి
గోదానవ్రతము జరపె. $ అంత నారాత్రియుంగడవ మఱుదిన (పౌర్ణమి) ముదయ
మునఁ గృతకృత్యుఁడై దశరథుఁడు ఋషిపురస్సరముగ యజ్ఞశాలకుఁ జని కృతకౌ
తుకమంగళు లగుపుత్రుల వసిష్ఠసకాశమున నునిచి యుండుతఱి జనకుం డేతెంచి
‡ శ్రీరామునిచే సీతాపాణిగ్రహణంబుగావించి లక్ష్మణ భరత శత్రుఘ్నుల నూర్మిళా,
మాండవ్య, శ్రుతకీర్తులఁ బాణిగ్రహణ మొనర్పుఁడని నుడువ వారలునటుసేయ †దివ
మున దుందుభులుమ్రోయ నప్సరసలాడ గంధర్వులు పాడ నత్యద్భుతముగ ¶ నైదు
దినములు (పౌర్ణమి మొదలు పంచమివఱకు) నుద్వాహంబు జరపి °గృహప్రవేశము
విడిదిలో నొనర్చి యట మూఁడుదినములు (పంచమి మొదలు సప్తమ్యంతము) గడవ

---

a **1-69-13** యజ్ఞస్యాంతే నరశ్రేష్ఠ వివాహం ఋషిసమ్మతమ్॥ *b* **1-69-12** శ్వః ప్రభాతే నరేంద్రేంద్ర నిర్వర్తయితుమర్హసి॥ *c* **1-69-17** హర్షేణ మహతా యుక్తాః స్తాం రాత్రిమవసన్ సుఖమ్ ॥ *d* **1-70-1** తతః ప్రభాతే జనకః కృతకర్మా మహర్షిభిః । ఉవాచ వాక్యం వాక్యజ్ఞః శతానందం పురోహితమ్ ॥

* **1-71-23** రామలక్ష్మణయో రాజన్ గోదానం కారయస్వహ । పితృకార్యం చ భద్రం తే తతో వైవాహికం కురు॥ మఘా హ్యద్య మహాబాహో తృతీయే దివసే ప్రభో । ఫల్గున్యాముత్తరే రాజం స్తస్మిన్ వైవాహికం కురు॥ § **1-72-21** స గత్వా నిలయం రాజా శ్రాద్ధం కృత్వా విధానతః । ప్రభాతే కాల్యముత్థాయ చక్రే గోదానమంగళమ్॥ $ **1-73-7** తతస్తాముషితో రాత్రిం సహపుత్రైర్మహాత్మభిః । ప్రభాతే పునరుత్థాయ కృత్వా కర్మాణి కర్మవిత్ ॥ ఋషీం స్తదా పురస్కృత్య యజ్ఞవాటముపాగమత్ ॥ ‡**1-73-27** ఇయం సీతా మమ సుతా సహధర్మచరీ తవ । ప్రతీచ్ఛ చైనాం భద్రం తే పాణిం గృహ్ణీష్వ పాణినా॥ † **1-73-39** దివ్యదుందుభినిర్ఘోషైః గీతవాదిత్రనిస్స్వనైః । ననృతుశ్చాప్సరస్సంఘా గన్ధర్వాశ్చ జగుః కలమ్॥ వివాహో రఘుముఖ్యానాం తదద్భుతమివాభవత్ ॥ ¶ **1-73-37** యథోక్తేన తథా చక్రుర్వివాహం విధిపూర్వకం । ° **2-73-41** అథోపకార్యాం జగ్ముస్తే సభార్యా రఘునందనాః॥

సప్తమిదినమున విశ్వామిత్రుఁడు వధూవరుల నాశీర్వదించి జనకదశరథులను గాంచి వారితోఁ బోయెదనని చెప్పి స్వస్థానమునకుం జనియె. తరువాత నవమిదినమున [2] జనకజకు విశేషముగ దాసదాసీగజాశ్వాభరణాదులు ననేకములు కన్యాధనముగ నీయఁగొనిన మఱుదినము (దశమి) [3] నయోధ్యకుం జనఁ బ్రయాణంబు సలుపునెడ నపశకునంబులం గని శంకించుసమయమున [4] భార్గవరాముం డేతెంచి [5] నీవలన నొక ధనువు విఱువంబడియె; [6] ఇపుడీ వైష్ణవధనుస్సును నెక్కిడిన ద్వంద్వయుద్ధ మొనర్చెదనని నుడివి తనచాపము నీయ [7] నతిసులభముగ నెక్కిడ లజ్జితుఁడై [8] మహేంద్రపర్వతమున కరిగె. అనంతర మైదాఱుదినములు మార్గమున నడువ సాధారణ సం॥ చైత్రశుద్ధద్వితీయదినమున నయోధ్యం జేరి యందఱు సుఖముగ నుండిరి. అనంతరము మేనమామ యగుయుధాజిత్తుచేఁ బిలువంబడినవాఁడుగాన [9] శత్రుఘ్నసహితుఁ డగుభరతుఁడు నందిగ్రామమునకుం జనియె.

(I) అథరాత్ర్యాం వ్యతీతాయాం విశ్వామిత్రో మహామునిః। ఆపృచ్ఛ్య తౌ చ రాజానౌ జగామోత్తరపర్వతమ్॥ (2) 1-74-4 అథరాజా విదేహానాం దదౌ కన్యాధనం బహు॥ హస్త్యశ్వరథపాదాతం దివ్యరూపం స్వలంకృతమ్॥ దదౌ కన్యాపితా తాసాం దాసీదాసమనుత్తమమ్॥ (3) 1-74-9 రాజాప్యయోధ్యాధిపతి స్సహ పుత్రైర్మహాత్మభిః। గచ్ఛంతం తం నరవ్యాఘ్రం సర్షిసంఘం సరాఘవమ్। ఘోరాస్మ పక్షిణో వాచో వ్యాహరన్తి తత స్తతః॥ (4) 1-74 18 దదర్శ భీమసంకాశం జటామండలధారిణమ్। భార్గవం జామదగ్న్యం తం రాజా రాజవిమర్దినమ్॥ (5) 1-75-2 తదద్భుతమచింత్యం చ భేదనం ధనుష స్త్వయా। తచ్ఛ్రుత్వాహమనుప్రాప్తో ధను ర్గృహ్యాపరం శుభమ్॥ (6) 1-75-29 తదిదం వైష్ణవం రామ పితృపైతామహం మహత్॥ క్షత్రధర్మం పురస్కృత్య గృహ్ణీష్వ ధనురుత్తమమ్। యోజయస్వ ధనుః శ్రేష్ఠే శరం పరపురంజయమ్॥ యది శక్నోషి కాకుత్స్థ ద్వంద్వం దాస్యామి తే తతః॥ (7) 1-76-4 ఇత్యుక్త్వా రాఘవః క్రుద్ధో భార్గవస్య శరాసనమ్। శరం చ ప్రతిజగ్రాహ హస్తా ల్లఘుపరాక్రమః॥ ఆరోప్య స ధనూ రామ శ్శరం సజ్యం చకార హ॥ (8) 1-76-22 జామదగ్న్యో జగామాశు మహేంద్రం పర్వతోత్తమమ్॥ (9) 1-77-22 అభివాద్య గురుం రామం పరిష్వజ్య చ లక్ష్మణమ్। గమనాయాభిచక్రామ శత్రుఘ్నసహిత స్తదా॥

బాలకాండము సమాప్తము.

అయోధ్యాకాండము.

అప్రమేయతేజోవంతుఁ డగు శ్రీరాముండు ద్వాదశవార్షికవయస్కుఁడుగ నుండుసమయమున సీతాకరగ్రహణ మొనర్చి [1]యనంతరము పండ్రెండువత్సరము లయోధ్యను గామోపభోగములం దేలుచుండం బదుమూఁడవయేట నొకదినమున సామంతరాజులం బురజనులనందఱ రావించి దశరథుం డాస్థానమలంకరించి 'నేననేక వేలవత్సరములనుండియు నేకచ్ఛత్త్రాధిపత్యముగ రాజ్యంబునలుపుచు నేరికి బాధలం గలుగనీయకఁ గాపాడినసంగతి మీ కందఱకుం దెలిసినదే కద! జరాభారపీడితుఁడ నగు నేను నాదు జ్యేష్ఠపుత్త్రుఁడగు శ్రీరామునిం బట్టంబుగట్టి విశ్రమమునొంద నెంచెదఁ గాన మీయభినివేశముల నుడువుం'డని యడుగ నందఱొక్కమొగి గృహీతాంజలులై 'శ్రీరామునిఁ బట్టాభిషిక్తునిం జేయుటయే మాకోరిక'యని నుడువ నంత వసిష్ఠాదులం బిలిచి '[2]వికసించినపుష్పముల నలరారువనముల సంపద్యుక్త మగు నీచైత్రముగాన శ్రీరామునిఁ బట్టాభిషిక్తునిం జేయ సర్వమును సిద్ధముచేయుఁ'డని యానతిచ్చి '[3]వలయువస్తుసంభారములం దెలుపుఁ' డన స్వర్ణరత్నౌషధీశుక్లమాల్యలాజాదులును 'శ్వేతచ్ఛత్త్రచామరధ్వజములు మున్నగుపరికరములు' నని నుడువ సిద్ధమొనర్చి మఱుదినము (దుందుభి సం॥ చైత్ర శు ౯) పుష్యమీనక్షత్త్రమున [4]సూర్యోదయానంతరము 'శ్రీరామభద్రుఁడు పట్టబద్ధుఁడగు నని బంధుమిత్త్రామాత్యులకుం జెప్పి యంతఃపురంబునకుంజని కొమరుని రావించి 'భూరిదక్షిణల ననేకయజ్ఞముల నొనర్చి, దేవఋషిపితౄణములం దీర్చి వృద్ధుఁడనైతి. ఇఁక విశ్రాంతినొందవలయు. ఇంతియకాక యశుభములు గానంబడుచున్నయవి. జనులందఱు నిన్నధిపునిం జేయనిచ్ఛఁ

---

(1) 3-47-4 ఉషిత్వా ద్వాదశసమాః। ఇక్ష్వాకూణాం నివేశనే। భుంజానామానుషాన్ భోగాన్। సర్వకామ సమృద్ధినీ ॥ తతస్త్రయోదశే వర్షే। రాజామంత్రయత ప్రభుః। అభిషేచయితుం రామం। సమేతో రాజమంత్రిభిః ॥

(2) 2-3-4 చైత్రశ్శ్రీమానయమ్మాసః। పుణ్యః పుష్పితకాననః। యౌవరాజ్యాయ రామస్య। సర్వమేవోప కల్ప్యతామ్ ॥

(3) 2-3-3 సువర్ణాదీని రత్నాని। బలీన్ సర్వౌషధీ రపి। శుక్లమాల్యాని లాజాంశ్చ। పృథక్చ మధుసర్పిషీ। ఇత్యాదినా గ్రాహ్యమ్ ॥

(4) 2-3-16 సూర్యేఽభ్యుదితమాత్రే శ్వో। భవితా స్వస్తివాచనమ్ ॥

2-4-2 శ్వఏవ పుష్యోభవితా। శ్వోఽభిషేచ్యస్తు మేసుతః॥ రామోరాజీవతామ్రాక్షో। యౌవరాజ్య ఇతిప్రభుః ॥

గలిగియుండుటం జేసి, 'రేపు పట్టాభిషేకంబగును గాన నీదిన ముపవసించు'మని నుడివి యరిగినంతనె నాతం డరిగి కౌసల్యాసుమిత్రలుండుచోటునకుం జని యుదంతమంత యుం జెప్పి లక్ష్మణునాశ్వాసించి నిజగృహంబునకుం జనినంతనె వసిష్ఠుండేతెంచి రాము న కుపవాసాదినియమములం జెప్పి చన స్నానాదులొనర్చి [1]దేవాగారమునకు సతీ సమేతుండై చని నారాయణునారాధించి యుపవసించె. అంతఁ గైకేయిదాసియగు మంథర నగరమంత యలంకరించియుండుటం గాంచి యేలయని దాసి నడుగ నయ్యది యీ యుదంతంబుఁ జెప్పినంతనె కైకేయికడకుం జని దురాలోచనఁ జేసి '[2]చతుర్దశ వర్షములు శ్రీరామునకు వనవాసమును భరతునకు రాజ్యభారమును నేర్పఱచి మును నీకిచ్చినవరములఁ గొనుట కియ్యది సమయ'మని నుడువ నాప్రమదారత్నము ధవునిం గాంచి యనేకదురుక్తుల నుడివియు నెట్టకేలకు రాముని వనవాసమున కంపుటయె నియమింప నయోధ్యయం దెటఁ గాంచిన మంథరాకైకేయులను దూఱనినరుం డొక్కండు లేకుండె. మఱుదినమున (దుందుభి సం॥ చైత్ర శుద్ధ ౬) సీతారామలక్ష్మణులు మువ్వ రందఱియనుజ్ఞ వడసి మధ్యాహ్నమున (విజయముహూర్తమున) సుమంత్రుఁడు రథమునుగొనిరా నధిరోహణంబొనర్చి యాదినము రేయుంబవలు సరయూతీరవాస మొనర్చి '[3]యియ్యది వనవాసకార్యమునకుం బ్రథమరాత్రి'యని లక్ష్మణునికి నుడివెను. అయ్యో! ఏమియీదుర్గతి! లోకమున జనులు దాము సుఖమనుభవించుకాలమును గణుతించెదరుగాని కష్టకాలగణన యనినఁ గడువిషాదమొదవును గద! [4]అంతఁ బుర జనులం గలసి యారేయి తమసానదీతీరమున వసించి [5]బ్రాహ్మీముహూర్తమున మేలాంచి సౌమిత్రిం జూచి మనయందపేక్షచేఁ గృహంబులఁ ద్యజించితరుమూలముల సుప్తింజెందుజనులం జూచితె! [6]వీరలు లేచుటకుఁ బూర్వము లఘుగమనమున భయ రహితమార్గమునం బోవుదమని నుడివి బయలువెడలి పోవుటయు, నుదయంబగుడుఁ

---

(1) 2-6-1 గతేపురోహితే రామ స్స్నాతో నియతమానసః। సహపత్న్యా విశాలాక్ష్యా నా రాయణ ముపాగమత్ ॥

(2) 2-13-35 త్వయారణ్యం ప్రవేష్టవ్యం। నవవర్షాణి పంచచ॥ భరతశ్చాభిషిచ్యేత యదేత దభి షేచనమ్ ॥

(3) 2-46-2 ఇయమద్య నిశాపూర్వా । సౌమిత్రే ప్రహితావనమ్ ॥ వనవాసస్య భద్రంతే । స నోత్కంఠితు మర్హతి ॥

(4) 2-46-17 గోకులాకుల తీరాయా । స్తమసాయా విదూరతః ॥ అవస త్తత్ర తాం రాత్రిం । రామః ప్రకృతిభిస్సహ ॥

(5) 2-56-1[illegible] అస్మద్వ్యపేక్షా న్సౌమిత్రే । నిరపేక్షాన్ గృహేష్వపి । వృక్షమూలేషు సంసు ప్తాన్ । పశ్యలక్ష్మణ సాంప్రతమ్ ॥

(6) 2-46-21 యావదేవతు సంసుప్తా । స్తావదేవ వయంలఘు । రథమారుహ్య గచ్ఛామః । పంథానమకుతోభయమ్ ॥

బురజనులు నిదుర లేచి రాఘవులంగానక శోకసంతప్తచిత్తులై మఱలి యయోధ్యకుం జనిరి. అట వారలు రాత్రిశేషమున ననతిదూరము చని [1]యుదయమయినతటి నొక్కయెడ [2] సంధ్యాదికృత్యములందీర్చి గోమతీనదీతరణము గావించి షష్ఠిదినమున [3]సాయంతనమున గంగాతీరమునకుం జని [4]యారేయి గడపి మఱుదిన (శుద్ధసప్తమి) ముదయమున [5]జడలధరించుటకు వటక్షీరములం దే గుహునినంప నాతండు తెచ్చిన పిదప రామలక్ష్మణులు జడలధరించి [6]గుహసుమంత్రుల నిద్దఱ నటనిలిపి గంగాతరణముంజేసి పూగుత్తుల నలరి చిగురుటాకుల సొంపెసలారు నింగుదీ (భుజపత్రి) వృక్షపరిసరముననిలిచి [7]మేధ్యములగు మాంసముల క్షుధానివృత్తి యొనర్చి [8]సాయంతన సంధ్యాకార్యములం జేసి 'యిది జనపదమునకు వెలుపల మొదటిరాత్రి'యని లక్ష్మణునకుం జెప్పి [9]యారేయి నచ్చటం గడపియుదయానంతర మష్టమి నచ్చోటువదలి యదృష్టపూర్వములగు తరుగుల్మలతావనములం గడచి ప్రయాగను గాంచి సన్నిహితమున [10]గంగాయమునామధ్యప్రదేశమున భరద్వాజాశ్రమమునకుం బ్రొద్దు గ్రుంకకుండనె చని మునింగాంచి నమస్కరించి యాతిథ్యాదులంగొని [11]యారేయినచటం

---

(1) 2-40-2 తథైవగచ్ఛత స్తస్య । వ్యపాయాద్రజనీ శివా । ఉపాస్యసశివాం సంధ్యాం । విషయాన్తం వ్యగాహత ॥

(2) 2-49-12 గోమతీం గోయుతానూపా । మతరత్సాగరంగమామ్ ॥

(3) 2-50-12 తత స్త్రిపథగాం దివ్యాం । శివతోయా మశైవలామ్। దదర్శ రాఘవో గంగాం। పుణ్యామృషి నిషేవితామ్ ॥

(4) 2-50-59 తథాశయానస్య తతోస్యధీమతో । యశస్వినో దాశరథేర్మహాత్మనః । అదృష్ట దుఃఖస్య సుఖోచితస్యసా। తదా వ్యతీయాయ చిరేణ శర్వరీ ॥

(5) 2-52-88 జటాః కృత్వాగమిష్యామి । న్యగ్రోధక్షీరమానయ । తత్ క్షీరం రాజపుత్రాయ గుహః క్షిప్ర ముపాహరత్ ॥

(6) 2-52-80 అనుజ్ఞాయ సుమంత్రంచ । సబలంచైవ తం గుహం । ఆస్థాయనావం రామస్తుచోదయామాస నావికాన్ ॥

(7) 2-52-102 ఆదాయ మేధ్యాన్ త్వరితం బుభుక్షితౌ। వాసాయకాలే యయతుర్వనస్పతిమ్॥

(8) 2-53-1 సతంవృక్షం సమాసాద్య । సంధ్యామన్వాస్య పశ్చిమామ్ ॥ రామోరమయతాం శ్రేష్ఠ । ఇతిహోవాచ లక్ష్మణమ్ ॥ అద్యేయం ప్రథమారాత్రి ర్యాతా జనపదాద్బహిః ॥

(9) 2-54-1 తేతుతస్మిన్ మహావృక్షే । ఉషిత్వారజనీం శివామ్ । విమలేభ్యుదితే సూర్యే తస్మాద్దేశాత్ప్రతస్థిరే ॥

(10) 2-54-8 ధన్వినౌతౌ సుఖంగత్వా । లంబమానే దివాకరే ॥ గంగాయమునయోస్సంధౌ । ప్రాపతుర్నిలయం మునేః ॥

(11) 2-55-1 ఉషిత్వారజనీంతత్ర । రాజపుత్రౌ పరందపౌ ॥ మహర్షి మభివాద్యాథ । జగ్మతుస్తంగిరింప్రతి ॥

గడపి నవమియుదయమున నాఋషియనుజ్ఞవడసి చనిచని [1]యొకచోయమునానదీతీరమున విడిసి యారేయిఁ గూడ నాస్థలమున జరుప నుదయంబగుడు లక్ష్మణుని మేల్కొలిపి దశమిదినమునఁ జిత్రకూటగిరికిం జని లక్ష్మణుఁడు పర్ణశాలను నిర్మింప [2]భూతతృప్తిఁ గావించి సీతతో శ్రీరాముండు ప్రవేశమొనర్చె. అనంతర మట విడువంబడిన గుహసుమంత్రులు [3]శ్రీవారు చిత్రకూటముం జేరువఱ కచటనె యుండియు, గుహుండు స్వగ్రామమునకుం జన [4]మూఁడవదినము (దశమి) సాయాహ్నమున సారథి యయోధ్యకుం జేరి [5]తానట గుహునితోడం గలసి బహుదినము లుంటిననియు రామశోకాభిభూతములై వృక్షములు వాడినవనియు సరస్సు లుష్ణజలముల నిండియున్నవనియు నుడువ రాజగృహంబున శోక మినుమడింప హాహాకారముల నిండియుండె. [6]అంత నారాత్రి (రాముఁడు వనవాసమునకుం బోయినయాఱవరాత్రి) దుష్కృత మొనర్చితినని తలఁచి [7]యర్ధరాత్రాత్పరమున దశరథుండు ప్రాణముల వదలె. ఆఱవరాత్రి యనఁ జైత్ర శు 5 దినమున వనప్రయాణము గాన యది మొదలు దశమిరాత్రి యాఱవది యగును. మూఁడవదినమనుటకుం గతిం బేమియని మన చదువరులకు సందియము గలుగక మానదు. సప్తమిపర్యంతము శ్రీవారితోఁ గలసియుండి, దశమిదినమున నయోధ్యకుం బ్రయాణమొనర్చిన సుమంత్రుఁడు స్వామిని విడనాడినమూఁడవదినమని గ్రహింపవలయు. అనఁగ శ్రీరాములు దశమిదినమునఁ జిత్రకూటమునకుం జేర నాదినము సాయంతనసమయమునకు సుమంత్రుఁ డయోధ్యం జేరె. ఇఁక దశరథుని

---

(1) 2-55-34 విహృత్య తే బర్హిణపూగనాదితే । శుభే వనే వానరవారణాయుతే ॥ సమం నదీవప్రముపేత్య సమ్మతం । నివాసమాజగ్ము రదీనదర్శనాః ॥

(2) 2-56-35 తౌ తర్పయిత్వా భూతాని రాఘవౌ సహసీతయా। తదా వివిశతు శ్శాలాం సుశుభాం శుభలక్షణామ్ ॥

(3) 2-57-2 భరద్వాజాభిగమనం । ప్రయాగే చ సహాసనం॥ ఆగిరేర్గమనం తేషాం । తత్రస్థైరుపలక్షితమ్॥

(4) 2-57-5 తతస్సాయాహ్నసమయే । తృతీయేఽహని సారథిః॥ అయోధ్యాం సమనుప్రాప్య నిరానందాం దదర్శ హ॥

(5) 2-59-7 గుహేన సార్ధం తత్రైవ స్థితోఽస్మి దివసాన్ బహూన్ ॥ ఆశయా యది మాం రామః । పునశ్శబ్దాపయేదితి॥ అపి వృక్షాః పరిమ్లానాః । సపుష్పాంకుర కోరకాః ॥ ఉపతప్తోదకా నద్యః । పల్వలాని సరాంసి చ॥

(6) 2-63-4 స రాజా రజనీం షష్ఠీం । రామే ప్రవ్రాజితే వనమ్॥ అర్ధరాత్రే దశరథః సంస్మరన్ దుష్కృతం కృతమ్॥

(7) 2-64-79 యదా తు దీనం కథయన్నరాధిపః । ప్రియస్య పుత్రస్య వివాసనాతురః ॥ గతేఽర్ధరాత్రే భృశదుఃఖపీడిత । స్తదా జహౌ ప్రాణ ముదారదర్శనః ॥

మరణానంతరము జరిగినయుదంతెంబు వివరించెద. [1] ఉదయాత్పూర్వము వందిమాగధాదులు మేల్కొలుప నిశ్శబ్దముగనుండ దాసీజనంబు లంతఃపురంబునకుంజని విగతానుండగుదశరథునిఁ గాంచి పత్నులకుం దెలుపఁ బ్రలాపములం గొంతతడవుజరుగ ననంతరము మంత్రు లేతెంచి [2] మృతకళేబరముఁ దైలద్రోణియందు నునుచువఱకు నాదినము (ఏకాదశి) సాయంతనసమయ మాయె. [3] ఆరాత్రియుంగూడఁ బ్రలాపంబులంగడపి భరతమాతయగు కైక నందఱు దూఱసాగిరి. [4] మఱునాఁ (ద్వాదశి) డుదయమున మార్కండేయ జాబాలి కాత్యాయన గౌతమప్రభృతులు వసిష్ఠమూలముగ మంత్రిసత్తములకు నరాజకరాష్ట్రముండం జనదని నుడువ నంతదూతలంబిలిచి [5] పథ్యశనాదులనొసఁగి యనిచిన నాదినమచటనె యుండియు [6] మఱుదిన మతత్వరితగమనమున సన్నిహితమార్గమున కేకయరాజధానికిం జని యారేయి భరతునింజూడక మఱుదినము (చతుర్దశి) ఉదయకాలమున దర్శనమొనర్చి యాక్షణమున నతనిం దోడ్కొని యయోధ్యాగమనోన్ముఖులై [7] నాఁటి కేడవదినమున రాత్రివఱకు (చైత్ర బ 5) నయోధ్యకుం జేరినయంతం గౌసల్య మొదలగుపత్నులపరిదేవనమున నాసాయను కాలహరణమై శపథాదులనొనర్చి [8] శోకంబునం జరుప (చైత్ర బ 6 దినమున) ప్రభాకరోదయంబగుడుఁ [9] దానాహితాగ్నియగుటం జేసియుఁ బితృకార్య మైనందున నమావాస్యాంతముఁ బునర్దశాహకృత్యమును

(1) 2-65-1 అథరాత్ర్యాం వ్యతీతాయాం। ప్రాతరే వాపరేఽహని॥ వందినః పర్యుపాతిష్ఠన్। తత్పార్థివనివేశనమ్॥

(2) 2-66-16 తైలద్రోణ్యాంతు సచివై । శ్శాయితం తం నరాధిపమ్॥ హామృతోయమితిజ్ఞాత్వా । స్త్రియస్తాః పర్యవారయన్॥

(3) 2-66-26 గతేతుశోకా త్త్రిదివం నరాధిపే। మహీతలస్థాసు నృపాఙ్గనాసుచ॥ నివృత్తచారస్సహసాగతోరవిః । ప్రవృత్తచారా రజనీ హ్యుపస్థితా॥

(4) 2-67-2 వ్యతీతాయాన్తు శర్వర్యా । మాదిత్యస్యో దయేతతః॥ సమేత్య రాజకర్తారస్సభామీయుర్ద్విజాతయః॥

(5) 2-68-10 దత్తపథ్యశ నాదూతా । జగ్ముస్స్వం స్వం నికేతనమ్॥

(6) 2-68-20 యయుః పథాతిమహతా । శాసనం భర్తురీప్సవః ॥ తేశ్రాన్త వాహానాదూతా। వికృష్టేనపథాతతః ॥ గిరివ్రజంపురవరం । శీఘ్రమాసేదురంజసా ॥ అహేడమానా స్త్వర యాస్సదూతా । రాత్ర్యాంతు తే తత్పుర మేవయాతాః ॥

(7) 2-72-8 అద్యమే సప్తమీరాత్రి । శ్చ్యుతస్యార్య కవేశ్మనః॥

(8) 2-75-65 లాలప్యమానస్య విచేతనస్య । ప్రణష్టబుద్ధేః పతితస్యభూమౌ॥ముహుర్ముహుర్నిశ్శ్వసతశ్చఘర్మం। సాతస్యశోకేన జగామ రాత్రిః॥

(9) 2-76-23 కృతోదకంతే భరతేనసార్థం । నృపాఙ్గనామంత్రి పురోహితాశ్చ॥ పురీంప్రవిశ్యాశ్రుపరీతనేత్రా । భూమౌదశాహం వ్యనయన్త దుఃఖమ్॥

క్రమముగ జరపి [1] వైశాఖ శు 1 యాశౌచనివృత్తియు వైశాఖ శు 2 (ద్వాదశాహమున) సాపిండ్యాది శ్రాద్ధకర్మముల నొనర్చియు [2] వైశాఖశుక్ల తృతీయదినమున (పదుమూఁడవదినము) శోకమూర్ఛితుఁడై పలువిధముల విలపించె. [3] అనంతరము వైశాఖశుద్ధ చతుర్థిదినమున (పదునాల్గవదినము) బంధుమిత్రపురోహితామాత్యులందఱేకవచస్కులై భరతునిఁ బట్టాభిషిక్తుఁ జేయఁ బూనుటయు నా మఱుదిన ముదయమున (వైశాఖ శు 5) [4] వందిమాగధులు మంగళసంహితల స్తుతి యొనర్చుటయు నెవరెన్నివిధములఁ జెప్పినను దాఁ బట్టాభిషిక్తుఁడగుట కియ్యకొనక శ్రీరాములఁ దా మరలింపఁ బోవలయునని మార్గశోధకులకు త్తరువు నిచ్చి యెల్లరం గూడఁ జనుటకు రథముల నాయత్తముం జేయ సుమంత్రునికిం జెప్ప నాతండును సిద్ధమొనర్ప [5] మఱుదిన (వైశాఖ శు 6) ముదయమున రామదర్శనలాలసుఁడై భరతుం డతిత్వర [6] గంగాకూలముం జేరి గుహునిదర్శించి యతండు దెలుప రామశయ్యాదులం జూచి విలపించియు, సప్తమినాఁ డుదయమునఁ దానును జటాధారణంబొనర్చి గంగను దాఁటి భరద్వాజాశ్రమమునం [7] దారాత్రి యాతిథ్యాదుల గ్రహించి [8] మఱుదిన ముదయమున (అష్టమి) ననుజ్ఞాతుఁడై [9] పర్ణశాలను జటామండలమండితుండగు రాముని గనియె. [10] అంత యుగాంతభాస్కరునివలె దుర్నిరీక్ష్యుండగును జటా

(1) 2-77-1 తతో దశాహేఽతిగతే । కృతశౌచో నృపాత్మజః । ద్వాదశేఽహని సంప్రాప్తే । శ్రాద్ధకర్మాణ్యకారయత్ ॥

(2) 2-77-4 తతః ప్రభాతసమయే । దివసేఽథ త్రయోదశే ॥ విలలాప మహాబాహు ర్భరత శ్శోకమూర్ఛితః ॥

(3) 2-79-1 తతః ప్రభాత సమయే। దివసేచ చతుర్దశే॥ సమేత్య రాజకర్తారో। భరతం వాక్యమబ్రువన్.

(4) 2-81-1 తతో నాందీముఖీం రాత్రిం । భరతం సూతమాగధాః । తుష్టువుర్వాగ్విశేషజ్ఞాః। స్తవైర్మంగళసంహితైః॥

(5) 2-83-1 తతస్సముత్థితః కాల్య । మాస్థాయ స్యందనోత్తమమ్ । ప్రయయౌ భరతశ్శీఘ్రం । రామదర్శనకాంక్షయా॥

(6) 2-83-19 తే గత్వా దూరమధ్వానం । రథయానాశ్వకుంజరైః । సమాసేదు స్తతో గంగాం। శృంగిబేరపురం ప్రతి॥

(7) 2-90-24 తత స్తథేత్యేవ ముదారదర్శనః । ప్రతీతరూపో భరతోఽబ్రవీద్వచః । చకార బుద్ధించ తదా తదాశ్రమే । నిశానివాసాయ నరాధిపాత్మజః॥

(8) 2-92-1 తత స్తాం రజనీ ముష్య । భరత స్సపరిచ్ఛదః। కృతాతిథ్యో భరద్వాజం । కామా దభిజగామహ॥

(9) 2-99-25 నిరీక్ష్య స ముహూర్తం తు । దదర్శ భరతో గురుం । ఉటజే రామమాసీనం । జటామండలధారిణమ్॥

(10) 2-100-1 జటిలం చీరవసనం। ప్రాంజలిం పతితం భువి। దదర్శ రామో దుర్దర్శం । యుగాంతే భాస్కరం యథా॥

పటలధారియుఁ బ్రాంజలియుఁ బ్రణతుఁడునై భూమిపయిం బడియుండు భరతునిం గాంచి రాముండు లాలనఁ జేసి, ధర్మావసరప్రశ్న మొనర్చి రాజవృత్తాంతశ్రవణజనితశోకోపహతులయి యాదినమంతయు నటులు గడపి మఱుదినమున (నవమి) స్నానపిండోదకదానాదులం జరిపి దశమ్యుదయమున బంగారువికారంబగు పాదుకలఁ దానధిష్ఠించి భరతునకు దయచేయ నాతఁడామె యచటువాసి యతిశీఘ్రమున [2]నయోధ్యకు సాయంతనమునఁ జని తల్లులనటనిలిపి [3]శ్రీరాముండిచట లేనియీ దుఃఖము నంతయు నందిగ్రామమునకుం జని యట సహించెదనని వసిష్ఠాదులకుం జెప్పి మఱునాఁడు (ఏకాదశి) [4]పాదుకల నొకచోఁ బ్రతిష్ఠాపించి రాజ్యభారముఁ దాన నిర్వహించుచుఁ బాదుకలకు నిత్యము రాజ్యాంగకృత్యమును నివేదించుచుండెను. [5]అట రాముఁడు చిత్రకూటమున మూఁడుదినములం గడపి యిఁక నిట నుండం జనదని యెంచి భరతాగమన మాతృదర్శనస్థలంబులం జనకజకుఁ జూపుతఱి దండకావనమున ఖరదూషణుల దాడికి బెదరి యందందచరించు ఋషులు గొందఱిట కేతెంచి దుఃఖముల నుడువ నాదిన (చతుర్దశి) ముదయమున నచ్చోటును విడిచి [6] యత్ర్యాశ్రమమునకుం జని మ్రొక్కిడునంత నా నతం (అత్రిమహాముని) డతిముదమునఁ బుత్త్రనివలె నితనింజూడ నంతజానకియు ననసూయాదేవికడకుం జని యభివాదనంబొనర్ప నామెయు ననామయంబడిగి సత్కథలఁ బ్రొద్దుపుచ్చుచునుండ నట సీత తనవివాహవృత్తాంతంబంతయు నుడువ [7] వినిసంతసించి నేఁడుమార్తాండుం డపరదిశనలంకరించె. పగలాహార సంపాదనకుంజని సంధ్యలనిద్రంగూరు పక్షులకలకలంబు వినంబడు. [8] నక్షత్రముల నలంకరింపఁ బడియుఁ జంద్రికావరణయుతుండగు మృగాంకుఁ డిదెయం

(1) 2-112-22 సోధిరుహ్యనరవ్యాఘ్రః। పాదుకే హేమభూషితే । ప్రాయచ్ఛత్సుమహాతేజా। భరతాయ మహాత్మనే॥

(2) 2-114-1 స్నిగ్ధగంభీర ఘోషేణ । స్యందనేనోపయాత్ప్రభుః । అయోధ్యాంభరతఃక్షిప్రం। ప్రవివేశమహాయశాః॥

(3) 2-115-2 నన్దిగ్రామం గమిష్యామి। సర్వానామంత్రయేఽద్య వః। తత్రదుఃఖమిదంసర్వం। సహిష్యేరాఘవంవినా॥

(4) 2-115-25 పాదుకేత్వభిషిచ్యాథ। నన్దిగ్రామేఽవసత్తథా । భరతశ్శాశనంసర్వం । పాదుకాభ్యాం న్యవేదయత్॥

(5) 2-116-1 ప్రతిప్రయాతేభరతే । వసన్రామస్తపోవనే । లక్షయామాససోద్వేగ । మథౌత్సుక్యంతపస్వినామ్॥

(6) 2-117-5 సోఽత్రేరాశ్రమమాగమ్య । తం వవందే మహాయశాః । తంచాపిభగవానత్రిః । పుత్రవత్ప్రత్యపద్యత॥

(7) 2-119-3 రమేహంకథయాతేతు । దృఢంమధురభాషిణీ । రవిరస్తంగతశ్శ్రీమా । నుపోహ్యరజనీంశివామ్॥

(8) సంప్రవృత్తా నిశాసీతే । నక్షత్రసమలంకృతా । జ్యోత్స్నాప్రావరణశ్చంద్రో । దృశ్యతేభ్యుదితోంబరే॥

బరమున నుదయమయ్యె. నీవును దివ్యాలంకారశోభితవై నా మనమునకింపు గలిగింపు మనియు, శ్రీరామున కనుచరురాలవై సుఖంబుండుమనియు, నుడివి యానతిచ్చెదం బోదువుగాకయనె. ఈరీతివర్ణనలచే నీదినము శుక్లపక్షచతుర్దశియని నిర్ణయపఱచి (1)యా రాత్రియుంగూడ రాముండచటనెయుండి యుదయమైనతఱిఁ దాపసుల యనుజ్ఞవడసి (3) స్వస్త్యయనపూర్వకముగ వైశాఖశుద్ధ పౌర్ణమిరోజున దండకారణ్యముం బ్రవేశించెను.

---

(1) 2-119-16 తతస్తాంశర్వరీం ప్రీతః । పుణ్యాం శశినిభాననః । అర్చితస్తాపసైస్సిద్ధై । రువాస రఘునందనః॥

(2) 17 తస్యాం రాత్ర్యాం వ్యతీతాయా।మభిషిచ్య హుతాగ్నికాన్ ।ఆపృచ్ఛేతాంనరవ్యాఘ్రౌ। తాపసాన్వనగోచరాన్ ॥

(3) 2-119-22 ఇతీవ తైఃప్రాంజలిభి స్తపస్విభి । ర్ద్విజైఃకృతస్వస్త్యయనః పరంతపః । వనం స భార్యః ప్రవివేశ రాఘవ। స్సలక్ష్మణస్సూర్య ఇవాభ్రమండలమ్॥

అయోధ్యాకాండము సమాప్తము.

అరణ్యకాండము.

అనంతరము సతీసమేతుఁడగు శ్రీరాముఁడు లక్ష్మణయుతుఁడై తపోబలము గల ద్విజులచే ననుజ్ఞాతుఁడై స్వస్త్యయన పూర్వకముగ ఘోరదనుజహరణము గావింపఁ [1] దండకావనమును దుందుభి సం॥ వైశాఖ శుక్లపూర్ణిమ దినమునం బ్రవేశించి యచ్చటచ్చటఁ దాపసాశ్రమముల ననేకముల సందర్శించెను. అందుఁ బ్రథమదినమున (వైశాఖ శు 15) నొకతాపసకూటముంగని వారలచట నాతిథ్యాదులొసఁగ [2] నహోరాత్రములఁ గడపి యుదయానంతరము (వైశాఖ బ 1) సింహవ్యాళమృగాకీర్ణమగు వనమునం జనునెడ విరాధుండను రక్కసుఁడేతెంచి సీతను హరించి పరుగిడ నాతని యుభయబాహుల నుభయలు (రామలక్ష్మణులు) ఖండింప నతఁడు దనశాపవృత్తంబును నుడివి స్వమరణోపాయంబు దెలుప నటుచేసి యాతనిని శమనాలయమునకుఁ బంపి, యాదినము సాయాహ్నమున శరభంగాశ్రమమునకుం జేరుసమయమున నాయనకు బ్రహ్మలోక గమనార్థము విమానమును దేవతలు నేతెంచి భూస్పర్శములేక యుండం గాంచి యిదియేమిచిత్రమని యడుగ నుదంతంబంతయుఁ దెలిపి హుతాశనప్రవిష్టుఁడై దహింపఁబడి యందుఁ బంచవింశవర్ష (25) వయస్కపురుషుం డొకఁడుగన్పడ వీరలు నాశ్చర్యమగ్నులరై కాంచునెడ, నతండు విమానారూఢుఁడై చనియె. అనంతరము వైఖానసవాలఖిల్యాది ఋషినికరము వెనువెంట నడచుచుఁ దమతమ దుఃఖకారణముం దెలుప విని వారితోడన సుతీక్ష్ణాశ్రమమునకుంజని యాయనతోఁ గుశలప్రశ్నముఁ జేయుతఱి [3] సాయంతనమగుట సంధ్యాదికృత్యముల నొనర్చి యట సత్కరింపఁబడి [4] మఱునాఁడు (విదియ) దయమైనపిదప నాయన యానతింగొని బహుదూరముజని [5] మార్తాండుండస్తగిరి నొం

---

(1) **3-1-1** ప్రవిశ్యతు మహారణ్యం । దండకారణ్య మాత్మవాన్ । దదర్శరామోదుర్ధర్ష । స్తాపసాశ్రమ మండలమ్॥

(2) **3-2-1** కృతాతిథ్యోథరామస్తు । సూర్యస్యోదయనం ప్రతి। ఆమన్త్ర్య సమునీంత్సర్వా న్వనమేవాన్వగాహత॥

(3) **3-7-23** అన్వాస్య పశ్చిమాంసన్ధ్యాం। తత్రవాస మకల్పయత్ । సుతీక్ష్ణస్యాశ్రమేరమ్యే। సీతయాలక్ష్మణేనచ॥

(4) **3-8-4** ఉదయంతందినకరం । దృష్ట్వావిగతకల్మషాః । సుతీక్ష్ణమభిగమ్యేదం । శ్లక్ష్ణం వచనమబ్రువన్ ॥

(5) **3-11-5** తేగత్వాదూరమధ్వానం । లంబమానేదివాకరే। దదృశుస్సహితారమ్యం।తటాకమ్ యోజనాయతమ్॥

దుటకుఁ గొంచెముముందు గజయూథాలంకృతమును సారసహంసకాదంబసంకులము నగునొకసరస్సును గని యద్దాని యంతరమున నేరినింగానక వినంబడు మృదుమధురవీణాగానము నాలించి ధర్మభృతుండను ఋషింగాంచి యిదియేటివింతయని యడుగ నతండిది [1] పంచాప్సరతటాకమనియు మాండకర్ణి నిర్మితంబనియుం దెలుప విని ముదంబొంది యనంతర మొక తాపసాశ్రమముంగని యటఁ గొండొకకాలంబు గడపి యాదంద ఋషియాశ్రమములం గనుచు [2] నొకచోఁ జిత్రకూటవాసము మొద లిరువదిమాసములును మఱియొకచోఁ బండ్రెండుమాసములును, వేఱొకచోఁ బదునాలు మాసములును, మఱియు నింకొకచో ముప్పది మాసములు ననంతర మొకస్థలమునఁ బదుమూడు మాసములును, వేఱొకయెడఁ బదునెనిమిది మాసములును బిదపనొకయెడ మూఁడుమాసములును, మఱియు నెనిమిదిమాసములును నిలుచుచుఁ జనఁ బదిసంవత్సరములు గడచె. [3] వెండియు సుతీక్ష్ణాశ్రమమున కేతెంచి యటఁ గొంతకాలము (రెండుసంవత్సరములు) గడపిరి. అనంతర మగస్త్యాశ్రమమునకుం జన నుద్యుక్తులై యుండునెడ సుతీక్ష్ణుం డగస్త్యభ్రాత యాశ్రమమిట సన్నిహితమని నుడువ నంతంజని తాపసింగాంచి నమస్కరించి [4] యినుండస్తమింప సాయంసంధ్యాకృత్యముల నొనర్చి యారేయి నచట నాతిథ్యాదులం గొని, సుఖసుప్తులై మఱుదిన ముదయమున నాజ్ఞంగొని యగస్త్యాశ్రమమునకుం జని ఋషింగాంచి వందనాదుల నొనర్చి యర్ఘ్యాదులంగొని యుపవిష్టులై యుండునెడ నగస్త్యుఁడు విశ్వకర్మనిర్మితమగు వైష్ణవచాపమును బ్రహ్మదత్తశరములను ఖడ్గమును దయచేయ నయ్యవి గ్రహింపఁబడిన పిదప [5] రవ్యస్తమయ సమయమగుడు సంధ్యాదులం జరపి నిద్రంగూరి యుదయమున మేల్కాంచి పూర్వాహ్ణకృత్యములం జేసి వందనాదుల

---

(1) **3-11-11** ఇదంపంచాప్సరోనామ । తటాకంసార్వకాలికమ్।నిర్మితం తపసారామ ముని నామాండకర్ణినా॥

(2) **3-11-25** క్వచిత్పరిదశాన్మాసా । నేకంసంవత్సరంక్వచిత్ । క్వచిచ్చచతురోమాసాన్ । పంచషట్చా పరాన్క్వచిత్॥ అపరత్రాధికంమాసా। దప్యర్థమధికం క్వచిత్ త్రీన్మాసానష్టమాసాంశ్చ। రాఘవోన్యవసత్సుఖమ్ । రమతశ్చానుకూల్యేన యయుస్సంవత్సరాదశ॥

(3) **3-11-29** సుతీక్ష్ణస్యాశ్రమం శ్రీమా । న్పునరేవాజగామహ।। తత్రాపిన్యవసద్రామః కంచిత్కాల మరిందమః॥

(4) **3-11-71** రామస్యాస్తంగతస్సూర్య । స్సంధ్యాకాలో భ్యవర్తత। ఉపాస్యపశ్చిమాంసంధ్యాంసహభ్రాత్రాయథావిధి॥ న్యవసత్తాంనిశామేకాం । ప్రాశ్యమూలఫలానిచ। తస్యాంరాత్ర్యాం వ్యతీతాయాం । విమలే సూర్యమండలే । భ్రాతరంతమగస్త్యస్య । హ్యామంత్రయతరాఘవః॥

(5) **3-13-10** రవిరస్తంగతస్సౌమ్య సంధ్యాకాలో భ్యుపాగతః। ఉపాస్యపశ్చిమాంసన్ధ్యాం । రామస్సౌమిత్రిణాసహ । సుష్వాపరజనీంతాంతు। పూజితఃపరమర్షిణా । సుఖోషిత స్తదారామ' స్సంధ్యామన్వాస్యసానుజః । కృత్వాపౌర్వాహ్ణికంతస్థౌ । స్నాతో హుతహుతాశనః॥

నగస్త్యునిం బరితుష్టియొనర్చి సుఖాసీనులైనతఱి [1] దశరథునిచే నియమింపఁబడిన కాలము గడచిపోవుచున్నయది. ప్రతిజ్ఞనంతయు జరపి సుఖముగ నీరాజ్యమున నివసింపుమని యాతం డాశీర్వదింపం జిత్తమని నుడివిన యనంతరమున దండకారణ్య విషయముఁ దెల్పవిని మేమువసించుటకుం దగిన స్థలమును దెలుపవలయునని యడుగ విచారించి గోదావరీతీరమున నిచటికి [2] ద్వియోజనాధ్వగమనమునఁ బంచవటీతీరమునకుంజని వసింపుఁడని నుడువ వారలు బయలువెడలి పోవునెడ జటాయువుంగని యనంతరము పంచవటీతీరమునకుంజని రమణీయంబగు స్థలమునఁ బర్ణశాలనొకటి నిర్మించికొని విడిసిరి. వనవాసము మొదలచ్చటచ్చటఁ గొన్నిమాసములు నిలుచుచుజనెననుగణన ప్రకారము పదిసంవత్సరములును సుతీక్ష్ణాశ్రమమున రెండుసంవత్సరములు గడువ మొత్తమునకుఁ బండ్రెండువత్సరంబు లయినపిదప నగస్త్యాశ్రమమున నొకదినముండి మఱుదినమునఁ బంచవటిని జేరి రనుటవలనను, అగస్త్యుఁడు "కాలోయంగత భూయిష్ఠః" అనుటవలనఁ జాలకాలము జరిగినదని గన్పట్టును. కాన పదిమూడవ సంవత్సరారంభమునఁ బంచవటిని జేరిరనుట యుచితము. పంచవటీతీరమునయుండు సమయమున [3] శరద్ధేమంతకాలములను ముందుగవర్ణించి యనంతర [4] మభిషేకార్థము గోదావరికిఁ జనుచుండెడు సమయము చైత్రమాసాంతమని యెంచనగును. ఎటులనిన, రావణవధానంతరమున నతిశీఘ్రముగ [5] భరద్వాజాశ్రమమునకు వచ్చుసమయము పదునాల్గుసంవత్సరముల పూర్తిని తెలియఁజేయుచున్నందున, దుందుభిసంవత్సర చైత్ర శు 5 దినమున వనవాసప్రయాణ మొనర్చిన శ్రీరామునికి ధాతృ సంవత్సర చైత్ర శు 5 వఱకు నియతకాలము పూర్తియగును గాన తత్పూర్వ మమావాస్య (రావణవధ యొనర్చినదినము) ఫాల్గునమాసమునఁ జేరుటచేతను, నద్దానికిఁ బదునెనిమిదవ రోజు వెనుక [6] (ఫాల్గున శు 13) వాయుసూనుఁడు లంకకేఁగినపుడు పదియవమాసము జరుగుచున్నదియని సీతావాక్యము గ్రహించినయెడ జ్యేష్ఠమున సీతాహరణమని ధ్రువమగును. ఇంతియకాక హరణాత్పూర్వ

---

(1) 3-13-22 కాలోయంగతభూయిష్ఠో । యః కాల స్తవరాఘవ । సమయోయోనరేంద్రేణ కృతోదశరథేనతే । తీర్ణప్రతిజ్ఞః కాకుత్స్థ । సుఖంరాజ్యే నివత్స్యతి॥

(2) 3-13-53 ఇతోద్వియోజనే తాత । బహుమూలఫలోదకః । దేశోబహుమృగశ్రీమాన్ । పంచవట్యభివిశ్రుతః॥

(3) 3-16-1 వసత స్తస్యతుసుఖం । రాఘవస్య మహాత్మనః। శరద్వ్యపాయే హేమన్త। ఋతు రిష్టః ప్రవర్తతే॥

(4) 3-16-2 సకదాచిత్ప్రభాతాయాం । శర్వర్యాంరఘునందనః । ప్రయయా వభిషేకార్థం । రమ్యాం గోదావరీంనదీమ్॥

(5) 6-127-1 పూర్ణేచతుర్దశేవర్షే । పంచమ్యాం రఘునందనః । భరద్వాజముపాగమ్య । వవందే నియతోమునిమ్॥

(6) ఏతద్విషయం సుందరకాండే స్పష్టీకృతం॥

ము రావణుఁడు మారీచాశ్రమమునకు రెండవసారి వచ్చినపుడు [1] శంఖములు ముత్యపుచిప్పలు మొదలగునవి సముద్రతీరమున నిండిపడియున్న వను గ్రీష్మధర్మ సూచకవాక్యములను గమనించియు నది వైశాఖమనియెంచి తత్పూర్వ మవిలంబముగ శూర్పణఖ కర్ణనాసికాఛేదనము, పదునలుగురు రాకాసిబంట్లవధయు ఖరదూషణాది వధయు నకంపనుని లంకాగమనము రావణుఁడు మారీచుకడకుఁ బోయి మరలింపఁబడుటయు శూర్పణఖ లంకాగమనము తదనంతరము మారీచాశ్రమమునకు రావణుఁడు రెండవసారి చనుటయు నను కార్యములొకటి తరువాత నొకటి వ్యవధిహీనముగ జరిగినవిగాన సీతారామలక్ష్మణు లభిషేకార్థము గోదావరికిఁ జనుసమయము గూడ వైశాఖ మాసారంభమనియు నెంచఁదగును గనుక వనవాసమునం బదుమూడవయేఁటఁ బంచవటీతీరప్రవేశమునుఁ బదుమూఁడుమాసముల యిరువదియైదు దినము లచటనుంచుటయుఁ బదుమూఁడు మాసములు గడచినవెనుకఁ బదునాల్గవమాసా (వైశాఖము) రంభమున శూర్పణఖరాకయు జరిగెనని దృఢపఱుప వచ్చును. ఇంకొకవిషయమును యోజించినను మాసారంభమున శూర్పణఖరాకయని యనఁగలము. సీతారామలక్ష్మణు లభిషేకమునకు గోదావరికింజని యచట పితరులకును దేవతలకును జలతర్పణము సేసి సమాహితులై భాస్కరస్తుతి యొనర్చిరనియుం గలదు. కాన నొకవేళ నాదిన మమావాస్యయని తర్పణాదులవలనఁ దలంచినను మఱునాఁడు మాసారంభము. [2] అంతశూర్పణఖ రాముని మోహించి వేఁడఁ దాఁ [3]గృతదారుఁడననియు, నకృత దారుండగు తన యనుజునికడకుఁ జనుమన [4]నదియటులుసేయ నాతండు ముక్కుసెవులఁగోయుటయు నంత నదిచని యావార్త ఖరునకుంజెప్ప నాతఁడు [5]పదునల్వురరక్కసుల నంప వారలను శ్రీరాముండు గూల్చుటయు ననంతరము ఖర దూషణ త్రిశిరులు కదన

---

(1) 3-35-24 సశంఖమౌక్తికాజాలమ్। ప్రవాళనిచయంతథా। ముక్తానాంచసమూహాని। శుష్యమాణానితీరతః॥

(2) 3-17-6 సాతుశూర్పణఖానామ । దశగ్రీవస్యరక్షసః । భగినీరామమాసాద్య। దదర్శత్రిదివోపమ్। బభూవేంద్రోపమందృష్ట్వా । రాక్షసీకామమోహితా॥

(3) 3-18-2 కృతదారోస్మి భవతి। భార్యేయందయితామమ।అనుజస్త్వేష మేభ్రాతా।శీలవాన్ ప్రియదర్శనః। శ్రీమానకృతదారశ్చ। లక్ష్మణోనామవీర్యవాన్॥

(4) 3-18-21 ఇత్యుక్తోలక్ష్మణస్తస్యాః । క్రుద్ధోరామస్యపార్శ్వతః । ఉద్ధృత్యఖడ్గంచిచ్ఛేద। కర్ణనాసమ్మహాబలః॥

(5) 3-19-25 ఇతిప్రతిసమాదిష్టా । రాక్షసాస్తేచతుర్దశ । తత్రజగ్ముస్తయాసార్ధం। ఘనావాతేరితాయథా॥

మునకుం జనుదేర మూఁడుగడియలలోనం బరిమార్పుటయు [1]నకంపనుఁడు ప్రకంపన (వాయు) వేగమున లంకకుంజని దశవదనున కీయుదంతంబు నివేదించిన క్షణమే కినిసి [2]మారీచుకడకుంజని మరలింపఁ బడి సుఖంబున గృహంబుఁ జేరుటయు నంత శూర్పణఖ రావణసదనమునకుం జని తన తెఱంగెఱిఁగింపఁ గనలి మరలి మారీచుని కడకుం జని యాతనిని వెంట నిడుకొని పంచవటీతీరముఁ జేరుటయు. మాయామృగరూపమును మారీచు డవలంబింప నద్దాని దెమ్మని సీతభర్తకుం దెలుప నతండు దాని వెనువెంటనేచని లభ్యంబుగామి వధించె. అనంతరము సీత లక్ష్మణుని దూఱుటయు నతండగ్రజునిఁ జూడఁబోవుటయు రావణుడే తెంచి సీతను గొని లంకకరుగుటయను కార్యము యువ సం॥ జ్యేష్ఠ శు ! యని చదువరులు గ్రహింపనగు. కనుక వనవాసారంభ దినము మొదలు సీతాహరణ దినము (పంచవటీవాసము) వఱకు గణించిన పదుమూఁడుసంవత్సరములు నొకమాస మిరువదియైదు దినములుగ నుండు. సుతీక్ష్ణాశ్రమమున రెండుసంవత్సరములును దక్కినచోట్లఁ బదిసంవత్సరములు మొత్తము పండ్రెండుసంవత్సరములు ద్రోపుడు సేయఁ బంచవటీతీర వాసము సంవత్సరము నొకమాస మిరువదియైదు దినములుగ నుండు. [3] అంత రామలక్ష్మణులు పర్ణశాలకుంజని జనకజం గానక పిలపిచుచుఁ బోవుతఱి [4]జటాయుదర్శన తదౌర్ధ్వదైహిక సంస్కారములును [5]కబంధవధయు [6]పంపాతీరగమనము శబరీదర్శనమునునవి జ్యేష్ఠ శు 15 లోఁగా నని యెంచవలయు. అటఁ బంపాతీరమున నుండుతఱి [7]'సౌమిత్రీ! పలుగతుల ననువదించు

(1) **3-31-1** త్వరమాణ స్తతో గత్వా । జనస్థానాదకంపనః। ప్రవిశ్యలంకాంవేగేన । రావణం వాక్యమబ్రవీత్॥

(2) **3-31-50** ఏవముక్తో దశగ్రీవో । మారీచేనసరావణః । న్యవర్తతపురీంలంకాం । వివేశచ గృహోత్తమమ్॥

(3) **3-61-1** దృష్ట్వాశ్రమపదంశూన్యం । రామోదశరథాత్మజః । రహితాంపర్ణశాలాంచ । విధ్వస్తాన్యాసనానిచ॥

(4) **3-68-1** రామస్సంప్రేక్ష్యతంగృధ్రం । భువిరౌద్రేణపాతితమ్ । సౌమిత్రింమిత్రసంపన్న। మిదం వచన మబ్రవీత్॥

3-68-39 శాస్త్రదృష్టేనవిధినా। జలేగృధ్రాయరాఘవౌ। స్నాత్వాతౌగృధ్రరాజాయ। ఉదకంచక్రతు స్తదా॥

(5) **3-70-8** తతస్తౌదేశకాలజ్ఞౌ । ఖడ్గాభ్యామేవరాఘవౌ । అచ్ఛిందతాంసుసంహృష్టౌ । బాహూతస్యాంసదేశతః॥

(6) **3-74-4** తౌపుష్కరిణ్యాఃపంపాయా । స్తీరమాసాద్యపశ్చిమమ్ । అపశ్యతాంతత స్తత్ర । శబర్యారమ్యమాశ్రమమ్॥

(7) **4-1-22** అయంవసన్త స్సౌమిత్రే । నానావిహగనాదితః । సీతయావిప్రహీణస్య । శోకసన్దీపనోమమ॥

పక్షుల కలకలమున రమణీయమగు నీవసంతము సీతావిహీనుఁడ నగు నాకుశోక మినుమడింపఁ జేయుచున్నయది' యని శ్రీరాముఁడు నుడువుటంజూడ నాసమయము చైత్ర వైశాఖములలో నొకటిగ శంకింపవచ్చును గాని తత్పూర్వము సీతాహరణ సమయముగ నుండినయెడ నంజనీసుతుఁడు లంకం జనకజను గాంచినపుడు [1]పదియవమాసము జరుగుచున్నది యను వాక్యమునకును, వనవాసనిర్ణయమున పదునాల్గు సంవత్సరములకు దుందుభి సం॥ చైత్ర శుద్ధ పంచమిమొదలు ధాతృ సం॥ చైత్ర శుద్ధ పంచమివఱకు ముగియుచుండుటం జేసియును చైత్రముగాని వైశాఖముగాని మొదలిడి లెక్కించినఁ బుష్యముగాని, మాఘముగాని పదియవమాసమగుట వలనను, వానరుల సీతాన్వేషణ సమయము మార్గశీర్షాంత మారంభమై, పుష్యము వింధ్యగిరియందును మాఘము బిలమునందును గొన్నిదినములు తత్ప్రాంతమునను గడచి ఫాల్గున శుద్ధ త్రయోదశి యాంజనేయుని లంకా గమనమును చతుర్దశి సాయాహ్నము వానరుల కిష్కింధాగమనమును పూర్ణిమ యుద్ధయాత్రయు ఫాల్గునబహుళ మమావాస్య రావణవధయు నను ప్రమాణములకు విరోధముగ నుండుటయేకాక నచ్చటచ్చటఁగనఁబడు నాధారముల కన్నిటికి ననన్వయము సంభవించును గాన జ్యేష్ఠ శు 1 దినమున నె సీతాహరణమనుట యుక్తముగాని వసంతకాలమనుట మాత్రము మనచదువరులు సంశయమని యెంచుటం గూడ [2]మాఘాదిపంచకములు వసంతసంజ్ఞలం లపి యను ప్రమాణమును గ్రహించినఁ బరస్పరవిరోధరహితముగ నుండును. అనంతర మిటునటు సీతజాడఁ దిరుగుటయు, నాబహుళపాడ్యమి హనుమద్దర్శన సుగ్రీవసఖ్యాదులు జరిగినవని ధైర్యముగ నుడువవచ్చును.

---

(1) 5-37-8 వర్తతే దశమో మాసో । ద్వౌతు శేషౌ ప్లవంగమ॥

(2) మాఘాద్యాః పంచ వాసంతాః॥

అరణ్యకాండము సమాప్తము.

కిష్కింధాకాండము.

[1]అంతఁ రాముఁడు కుసుమితకుముదవన శోభితంబును, చలదళికుల మంజులారావంబునగు పద్మాకరంబు బొడఁగాంచి సీతావియోగజనిత శోకసంతప్తుఁడై ప్రలాపంబులొనర్చి యటనటందిరుగుచు బంపాసరోవర దక్షిణతటమును జేరి [2]'లక్ష్మణా! పలుతెఱంగులగు పక్షులకలకలమున నతిమనోహరమగు నీవసంతసమయము దుఃఖమునినుమడింపఁజేయుచున్న యది' యని నుడివె. ఈసమయము జ్యేష్ఠబహుళము గాన [3]మాఘము మొదలైదునెలలు వసంతకాల మనెడు నాధారమును గమనించిన యెడ సమన్వయముగనుండును. అనఁగ జ్యేష్ఠశుద్ధపాడ్యమి సీతాహరణ దినముగాన నదిమొదల చ్చటచ్చటఁ దిరుగుచు సీతనుం గానక యిచటికేతెంచిన నాక్షత్రవీరులఁ గిశశూరులు గాంచి సందియమంకురింప నటుడాఁగి యథార్థమును బవనసూనుఁడెఱిఁగి రాఁగలఁడని నతనింబంప వారలు తమయుదంతంబుఁ జెప్పనంత నరవానరరాజులకు సఖ్యంబుఁ జేసి ఋశ్యమూకమున వసించుటయు, సుగ్రీవ మనోనిశ్చయముకొఱకు సాలఖండన దుందుభికాయోత్క్షేపణాది ప్రత్యయములఁ గావించి వాలిసుగ్రీవులనిరువురఁ బోరునకుం డీకొలిపి (4) వాలి నొకకోల నేలంగూల్చిన దిన మాషాఢశుద్ధ పూర్ణిమయని యెంచనగు. అనంతరము సుగ్రీవపట్టాభిషేకంబు నంగదుని యౌవరాజ్య పట్టాభిషిక్తునిం జేయుటయు నా మాసాంతములోపలనై యుండవలసివచ్చును. ఏలనన శ్రావణమాసము మొదలు వర్షరాత్రముల శ్రీరాముని గుహావాసమును తదనంతరము వానరసమ్మేళన సీతాన్వేషణాదుల కాలనిర్ణయమునకు విరోధము లేకుండ యోజనసేయవలయు గాన నీసమయమున నిక్కార్యములు జరిగిన వనుటయే యుక్తము. అనంతరము [5]వార్షికమాసములలోన మొదటిదగు శ్రావ

(1) 4-1-1 స తాం పుష్కరిణీం గత్వా । పద్మోత్పలఝషాకులామ్. రామస్సౌమిత్రిసహితో విలలాప కులేంద్రియః॥

(2) 4-1-22 అయం వసన్త స్సౌమిత్రే । నానావిహగనాదితః । సీతయా విప్రహీణస్య । శోకసందీపనో మమ॥

(3) మాఘాద్యాః పంచ వాసంతాః॥

(4) 4-17-37 ఇంద్రధ్వజ ఇవోద్ధూతః । పౌర్ణమాస్యాం మహీతలే । ఆశ్వయుక్సమయే మాసి । గతశ్రీకో విచేతనః॥

(5) 4-26-13 పూర్వోఽయం వార్షికో మాస । శ్రావణస్సలిలాగమః । ప్రవృత్తాస్సౌమ్య చత్వారో । మాసా వార్షికసంజ్ఞకాః॥

ణము ప్రవేశించుచున్నయది. [1] ఈవర్షసమయమంతయు రమ్యమై విశాలమై సుఖమునకుఁదగిన వాయుచలనముగల యీగిరిగుహనువసింత'మని రాముడనుజునకుఁ జెప్పెను. కనుకఁ దత్పూర్వ మాషాఢమని ధ్రువపడును. [2]ఎటుఁజూచిన మఱుముల మెఱపులం గానకఁ వెన్నెల లాకసముననిండి పర్వియుండుటంగని వాయుసూనుఁడు సుగ్రీవునికడ కరుదెంచి '[3] ముందొక ఘనకార్యమాయనవలన నీకుం జేకూఱె. ఇపు డాయన కార్యమును నీవుచేయు సమయ మియ్యది యైనకతన వానరబలంబుల రావించి సీతాన్వేషణంబు జేయింపు'మని హితబోధఁజేయ నాతఁడు వల్లెయని [4]నిత్యకృతోద్యముఁడగు నీలుని రప్పించి నలుదెసల వనచరులం బిలిపింప నానతిచ్చె. [5] అంత రాముఁడు వర్షరాత్రముల లక్ష్మణ సహాయుఁడై యటవసించి శరన్నిశల, విమలమగు చంద్రమండలమును గాంచి సీతావియోగమున విశేషకాలము గతించెనని మోహపరవశుఁడై కామవృత్తాసక్త చిత్తుఁడగు సుగ్రీవునిఁ దలఁచి, [6]వర్షాసమయకాల మవధియొనర్చి నాల్గుమాసములు గడచినవనియుఁ దెలియక పానమున మైమఱచియుండు నతని కడకుంజని 'వాలిపోయినమార్గమింకను మూయఁబడలేదనియు కాలమునకు గట్టువడుమనియు, వాలిమార్గము ననుసరింపవలదనియు నుడువు'మనియు ననుజునకుం జెప్పెను. [7] అంత లక్ష్మణుఁడు కినుకనొంది, వానరుఁడు సాధువృత్తియం దుండఁజాలఁడనియు కర్మఫలములఁ దెలియఁజాలఁడనియు,గుణరహితునకు రాజ్యమీయం దగదనియు నుడువుచు, కిష్కింధా ద్వారసమీపమున కరుదెంచి ధనుష్టంకా

---

(1) 4 27-6 ఇయంగిరిగుహారమ్యా। విశాలాయుక్తమారుతా। అస్యాంవసామసౌమిత్రే। వర్షరాత్ర మరిందమ।

(2) 4-29-1 సమీక్ష్య విమలంవ్యోమ । గతవిద్యుద్వలాహకం । సారసారవసంఘుష్టం । రమ్యజ్యోత్స్నానులేపనమ్॥

(3) 4-29-19 తస్యత్వంకురువైకార్యం । పూర్వంతేనకృతంతవ । హరీశ్వరహరిశ్రేష్ఠా । నాజ్ఞాపయితు మర్హసి॥

(4) 4-29-30 ససందిదేశాతిమతిం। నీలంనిత్యకృతోద్యమం। దిక్షుసర్వాసుసర్వేషాం। సైన్యానాముపసంగ్రహే॥

(5) 4-30-1 వర్షరాత్రోషితోరామః। కామశోకాభిపీడితః । పాణ్డురం గగనందృష్ట్వా । విమలం చంద్రమండలం । శారదీంరజనీంచైవ । దృష్ట్వాజ్యోత్స్నానులేపనామ్ । బుద్ధ్వాకాలమతీతం చ । ముమోహపరమాతురః॥

(6) 4-30-78 వర్షాసమయకాలంతు । ప్రతిజ్ఞాయహరీశ్వరః । వ్యతీతాంశ్చతురోమాసాన్। విహరన్నావబుధ్యతే । సామాత్యపరిషత్క్రీడన్పానమేవోపసేవతే । ఉచ్యతాంగచ్ఛసుగ్రీవ । త్వయావత్సమహాబల । మమరోషస్యయద్రూపం । బ్రూయాశ్చైనమిదంవచః॥ నచసంకుచితఃపన్థా । యేనవాలీహతోగతః । సమయేతిష్ఠసుగ్రీవ । మావాలిపథమన్వగాః॥

(7) 4-31-2 నవానరస్స్థాస్యతిసాధువృత్తే। నమంస్యతేకర్మఫలానుషంగాత్। నభోక్ష్యతేవానరరాజ్యలక్ష్మీం । తథాహినాభిక్రమతేస్యబుద్ధిః । మతిక్షయాద్గ్రామ్యసుఖేషుసక్త। స్తత్ప్రసాదాత్ప్రతికారబుద్ధిః । హతోగ్రజంపశ్యతువీరవాలినం । నరాజ్యమేవంవిగుణస్యదేయమ్॥

4

రముం జేయ నవరిపడి వానరరాజు, తానపుడే తెంచుట తగదని ప్రియురాలగు తార నుఁబంప నద్దానిచే శమితకోపుఁడగు లక్ష్మణుని డగ్గఱి వందనాదుల నొనర్చ హసన్ముఖుఁడుగనుండఁగా [1] నదివఱకంపిన దూతల యుదంతంబేమియుఁ దెలియమి మఱల నంపుటకు గంధవహసూనుని కాజ్ఞయొసఁగి [2] పదిదినములలోన నచటికి రానివానరునకుఁ బ్రాణాంతికదండమని నుడివెను. అంత దూతలు నలుదెసలం జని యూథపతుల కాజ్ఞనెఱిఁగింప [3] రెండుగడియలలోన మరలి వెనువెంట సేనలనిడుకొని యొక్కుమ్మడి యూథపతులురా [4] లక్ష్మణుఁడు దాను నేకాందోళికారూఢులై రామసకాశమునకుంజని, యచట మార్గశిరాంతమున సేనల నలుగడలకు [5] నొకమాస (పుష్యమాసాంత) మవధిం జేసి యనిచి నియతకాలములోపల రానివానరులఁ దెగటార్చుటయే దండమని తెలుప వానరులందఱన్నిదిశలకుంజని వెదకి జనకజ నెచటఁ గానక పూర్వోత్తరపశ్చిమదిగ్గతులగువానరు లేతెంచిరి. అనంతరము దక్షిణదిశకేఁగిన వానరులు వింధ్యగిరి యంతయు వెదకి యచట సీతను గానక నొకవృక్షమూలమున నాసీనులై చింతనొందు వానరులను జూచి [6] 'మనకు విశేషకాలము జరిగె నుగ్రశాసనుఁడగు సుగ్రీవునివలన భయముగలదుగాన వెదకుదము లె'మ్మని యంగదుఁడు పలికె. అంత నందఱు వెడలి యచ్చటచ్చట వెదకుచు [7] నాపర్వతపు నైఋతిమూలకుం జని వెదకెడు వారలకు సుగ్రీవనియతకాల (ఒకమాసము) మంతయు నచటనె కడచె. అనంతరము [8] మయ మాయావిహితంబును నీరంధ్రతమోజాల

---

(1) 4-37-10 ప్రేషితాః ప్రథమం యే చ । మయా దూతా మహాజవాః । త్వరణార్థం తు భూయస్త్వం । హరీంత్సం ప్రేషయాపరాన్ ॥

(2) 4-37-12 అహోభిర్దశభిర్యే చ । నాగచ్ఛన్తి మమాజ్ఞయా । హన్తవ్యాస్తే దురాత్మానో । రాజశాసనదూషకాః ॥

(3) 4-37-34 తే తు తేన ముహూర్తేన । యూథపాశ్శీఘ్రగామినః । కిష్కింధాం త్వరయా ప్రాప్తా । స్సుగ్రీవో యత్ర వానరః ॥

(4) 4-38-12 బృహద్భిర్హరిభిర్యుక్త । మారురోహ సలక్ష్మణః । పాండురేణాతపత్రేణ । ధ్రియమాణేన మూర్ధని ॥

(5) 4-40-70 ఊర్ధ్వం మాసాన్న వస్తవ్యం । వసన్వధ్యో భవేన్మమ । సిద్ధార్థాస్సన్నివర్తధ్వ । మధిగమ్య తు మైథిలీం ॥

(6) 4-49-4 కాలశ్చ నో మహాన్యాత । స్సుగ్రీవశ్చోగ్రశాసనః । తస్మాద్భవంతస్సహితా । విచిన్వన్తు సమన్తతః ॥

(7) 4-50-3 ఆ నేదుస్తస్య శైలస్య । కోటిం దక్షిణపశ్చిమామ్ । తేషాం తత్రైవ వసతాం । స కాలో వ్యత్యవర్తత ॥

(8) 4-53-15 మయస్య మాయావిహితం । గిరిదుర్గం విచిన్వతామ్ । తేషాం మాసో వ్యతిక్రాన్తో । రాజ్ఞా సమయః కృతః ॥

నిలయము నగు బిలసమీపమున తరుజాలములు ప్రవాళ పుష్ప ఫల భరితములై
శుకపికశారికా నికరముల కలకలం బతిరమ్యముగ వీనులకు విందొనరింప వసంతఋ
తువని యెంచి వితర్కించుచుఁ బిదప బిలములోనం జని తెరువెఱుఁగలేక యోగినిని
బ్రార్థింప నది వీరలఁగొని వెలుపల ప్రవేశ మొనర్ప నచట సుగ్రీవనియతకాల మ
గు నొకమాసము గడచినదని పవనసుతుండు నుడువ నంతనందఱు ఖిన్నులై సము
ద్రతీరమునఁ బ్రాయోపవేశ మొనర్చుటయే గుణమని యెంచుచుండుతఱి సంపాతి
యను గృధ్రరాజు వీరలయుదంతం బంతయు విని జానకీవృత్తాంతంబును దెలిపెను.
ఇంతపర్యంతము కాలనిర్ణయము చేయఁగఁ బూర్వోత్తర సందర్భములను బరిశీలించిన
యెడ జ్యేష్ఠబహుళ పాడ్యమిదినమున మారుతి రామలక్ష్మణులను జూచుటయు
సుగ్రీవసఖ్యాదులును ఆషాఢమాసమంతయు, వాలిహరణ సుగ్రీవాదుల పట్టాభిషేక
కార్యమనియు, శ్రావణము మొదలు కార్తికాంతము రామలక్ష్మణులు గుహానుండు
టయు, మార్గశిరమాసమున లక్ష్మణుని కోపము, సర్వవానరసమ్మేళనము, రామదర్శ
నాదులనియు, నామాసాంతమునఁ బుష్యమాస మవధిం జేసి వానరులను సీతాన్వే
షణమున కంపుటయు వారలలలో దక్షిణదిగ్గతులగు వానరులకు వింధ్యమున చాలఁ
గాలము జరిగినదనుటవలనఁ బండ్రెండు దినములు లెక్కఁజేసి వింధ్యగిరి నైఋతి
మూల నొకమాసమును బిలమున నొకమాసమునుగడువ మొత్తము రెండుమాస
ముల పండ్రెండుదినములను వెనుకటిసంఖ్యలోనం గూర్ప ఫాల్గునశుద్ధ ద్వాదశి పర్యం
తముగ నేర్పడును. పండ్రెండుదినములని లెక్కవేయుట కేమికారణమని యడుగఁ
గలరు. ముందు సుందరకాండారంభ (మారుతి లంక కేఁగిన)దినము, తత్సమయసూ
చక వ్యంగ్యార్థములచే శుద్ధత్రయోదశి యని నుడువఁబడిన తత్పూర్వదిన పర్యం
తము గణనఁజేయుట ముఖ్యముగాన నిటులు యోజింపఁబడియె. సీతావృత్తాంతము
వినిసపిదప వానరులు లబ్ధమనోరథులై సంతసమున నాస్ఫోటనాదులఁ జేసిరిగాని లవ
ణపయోధిలంఘనమును గూర్చి మూలకొకఁడు ముడుఁచుకొని యుండియు జాంబవ
త్ప్రముఖవృద్ధవానరు లంగదుం బరివేష్టించి యుండునెడ నెవ రీశతయోజనాయతం
బగుపారావారమును దాఁటి జనకజంగని రాఁగలరని యంగదుఁ డడుగఁ దమతమ
సామర్థ్యముల నందఱుఁ జెప్పిరి; కాని హనుమయొకఁడుమాత్ర మేమియు ననక మిన్న
కుండె. అంత జాంబవదాదులతని స్తోత్రము చేయఁ గాయంబు బెంచి, [1] వానరు
లదుఃఖాపనోదనముఁ జేయుచువై దేహిని గని వచ్చెద మీరందఱు సంతసము
నొందుఁడు. వాయుసమమగు వేగము గరుడతుల్యమగు జవమును గలనేను పదివే
లయోజనముల దూరమయిన పోయి వచ్చెదనని నుడువ నందఱు సంతసించిరి.

---

(1) 4-67-28 అహంద్రక్ష్యామివైదేహీం । ప్రమోదధ్వంప్లవంగమాః । మారుతస్యసమోవేగే । గరుడస్యసమోజవే । అయుతంయోజనానాంతు । గమిష్యామీతిమేమతిః ॥

కిష్కింధాకాండము సమాప్తము.

సుందరకాండము.

అంత నసహాయశూరుఁడగు సదాగతిసూనుండు సీతాదర్శనలాలసుఁడగుచుఁ దానే చనిరాఁగలనని నుడివి మహేంద్రాగ్రమునుండి యుప్పరవీథికిం గుప్పించి లంఘించునెడ నచటిపాదపములు పుష్పితము లగుటం జేసి వాయుహతిం బలువిధముల ప్రసూనరాజి యనతిదూరంబు వెనువెంటఁ జనఁ జూపఱకు విద్యుద్గణపరీవృతమగు మేఘములవలెఁ దోఁప నతివేగమునఁ జనునెడ మైనాకుండు సరిత్పతిప్రేరితుఁడై యుపరితలంబునకుఁ బొడమి రామకార్యార్థియై చనునాతని కాతిథ్యాదిక మొనర్చి విశ్రాంతిపఱుప యత్నింప నతండు [1] తాఁజేయుంబూనిన కార్యము తన్నుఁ ద్వరపెట్టుచున్నది. పగలును జరగిపోవుచున్నయది. మార్గమధ్యమున నిలువననియుం బ్రతిజ్ఞఁ జేసినవాఁడనుగాన నిటనుండఁ జనదని పలికి పోవుటయు నంత సిద్ధచారణగంధర్వ ప్రముఖులగు దేవతలం దతనిం బరీక్షింపఁ దలఁచి నాగమాతయగు సురసకుం దెలుప నయ్యది సముద్రమధ్యమున భయావహమగు వికృతరాక్షసీరూపంబునఁ గన్పడ నద్దానిని లంఘించి పోవఁ బ్రయత్నింప నటులు చననీయక పరస్పరజయేషణులై యుపర్యుపరి దశయోజనోఛ్ఛ్రిత కాయంబులం బెనుప నెట్టకేలకు నంగుష్ఠమాత్ర శరీరుఁడగుచు దాని వదనగహ్వరమునం జొచ్చి యధోముఖమున వెలువడి పోవునతనిం గాంచి నంతసించి కృతకృత్యుఁడవుగమ్మని యాశీర్వదించి చన నతండును యథాపూర్వగమనంబునం బోవ ఛాయాగ్రాహిణియగు సింహిక యడ్డపడం దద్వివృతాస్యమార్గమున లోనికిం జని యద్దాని బ్రద్దలుగఁ జీరి చనుచున్నయతనిం గాంచి జయజయశబ్దంబు లశరీరవాణు లందంద యుచ్చరింప శతయోజనాయతంబగు పారావారము ననాయాసముగ లంఘించి కేతకోద్దాలక నారికేళాది తరుజాలముల విలసిల్లు రత్నాకరప్రాంతను వేలాచలముపయిని దిగి సంక్షిప్తదేహుఁడై [2] సూర్యాస్తమయమున కెదురుచూచుచుండెను. అంతఁ బ్రదోషకాలమున వాయుసూనుండు గొంకక యతివేగమున నుఱికి విభక్తమగు రాజమార్గములచే సుందరమగు లంకను ప్రవేశించుతఱి [3] ఱిక్కల

(1) 5-1-138 త్వరతే కార్యకాలో మే । అహశ్చాప్యతివర్తతే । ప్రతిజ్ఞాసమయాదత్ర । న స్థాతవ్యమిహాంతరే॥

(2) 5-2-48 ఇతి సంచిన్త్య హనుమాన్ । సూర్యస్యాస్తమయం కపిః । ఆచకాఙ్క్షే తదా వీరో । వైదేహ్యాదర్శనోత్సుకః । సూరేచాస్తంగతేరాత్రౌ । దేహం సంక్షిప్య మారుతిః । ప్రదోషకాలే హనుమాన్ । స్తూర్ణమాప్లుత్య వీర్యవాన్ । ప్రవివేశ పురీం రమ్యాం । సువిభక్తమహాపథామ్॥

(3) 5-2-57 చంద్రోపి సాచివ్యమివాస్య కుర్వం । స్తారాగణైర్మధ్యగతో విరాజన్ । జ్యోత్స్నావితానేన వితత్య లోక । ముత్తిష్ఠతే నైకసహస్రరశ్మిః ॥

రాయఁ డితనికిఁ జేయూఁతఁ జేయుపగిది ననేక కిరణములఁ జుక్కలనడుమ వెలుంగుచుఁ జంద్రికయనువితానముఁ బఱచి యాకసమున మీఁదిమీఁదికిం బ్రవేశించుచుండెను. [1]శంఖములనుపాలనుబోలిన తెల్లఁదనముచే వెలుఁగుచు నాకసనుమీఁదిమీఁదికిం జనెడుచంద్రుని సరస్సునందు హంసనువలె నాకపివీరుండు చూచెననియు, [2]కౌముదీవితానము నంబరమంత వెదఁజల్లుచు విష్ణుపదమధ్యగతుండగు నంశుమంతునిఁ జూచెననియు గలదుగాన నస్తమయపర్యంతము వెలుపలనుండియు ప్రదోషసమయమున లంకను ప్రవేశించువఱకు చంద్రుఁడు విశేషకాంతి కలవాఁడుగ నుండెననియు, మీఁదిమీఁదికిఁ బోవుచుండెననియు, శంఖక్షీరసమానవర్ణములు గలవాఁడనియు వర్ణించినందున నస్తమయమునకు పూర్వమే యుదయింపనియెడల ప్రదోషసమయము (రాత్రి 4 గడియల) వఱకు మధ్యంగతుఁడుగ నుండజాలఁడుగాన పగ లిరువదినాలుగుగడియలకు నుదయించినయెడ చంద్రోదయానంతరము 10 గడియలకు (రాత్రి 4 గడియలకు) ఖగోళమున మీఁదిమీఁదికి రాఁగలవాఁడుగ నుండును. కాంతియు విశేషముగ నుండునుగాన యది యువ సం॥ ఫాల్గున శుద్ధ త్రయోదశియని నిర్ణయింపనచ్చును. ఒకవేళ తత్పూర్వము దశమి మొదలగు తిథులనుగాని తత్పరము చతుర్దశి మొదలగు తిథులనుగాని గ్రహించితిమా యొకవిధమున వ్యవధాన మధికముగను, ఇంకొకవిధమున వ్యవధానము లేకుండుటయుం గలుగును. లంకనుండి వాయుసూనుఁ డేతెంచినమఱుదినము యుద్ధయాత్రనిర్ణయమునకు విరోధము రాకుండ విచారించినచో నీత్రయోదశితిథియే యుక్తముగాన స్థిరపఱుపనైనది. అంత నాకొమ్మ దిమ్మరి లంకయందుఁ గలయం గ్రుమ్మరుటకుముందుగ లంకిణినిమర్దించి లోనంజనునెడ [3]యజ్ఞదీక్షితులును, జటాజినధారులును, స్వాధ్యాయనిరతులునగు యాతుధానులం గనుచుననంతరము ప్రహస్తాది సకలరాక్షసగృహంబుల వెదకియు నటఁ గానక రావణగృహంబునకుంజని యచటనుం గానక [4]యశోకవనప్రవేశకాల మపరరాత్రమాయె. ఆసమయమున వేదవేదాంగవేత్తలు, బ్రహ్మవర్చస్కులు నగు రక్కసుల బ్రహ్మఘోషములు వినంబడుటయు నటుపిమ్మట నశోకవనమునకుంజని శింశుపావృక్షాధస్స్థితయగు సీతనుంగాంచి

(1) 5-2-58 శంఖప్రభంక్షీరమృణాళవర్ణ । ముద్గచ్ఛమానంవ్యవభాసమానమ్ । దదర్శచంద్రం సహరిప్రవీరః । పోప్లూయమానంసరసీవహంసమ్॥

(2) 5-5-1 తతస్సమధ్యంగతమంశుమంతం । జ్యోత్స్నావితానం మహదుద్వమంతమ్ । దదర్శధీమాన్ దివిభానుమంతం । గోష్ఠేవృషంమత్త మివభ్రమంతమ్॥

(3) 5-4-15 దీక్షితాన్ జటిలాన్ ముండాన్ । గోజినాంబరవాససః । స్వాధ్యాయనిరతాంశ్చైవ । యాతుధానాన్దదర్శసః॥

(4) తథావిప్రేక్షమాణస్య । వనంపుష్పితపాదపం । విచిన్వతశ్చవైదేహీం । కించిచ్ఛేషానిశాభవత్ । షడంగవేదవిదుషాం । క్రతుప్రవరయాజినామ్ । శుశ్రావబ్రహ్మఘోషాంశ్చ । విరాత్రేబ్రహ్మరక్షసామ్॥

సంతసించి భాషింప నుద్యమించు నెడ రావణుం డచటి కేతెంచుధ్వనివిని వృక్షాధి
రూఢుఁడై మఱేఁగియుండ నతం డటకేతెంచి జనకజం బలుదెఱంగుల దూఱి చనినం
తనె త్రిజట తనస్వప్నవృత్తాంతంబు వైదేహికిం దెలిపి యుదర్కసిద్ధియగునని నుడివి
నవెనుక నవరోహణం బొనర్చి [1] వినయవిధేయుతల నెఱప నభివాదన మొనర్చి వృ
త్తాంతంబంతయు నెఱింగించి యంగుళీయకము నీయ నామెయు బహువిధముల నిత
నిం గొనియాడి చూడామణి నిచ్చి వేచనుమన నటుసేయక తనరాక యాతుధాను
ల కెఱింగింపవలెననియు,పగలు లంకనంతయుఁ గనవలెననియు, నెంచి,వనభంగ మొ
నర్చికింకరులం గూల్చి [2] ప్రాసాదభంజనం బొనర్చుతఱి నుదయంబయ్యె. అనంత
రము జంబుమాల్యక్షకుమారాదిత్రిభాగబలసంహారం బొనర్పఁ గినిసి మేఘనాదునంప
నతనిచే బ్రహ్మాస్త్రమునకుం బట్టువడ నంత రావణసదనమునకుం గొంపోవుటయు నట
శ్రీరామునివీర్యమును,లక్ష్మణుని శక్తియు,సుగ్రీవుని శూరతయు,తనబలమును,తక్కుం
గలవానరులపోఁడిమియు,నెఱుఁగం జేయఁ గోపోద్దీపితుండై యాతనివధింప దశవదనుండా
వతీయ ననుజుఁడగు విభీషణుఁడు దూతలవధించుట రాజునకుఁ దగని కార్యమనియు,
శిక్షింపవలసినచో వాలమునకు వస్త్రవేష్టనం బొనర్చి దగ్ధంబు చేయుటయె చాలునని
యుఁ జెప్పనటులు సేయ నావానరశ్రేష్ఠుఁ డూరక చనక నాయగ్నిజ్వాలలఁ [3] బ్రాసా
దాదుల నాశనమునకుం గారణంబు గావించి సముద్రమున నగ్గిం జల్లార్చి సీతయు ద
గ్ధయై యుండునని కుంది చారణులవలన క్షేమంబు దెలిసి,పునర్దర్శనంబు చేసి యానతిం
గొని యాక్షణమె యుత్తరతటంబునకుం జని యచటి వానరుల కీయుదంతంబు నివే
దించి యందఱొక్కుమ్మడి గగనచారులై చనిచని మధువనమున నాసవాదులం గొని
యాదినము (యుపసం॥ఫాల్గున శుద్ధ చతుర్దశి) సాయాహ్నమునకు ఋశ్యమూకముం
జేరి శ్రీరామునకు నుదంతంబంతయుఁ దెలివిడిచేయ మారుతిని నాలింగన మొనర్చి
చూడామణిం గైకొని కొంతతడవు విలపించి జనకజయేమి చెప్పెనని మారుతినడుగ త
మరు చిత్రకూటమున నొకదినమున దనయుత్సంగమున సుఖసుప్తులై నతఱి కాకంబొ
కఁడు స్తనాంతరంబుల నోరంజీర మెల్గాంచి యంత నార్ద్రాపరాధంబగు నక్కాకం
బుపైఁ గినిసి దర్భనొకటి విసరివేయ నది బ్రహ్మాస్త్రమై వెంటనంటి బాధింపనయ్యదిము
ల్లోకంబు లల్లాడియు నెచటను రక్షకులం గానక తమసన్నిధానమున కేతెంచి పాదము

---

(1) 5-33-1 సోవతీర్య ద్రుమాత్తస్మా । ద్విద్రుమప్రతిమాననః । వినీతవేషఃకృపణః । ప్రణి
పత్యోపసృత్యచ॥

(2) 5-43-4 ఆరుహ్యగిరిసంకాశం । ప్రాసాదం హరియూథపః । బభౌసమహాతేజాః । ప్ర
తిసూర్యఇవోదితః॥

(3) 5-55-1 లంకాంసమస్తాంసందీప్య లాంగులాగ్నింమహాబలః । నిర్వాపయామాసతదా। స
ముద్రేహరిసత్తమః॥

లపయింబడఁ జావుదప్పి కన్నులొట్టవోయెనను విధమున [1]దానియక్షియుగమున నొకదానిం దదస్త్రమునకు నర్పించియథేచ్ఛంజనియె ననియు నిట్టిశూరులు రావణుని సపుత్రమిత్రబాంధవముగఁ బరిమార్చి నిరపరాధినగున న్నేలకొనిపోరనియు రావణుఁ డిచటికి దన్నుఁదెచ్చి [2]పదియవమాసము జరుగుచున్నదియనియు [3] నింకనొక మాసము వఱకుఁ దమరాకకు వేచియుందుననియుఁజెప్పెనన [4] విని వార్తను దెలిసి యొకని ముస్తమైన నుండఁజాలనని నుడువుచు యుద్ధయాత్రకు త్వరపడుచు నారేయిగడపిరి.

---

(1) 5-67-16 భవాంస్తస్యాక్షికాకస్థ । హీనస్తిష్ఠసదక్షిణమ్॥

(2) 5-37-8 పర్తతేదశమోమాసో ద్వౌతుశేషౌ ప్లవంగమ॥

(3) 5-65-24 జీవితంధారయిష్యామి । మాసందశరథాత్మజ । ఊర్ధ్వంమాసాన్నజీవేయం । రక్షసాంవశమాగతా॥

(4) 5-66-11 నయమామపితంజేశం । యత్రనృష్టామమప్రియా । నతిష్ఠేయంక్షణమపి । ప్రవృత్తిముపలభ్యచ॥

సుందరకాండము సమాప్తము.

యుద్ధకాండము.

అంత నామఱుదినము (యువ సం॥ ఫాల్గున శుద్ధ పూర్ణిమ) న, శ్రీరాముఁడు మారుతివలన సీతవృత్తాంతమంతయు విని యతనిం బలువిధములఁ గొనియాడి యాలింగన మొనర్చి [1] వనచరులు పారావారము నెటులు దాఁటఁగలరని చింతనొందియుండుతఱి సుగ్రీవుఁ డరుదెంచి [2] నీతపోబలమున సేతువుఁ గట్టియైనను నింకింపఁజేసి (శోషణ మొనర్చి)యైనను సముద్రమును దాఁట సమర్థుఁడవని తెలుపనంత ధైర్యము వహించి లంకలోపల దుర్గకర్తవిధానమంతయుఁ బవనసుతు నడిగి తెలిసికొని, [3] యినుండంబరమధ్యగతుం డాయె నియ్యది విజయముహూర్తముగాన నీసమయమున యుద్ధయాత్రం జేయఁగోరెద ననియు [4] నేఁడుత్తరఫల్గునీనక్షత్రము రేపు హస్తానక్షత్రమగును గాన సమస్తవానరబలములతోడ నిపుడు ప్రయాణ మొనర్చెదమనియు నుడివెను. లంకకు మారుతి రాక ఫాల్గునశుద్ధత్రయోదశి యనుటయు నామఱుదినము (శుద్ధచతుర్దశి) సాయంతనమునకు వానరులు కిష్కింధను జేరి జనకజయుదంతంబు శ్రీరామున కెఱిఁగింప నామఱుదినమున యుద్ధయాత్రకు వెడల నాదినము పూర్ణిమ యనుట నిస్సందేహముగదా! [5] అంత సుగ్రీవపాలితమగు నాసైన్యము మార్గమధ్యమున నెచటను గొంచు గడియలైన నిలువక రాత్రిందివము (రేయుంబగలు) చని, సముద్రతీరముఁ జేరి యొకచో మర్కటములు, నొకచో భల్లూకము, లింకొకచో గోలాంగూలములునుగా విడిసినయవి. అనఁగ పూర్ణిమమధ్యాహ్నము తరలిన సేన

---

(1) 6-1-19 సముద్రపారగమనే । హరీణాంకిమివోత్తరమ్ । ఇత్యుక్త్వాశోకసంభ్రాంతో । రామశ్శత్రునిబర్హణః॥

(2) 6-3-2 తపసా సేతుబన్ధేన । సాగరోచ్ఛోషణేనవా । సర్వథాసుసమర్థోఽస్మి। సాగరస్యాస్య లఙ్ఘనే॥

(3) 6-4-3 అస్మిన్ముహూర్తేసుగ్రీవ । ప్రయాణమభిరోచయే । యుక్తోముహూర్తోవిజయః । ప్రాప్తోమధ్యం దివాకరః ॥

(4) 6-4-6 ఉత్తరాఫల్గునీహ్యద్య శ్వస్తుహస్తేనయోక్ష్యతే । అభిప్రయామసుగ్రీవ సర్వానీకసమావృతాః॥

(5) 6-4-70 సాస్మయాతిదివారాత్రం । మహతీహరివాహినీ । హృష్టాప్రముదితాసేనా । సుగ్రీవేణాభిరక్షితా । వానరాస్త్వరితంయాన్తి । సర్వేయుద్ధాభినందినః । ప్రమోక్షయిషవస్సీతాం ముహూర్తంక్వాపినాసత॥

యారాత్రియంతయును పాడ్యమిసాయంతనము నడచెననుట.[1] అనంతరము కాంతి హీనుఁడై యినుండ స్తమింప లక్ష్మణునిచే నాశ్వాసితుఁడై రాముఁడు సంధ్యనుపా సించె. అనంతరము విభీషణశరణాగతియు శ్రీరాముని దర్భాస్తరణ శయనమును పూర్వరాత్రిమున జరిగినకార్యములు. ఎటులనిన చతుర్దశ్యుదయమున వాయుసూతి లంకాదహనమొనర్చి మరలిచనన వెనుక రావణుఁడు సేయున దెద్దియుఁదోఁచక మిన్న కయుండె. మఱుదినము (పూర్ణిమ)నఁ బ్రహస్తాదిమంత్రిసత్తములను వృద్ధరాక్షసులను రావించి [2] యుద్ధమునందు విజయము మంత్రమూలమని పెద్దలు నుడివెదరు గాన రాముని గెలుచునుపాయం బాలోచింపుఁడని నుడువ నందఱొక్కుమ్మొగి నిటల తటఘటితాంజలులై యడిగినప్రశ్నమున కుత్తరంబీయక [3] దేవదానవగంధర్వ పిశాచ పతగోరగులు దేవర నెదిరింపఁజాలక యందందయడఁగి యుండ వానరాధములన నెంత యని నుడువుచు తమతమయాయుధముల వెలికిఁ దీయురక్కసుల నందఱ విభీషణుఁడు వారించి యాసీనులంజేసి [4] బహురత్నపూర్ణమును గజాశ్వయుతంబును నగులంక నెంతవఱకు రామబాణములు దగ్ధముగావింపవో యంతలోన మైథిలిని తిరిగి సమర్పింపుమని నుడువ నుత్తరం బీయకయ యంతిపురమున కేఁగె.[5] అనంతరదిన (పాడ్యమి)ముదయమున విభీషణుఁడగ్రజుగృహంబునకుంజని [6] వైదేహినిచటికిఁగొని వచ్చిన దాదిగ నశుభములు కానిపించుచున్నవి, కాన జనకజనంపుటయే గుణమని నుడువ నుత్తరంబీయక ననుజునంపి, సభామండపముఁజేరి, రాక్షసానీకముల రావించి యాలోచనసేయఁ గడఁగుతఱి కుంభకర్ణుఁ డదివఱకు నిద్రఁగూరియుండినవాఁడు గానయాదినమతఁడు మేల్కాంచినపిదప రప్పించి [7] కార్యగతులు దెలిసికొన నశక్యములు గాన మీమీయిష్టానుసారముగ నుడువుఁడని రావణుండడుగ మోహితుండైన

(1) 6-5-22 దినక్షయాన్మందరుచి । ర్భాస్కరోస్తముపాగమత్ ।ఆశ్వాసితో లక్ష్మణేన। రామ స్సంధ్యాముపాసత॥

(2) 6-6-5 మంత్రమూలం హివిజయం । ప్రాహురార్యామనీషిణః । తస్మాద్వై రోచయే మంత్రం రామంప్రతిమహాబలాః॥

(3) 6-8-2 దేవదానవగంధర్వా । పిశాచపతగోరగాః । నత్వాంధర్షయితుంశక్తాః । కింపున ర్వానరా రణే॥

(4) 6-9-18 యావన్నసగజాంసాశ్వాం । బహురత్నసమాకులాం । పురీందారయతేబాణై । ర్దీయతామస్యమైథిలీ॥

(5) 6-10-1 తతఃప్రత్యుషసిప్రాప్తే। ప్రాప్తధర్మార్థనిశ్చయః । రాక్షసాధిపతేర్వేశ్మ। భీమక ర్మా విభీషణః॥

(6) 6-10-14 యదాప్రభృతివైదేహీ। సంప్రాప్తేమాంపురీంతవ । తదాప్రభృతిదృశ్యంతే। నిమి త్తాన్యశుభానిచ॥

(7) 6-12-22 దుర్జ్ఞేయాః కార్యగతయో । బ్రూతయస్యయథామతి॥

రావణుని దుఃఖమును దెలిసి కోపమున [1] నీచేతఁగావింపఁబడిన యచింతితకార్యమునకు రాముఁడు నీయదృష్టమున నినుఁజంపకనున్నాఁడని పలువిధముల నిష్ఠురోక్తుల నుడివియు రాజాజ్ఞానుసారముగ శత్రువినాశనము దాన యొనర్తునని చెప్పె. అంత నీవచనములన్నియు విభీషణుఁడువిని [2] పర్వతకూట మాత్రప్రమాణ దేహులగు వానరులు లంకలోనఁబరుగిడుటకు ముందుగ, రాముని బాణములు రక్కసులతలలఁద్రుంచుటకుముందుగను మైథిలినిచ్చి వేయుమని హితవాక్యములఁగొన్నిటిని నుడువనంతయువిని [3] తమ్ముని ధిక్కరించి(నిందించి)కులపాంసనుఁడవుపొమ్మనియు, [4] నెల్లపుడుకలసిమెలసియుండివ్యసనసమయమున వధోద్యుక్తులగు జ్ఞాతులుభయావహులను ననేకదురుక్తుల రావణుఁడు నుడువ విభీషణుఁడాలించి '[5] ననువిడిచి సుఖమునొందుము, నీకుమంగళముఁగుఁ గాక పోఁగల'ననినుడివి [6] లక్ష్మణయుతుఁడగు రామునికడకు ముహూర్తమాత్రము (రెండుగడియలలో)న నేఁగి [7] రావణునిచేఁ బరుషోక్తుల నుడువఁబడియు దానునివలె నవమానింపఁబడియు దారపుత్రాదుల నెల్లరవిడనాడి శ్రీరాముని శరణమొందిన విభీషణుఁ డిటకేతెంచె ననియు, సర్వజనశరణ్యుండగు శ్రీరామునకు శీఘ్రముగ నెఱిఁగింపుఁడనియు వేఁడుట పాడ్యమిసాయంతనము వానరబలయుతుఁడై రాముఁడు సముద్రతీరమును జేరినక్షణమున జరగెను. [8] జన్మప్రభృతి పరదారపరద్రవ్యాపహారముల నెడుపాపముల కాకరుఁడగు రావణునియనుజుఁడైనందున,నకా

---

(1) 6-12-34 త్వయేదమహదారబ్ధం। కార్యమప్రతిచిన్తితమ్। దిష్ట్యాత్వాంనావధీద్రామో। విషమిశ్రమివామిషమ్। అహముత్సాదయిష్యామి। శత్రూంస్తవవిశాంపతే। యదిశక్రవివస్వంతౌ। యదిపావకమారుతౌ॥

(2) 6-14-3 యావన్నలంకాం సమభిద్రవంతి। వలీముఖాఃపర్వతకూటమాత్రాః। దంష్ట్రాయుధాశ్చైవనఖాయుధాశ్చ। ప్రదీయతాం దాశరథాయమైథిలీ॥

(3) 6-16-15 అస్మిన్ముహూర్తేనభవేః త్వాంతు ధిక్కులపాంసనమ్॥

(4) 6-15-5 నిత్యమన్యోన్యసంహృష్టా। వ్యసనేష్వాతతాయినః। ప్రచ్ఛన్నహృదయాఘోరా। జ్ఞాతయస్తుభయావహాః॥

(5) 6-16-25 ఆత్మానంసర్వథారక్ష। పురీంచేమాంసరాక్షసామ్। స్వస్తితేస్తుగమిష్యామి। సుఖీభవమయావినా॥

(6) 6-17-1 ఇత్యుక్త్వాపరుషంవాక్యం। రావణంరావణానుజః। ఆజగామముహూర్తేన। యత్రరామస్సలక్ష్మణః॥

(7) 6-17-14 సోహంపరుషితస్తేన। దాసవచ్చావమానితః। త్యక్త్వాపుత్రాంశ్చదారాంశ్చ। రాఘవంశరణంగతః। సర్వలోకశరణ్యాయ। రాఘవాయమహాత్మనే। నివేదయతమాంక్షిప్రం। విభీషణ ముపస్థితమ్॥

(8) 6-17-44 బద్ధవైరాచ్చపాపాచ్చ। రాక్షసేంద్రాద్విభీషణః। అదేశకాలేసంప్రాప్తస్సర్వథాశంక్యతామయమ్॥

లమందు, నదేశమందు నీతఁడిట కేతెంచుట చూడ నన్నివిధముల సందేహము కలుగుచున్నదియని జాంబవంతుఁడునుడివె. అంత నంజనీసూనుం డవ్వాక్యములవిని [1] రావణునియందు దుర్మార్గతయు, తమ (రాముని) యందు శూరత్వము నెంచి విభీషణుఁడిట కేతెంచుటకుఁ దగిన దేశమును కాలమును నియ్యదియె యనుచు, తమ యుద్ధయాత్రోద్యోగమును, రావణునియం దసత్యవృత్తియు, వాలివధమును సుగ్రీవరాజ్యాభిషేకమును విని రాజ్యము కావలయునను నపేక్షచే బుద్ధిపూర్వకముగ నతఁడిట కేతెంచెనని నుడువ వానరులందఱు సమ్మతింపకున్నను [3]మిత్రభావమున నేతెంచిన వానిని విడనాడుటఁ దగదనియు దోషమున్నయెడ నతని దేయగును, సత్పురుషులకియ్యది నింద్యకార్యముగాన [4]విభీషణుఁడే కానిమ్ము, రావణుఁడే కానిమ్ము నావలన నభయము నీయంబడియె, కాన నాయన నిటఁగొనిరమ్మని శ్రీరాముఁడు సుగ్రీవునకు నుడివెను. అంత నతనిఁదోడ్కొనివచ్చి రామసమీపమున విడుచుటయు నతనిశరణాగతియు, లంకలోని రాక్షసబలముల వివరము నతఁడు తెలుపుటయు మున్నగు కార్యములు పూర్వరాత్రమున జరుగ [5]విభీషణుండు శ్రీరామునితో సముద్రమును శరణము నొందుమని నుడువ నాక్షణమె సముద్రతీరమున దర్భాస్తరణమున శయనించె. [6] ఆరాత్రి మొదలు మూఁడురాత్రు (పాడ్యమిరాత్రి మొదలు తృతీయరాత్ర్యంతము) లప్రమత్తుఁడై యుండినను సముద్రుఁ డప్రసన్నుఁడై యుండ చవితిదిన ముదయమున రాముఁడు కినలి కనులెఱ్ఱఁజేయుచు [7]విషసమానతీక్ష్ణములగు శరములఁ జాపము నిటఁగొనిరమ్ము సాగరమును శోషింపఁజేయ వానరులు పాదచారులై పోవుదురని లక్ష్మణునికిం జెప్ప నతండటుసేయ శరమును చాపమున సంధించినంతనే, మహా

---

(1) 6-17-56 దౌరాత్మ్యంరావణేదృష్ట్వా । విక్రమంచతథాత్వయి । యుక్తమాగమనంతస్య సదృశం తస్య బుద్ధితః॥

(2) 6-17-64 ఉద్యోగంతవసంప్రేక్ష్య । మిథ్యావృత్తంచరావణమ్ । వాలినశ్చవధంశ్రుత్వా । సుగ్రీవంచాభిషేచితమ్ । రాజ్యంప్రార్థయమానశ్చ । బుద్ధిపూర్వమిహాగతః॥

(3) 6-18-3 మిత్రభావేనసంప్రాప్తం । నత్యజేయంకథంచన । దోషోయద్యపితస్యస్యా । త్సతామేతదగర్హితమ్॥

(4) 6-18-34 ఆనయైనంహరిశ్రేష్ఠ । దత్తమస్యాభయంమయా । విభీషణోవాసుగ్రీవయదివా రావణస్స్వయమ్ ॥

(5) 6-19-31 సముద్రంరాఘవోరాజా । శరణంగంతుమర్హతి । ఖానితస్సగరేణాయ మప్రమేయోమహోదధిః॥

(6) 6-21-10 తస్యరామస్యసుప్తస్య।కుశాస్తీర్ణమహీతలే।నియమాదప్రమత్తస్య।నిశాస్తిస్రోతిచక్రముః॥

(7) 6-21-22 చాపమానయసౌమిత్రే । శరాంశ్చాశీవిషోపమాన్ । సాగరంశోషయిష్యామి । పద్భ్యాంయాంతుప్లవంగమాః॥

సముద్రాసహితుఁడగు సముద్రుఁడు గడగడవడఁకుచు సుడిఁబడి యుల్లోలకల్లోలుఁడై దరిందాఁటి చనియు, నెట్టన సింధుగంగాప్రభృతినదనదీనికరసేవితుండగుచుఁ జనుదెంచి నమస్కరించి నలునిచే సేతుబంధమొనర్చు నుపాయంబు వలికి వరములఁ బడసి నిజేచ్ఛంజన నపుడ సన్నాహంబొనర్చి [1] (1 దినము) యాపగలంతయుఁ జతుర్దశయోజనములమేర సేతువునుగట్టి యారాత్రి సుఖముగ నిద్రంగూరిరి. అంత [2] (2 దినము) నైదవదిన (పంచమి) ముదయానంతరము సేతుబంధముగావింప సమకట్టి యాపగలంతయు నిరువదియోజనములును [3] (3 దినము) నామఱుదినము (షష్ఠి) పగలంతయు నిరువదియొకయోజనములును [4] (4 దినము) నావలిదినము (సప్తమి) పగలంతయు నిరువదిరెండు యోజనములును [5] (5 దినము) నాకడపటిదినము (అష్టమి) దినమంతయు నిరువదిమూఁడుయోజనములును బంధింప నైదుదినముల నూఱుయోజనముల మేర ముగిసెను. ఇటు లతిమానుషప్రభావుఁడగు శ్రీరాముఁడు సేతుబంధము గావించి యా సాయంతన సమయమున సువేలాచలప్రాంతమున సేనల నిలిపియుండ సిద్ధచారణ గంధర్వులు ఋషులతో నేతెంచి శుభజలముల నభిషేకంబొనర్చి [6] చతుస్సముద్ర ముద్రితమగు మేదిని నాచంద్రార్కము పాలింతువు గాక యని యాశీర్వదించి తమతమ నెలవులకుఁ జనినయనంతరమున సేనల గరుడవ్యూహ ప్రకారముగ నిలిపియుండుతఱి శుకసారణు లనునిరువురురక్కసులు మ్రుచ్చులపగిది రావిభీషణుం డెఱిఁగింప వానరులు వారలం దెగటార్పఁ జూచునెడ నటులుగావింపనీయక తమ సన్నిధానమునకుఁ దోడితెండని రాముఁడానతీయ నెదుట వారల నిలిపిరి. [7] వారలతో నెల్లి (నవమి) పొద్దువొడమిన వెనుక లంకను ముట్టడింతుమనియు పాకశాసనుఁడు రాకాసులపై దంభోళినేయుపగిది వాఁడిములుకుల నేయఁ గలము

---

(1) 6-22-66 కృతానిప్రథమేనాహ్నా । యోజనానిచతుర్దశ॥

(2) 6-22-67 ప్రహృష్టైర్గజసంకాశై । స్త్వరమాణైః ప్లవంగమైః । ద్వితీయేన తథాచాహ్నా యోజనానితు వింశతిః ॥

(3) 6-22-68 అహ్నాతృతీయేనతథా । యోజనానికృతానితు । త్వరమాణైర్మహాకాయై । రేకవింశతిరేవచ ॥

(4) 6-22-69 చతుర్థేనతథాచాహ్నా । ద్వావింశతిరథాపిచ । యోజనానిమహాకాయైః । కృతాని త్వరితైస్తుతైః॥

(5) 6-22-70 పంచమేనతథాచాహ్నా । ప్లవగైః క్షిప్రకారిభిః । యోజనానిత్రయోవింశ । త్సువేలమధికృత్యవై ॥

(6) 6-23-88 జయస్వశత్రూన్ నరదేవమేదినీం । ససాగరాంపాలయశాశ్వతీస్సమాః । ఇతీవరామన్నరదేవసత్కృతం। శుభైర్వచోభి ర్వివిధైరపూజయన్ ॥

(7) 6-25-24 శ్వఃకాల్యే నగరీం లంకాం। సప్రాకారాం సతోరణామ్। రాక్షసంచబలంపశ్య । శరైర్విధ్వంసితంమయా । క్రోధంభీమమహంమోక్ష్యే । సస్సైన్యేత్వయిరావణ । శ్వఃకాల్యేవజ్రవాన్వజ్రం । దానవేష్వివవాసవః॥

గాన బలమును జూడుమని రావణునకుఁ జెప్పిపంప వారలాక్షణమె చని యుదంతం బు రక్కసులచేని కెఱిఁగించిరి. [1] అనంతర మిచట వానరులు పర్వతారోహణముఁ జేయుదమనియు నీరేయి నిచటఁ గడపి యారక్కసిపక్కనము నావరింతమనియు నుడువుచుఁ గిచకిచలాడు [2] తఱి నినుండపరదిశ నలంకరించె. అంత సంధ్యారాగ రంజితమగు నాసమయమును నిండు వెన్నెలలఁ దులదూఁగెడు కాంతి గలదాయె. అనఁగ పూర్ణిమయని భ్రమనొందవలదు. ఫల్గునీ నక్షత్ర యుతమగు పూర్ణిమ విజయము హూర్తమున బయలువెడలిన యెనిమిదవదినమునకుఁ బూర్ణిమ యనుటెటులు సంభ వించును. అంత వనచర బలయుతుఁడగు సుగ్రీవునితోడ శ్రీరాముఁడు పర్వతారోహణ ము చేయునపుడు [3] గోపుర శృంగస్థుఁడగు రావణునిఁగాంచి సుగ్రీవుఁడధికరోషమున మీఁదికి దుమికి కిరీటమును నేలంగూల్చి యశ్రమమున రామపార్శ్వముం జేరె. [4] అంత నారాత్రి యంతయు కదనోన్ముఖులై వానరులు నిద్రగూరిరి. [5] మఱుదిన (నవమి) ముదయానంతరము సేనలతోఁ బర్వతావరోహణం బొనర్చి లంకనుముట్టడిం చి ద్వారసంరోధన మొనర్చి [6] రాజధర్మమునుదలఁచి యంగదుని దౌత్యమునఁ బంప నతఁడు చని రాక్షసరాజున కెఱుకఁ జేసి విఫలమనోరథుఁడై తిరిగి వచ్చెడుసమయము తృతీయయామం బగుటయు నపుడు ద్వంద్వయుద్ధ మారంభమాయెను. తృతీయయా మానంతర మనుటకుఁ గతంబేమియని యడుగవచ్చును. [7] నిశినిశాచరులకు బల మధిక మగునుగాన రక్కసులు రవ్యస్తమయమున కెదురుచూచుచుండి రనుటం జేసి తృతీ

---

(1) 6-38-3 అధ్యారోహామహేసర్వే । వత్స్యామోత్రనిశామిమామ్ । లంకాంచాలోకయిష్యామో । నిలయంతస్యరక్షసః ॥

(2) 6-38-18 తతోస్తమగమత్సూర్య । స్సంధ్యయాప్రతిరంజితః । పూర్ణచంద్రప్రదీపాచ । క్షపాసమభివర్తత ॥

(3) 6-40-28 ఉత్పపాతతదాకాశం । జితకాశీజితక్లమః । రావణస్థితఏవాత్ర । హరిరాజేన వంచితః ॥ అథహరివరనాథః ప్రాప్యసంగ్రామకీర్తిం । నిశిచరపతిమాజౌయోజయిత్వాశ్రమేణ । గగన మతివిశాలం లంఘయిత్వార్కసూను । ర్హరివరగణమధ్యేరామపార్శ్వంజగామ ॥

(4) 6-39-1 తాంరాత్రిముషితాస్తత్ర । సువేలేహరిపుంగవాః । లంకాయాందదృశుర్వీరా । వనాన్యుపవనానిచ ॥

(5) 6-41-23 అవతీర్యచధర్మాత్మా । తస్మాచ్ఛైలాత్సరాఘవః । కాలజ్ఞోరాఘవఃకాలే । సంయుగా యాభ్యచోదయత్ ॥

(6) 6-41-59 విభీషణస్యానుమతే । రాజధర్మమనుస్మరన్ । అఙ్గదంవాలితనయం । సమా హూయేదమబ్రవీత్ । గచ్ఛసౌమ్యదశగ్రీవం । బ్రూహిమద్వచనాత్కపే ॥

(7) 6-43-46 విదార్యమాణాహరిపుఙ్గవైస్తదా । నిశాచరాశ్శోణితదిగ్ధగాత్రాః । పునస్సుయు ద్ధం తరసాసమాశ్రితా । దివాకరస్యాస్తమయాభికాంక్షిణః ॥

యయామమని నుడువవలసివచ్చె. [1] అంత నినుండ స్తగిరిం జేరుటయు హరిరాక్షస
సంకులమగు యుద్ధమధికమై యారేయి యుభయకులప్రాణాపహారిణియై తనరె.
అనంతరము నాగపాశములచే రామలక్ష్మణులు కట్టఁబడుటయు గరుడాగమనమును
దన్మోచనమును నిశీథసమయమున జరగె. [2] ఆపద్విమోచనానంతరము నిశీథమున
వానరులనాదము లతిధీరములుగ నుండెనని వర్ణనఁజేయ నావిధమున జెప్పఁ జనుఁగ
ద! లోకమునలోఁ గష్టసమయమున హీననాదమును సుఖసమయమున ధీరనాదము
ను గలుగుననుట నెల్లరకుఁ దెలిసినవిషయమే! అనంతరము ధూమ్రాక్షవజ్రదం
ష్ట్రుల యుద్ధసమయమున పెంజీఁకటిని రూపములఁగానక వానరులు వానరులను ర
క్కసులు రక్కసులను జంపిరనుచు, వీరల మరణచరితమునుగూడఁ దెలుప నానమ
యముననే నీల్గిరని నుడువఁదగును. అనంతర మకంపనుని పోరాటమున [3] పరాగ
మరుణవర్ణముగ నుండెననియు వనచరులును రక్కసులును రూపములఁ బరస్పరము
తెలిసికొన జాలక సంకులముగఁ బోరుసలుపుచుండ [4] రక్తప్రవాహమున నాధూళి
యంతయుఁ బోయినపిదప శరీరశవసంకీర్ణమై వసుంధరకనఁబడుటయు, నకంపనునిమర
ణమును నుడివినకారణమున, నిశీథమున ధూమ్రాక్షవజ్రదంష్ట్రుల మరణానంతర
మకంపనుని యుద్ధారంభము నరుణోదయ సమయమున నాతనిమరణమును జరిగె
నని చెప్పఁదగును. అంత నవమిగతించె. ఫాల్గున బహుళదశమి ప్రొద్దువొడమినవెను
క నీయుదంతంబు రక్కసులు రాజున కెఱింగించుటయు నతఁడు సభామండపముఁ
జేరి యుద్ధవిశారదుఁడగు ప్రహస్తునిఁ జూచి [5] నేనుగాని కుంభకర్ణుఁడుగాని సేనాపతి
యగు నీవుగాని యింద్రజిత్తుగాని నికుంభుఁడుగాని యీభారమంతయు వహింప
నాపత్కాలమున నిస్సంశయముగ జయము నొందఁగలము గాన నీవు సంగర
మున కొడిగట్టవలయునని చెప్ప నతఁడు వల్లెయని యపుడ చతురంగబలముల
నెంటనిడుకొని యేతెంచి యుద్ధమొనర్చి ప్రాతఃకాలమున యమపురికరిగె. అంత

(1) 6-44-1 యుధ్యతామేవ తేషాంతు తదావానరరక్షసామ్ । రవిరస్తంగతోరాత్రిః ప్రవృ
త్తాప్రాణహారిణీ। అన్యోన్యంబద్ధవైరాణాం । ఘోరాణాంజయమిచ్ఛతాం । సంప్రవృత్తంనిశాయు
ద్ధం । తదావానరరక్షసామ్॥

(2) 6-50-65 తతస్తుభీమస్తుములోనినాదో । బభూవశాఖామృగయూథపానామ్ క్షయేనిదా
ఘస్యయథాఘనానాం । నాదస్సుధీరోనదతాంనిశీథే॥

(3) 6-55-18 రజశ్చారుణవర్ణాభం । సుభీమమభవద్భృశమ్ । ఉద్ధూతంహరిరక్షోభి । స్సంరు
రోధదిశోదశ । సంవృతానిచభూతాని । దదృశుర్నరణాజిరే । ఆయుధంస్యందనంవాపి । దదృశేతే
న రేణునా॥

(4) 6-55-24 తతస్తురుధిరౌఘేణ। సిక్తంవ్యపగతంరజః। శరీరశవసంకీర్ణా। బభూవచవసుంధరా॥

(5) 6-57-6 అహంవా కుంభకర్ణోవా । త్వంవాసేనాపతిర్మమ । ఇంద్రజిద్వానికుంభోవా ।
వహేయుర్భారమీదృశమ్ ॥

నీయుదంతంబు తక్కంగల రక్కసులు తేనికిఁ దెలుపఁగ నతిఖిన్నుఁడై క్రోధము రెట్టింప [1] స్వయముగ సేనలఁగూడిరా [2] దురమున రాముఁడు కిరీటభంగముఁ గావింప లజ్జితుఁడై యటనిలువక గృహమునకరిగి మంత్రులరావించి యతిఖేదమున [3] మహేంద్రసముఁడగు నేనొకమానిసిచే జయింపఁబడితినని పలికి భయస్వాంతుఁడగుచు సోదరునిఁ గుంభకర్ణుని మేల్కొలుప నానతీయఁ బరిజనులటు సేయ నతఁడు సభ నలంకరించెను. ఇచటఁ గుంభకర్ణుని నిద్రనుగూర్చి విచారింపవలయును. [4] ఇతఁ డాఱు మాసములు నిద్రించుననియు నొకదినము (రాత్రిందివము) మేల్కాంచి యుండుననియు విభీషణుఁడు రామునకుఁజెప్పె. [5] ఈతని నిద్రాకార్యమున కిది తొమ్మిదవపగలు జరుగుచున్నది యని రావణుఁడు రక్కసులకుఁ జెప్పె. ఎటులనిన, ఫాల్గున బ 1 దినమున శ్రీరాముఁడు వానరసైన్యయుతుఁడై సముద్రతీరమున కేతెంచినదినము రావణుఁడాలోచనఁజేయు సమయమున నితఁడు మేల్కొని యుండినవాఁడు గనుక నగ్రజునకు హితములఁగొన్నిటి నుడివె. ఆదినముననే విభీషణుఁడు హితమును జెప్పుటయు రావణుఁడు వానిని జెవినిడక తమ్ముని నిందించిన తోడనే రాముని శరణుఁజొచ్చె. కాన నాదినము (పాడ్యమి) మొదలు మూఁడు దినములు దర్భాస్తరణ శయనము చవితిమొదలష్టమి సాయంకాలము వఱకు సేతుబంధము, నవమి యుద్ధారంభదినము, కుంభకర్ణుని మేల్కొలుపు దినము దశమిగాన, పదిదినములలోఁ బ్రథమదినమున నాలోచన నుడివెను గాన ద్వితీయదినమున నిద్రకుఁ జనిన కారణమున నీదినము తొమ్మిదవ పగలని స్పష్టపడుచున్నది. ఇఁక నితని యుద్ధవిషయమును వివరింపవలయు. ఆతండటు మేల్కొలుపఁ బడి రావణు సదనమునకుఁ జని యొకకొంత వాదంబుఁ గడపి వెలికిఁ జని [6] ముహూర్త (రెండుగడియలు) కాలము రణమొనర్చి యందఱఁ దపింపఁ జేసి శ్రీరామునిచేఁ జిచ్చునఁ గాల్పఁబడిన చెట్టువలె నీల్గె. అనంతరము, త్రిశిరో దేవాంతక నరాంతక అతికా యాదులగు కుమారుల వధ

(1) 6-59-5 సోహంరిపువినాశాయ । విజయాయావిచారయన్ । స్వయమేవ గమిష్యామి । రణశీర్షం తదద్భుతమ్ ॥

(2) 6-59-144 సఏవముక్తోహతదర్పహర్షో । నికృత్తచాపశ్చ హతాశ్వసూతః । శరార్దితః కృత్త కిరీటకూటో। వివేశలంకాం సహసాసరాజా ॥

(3) 6-60-5 సర్వంతత్ఖలుమేమోఘం । యత్తప్తంపరమంతపః । యస్సమానోమహేంద్రేణ । మానుషేణాస్మినిర్జితః ॥

(4) 6-61-28 శయితాహ్యేషషణ్మాసా । నేకాహంజాగరిష్యతి ॥

(5) 6-60-17 మంత్రయిత్వాప్రసుప్తోయ । మితస్తునవమేహని ॥

(6) 6-67-3 ప్రతపిత్వాముహూర్తంతు । ప్రశాంతో రామతేజసా । కాయేనార్ధ ప్రవిష్టేన । సముద్రం భీమదర్శనమ్ ॥

యంతయుఁ బగలిరువదియైదు గడియలకు ముందుగనే చేయఁబడెను. [1] పిదప సాయంకాలపర్యంతము మేఘనాదుఁడు (ఇంద్రజిత్తు) దురమొనర్చి డెబ్బదియైదుకోట్ల వానరులఁ బగటి యైదవ శేషకాలమునఁ (6 గడియలలో)బరిమార్చి రామలక్ష్మణుల బ్రహ్మాస్త్రమునఁ గట్టువఱిచి రాత్రిలంకకుఁజనెను. అనఁగఁ బగలు ముప్పదిగడియల కాలమున ప్రాతస్సంగవ మధ్యాహ్న పరాహ్ణ, సాయాహ్నములని పేర్కొనఁబడు నైదుకాలములలోనైదవభాగమగు సాయాహ్నసమయమున యుద్ధముఁజేసి జయము నొందిచనెనుగాన తత్పూర్వ మిరువదినాల్గుగడియలలో ప్రాతఃకాలమునఁ బ్రహస్త వధయు ననంతరము రావణకిరీట భంగ కుంభకర్ణ మరణములును జరుగ, సంగవ కాలాత్పరము సాయాహ్నకాలాత్పూర్వము పండ్రెండు గడియలలోనఁ గుమారుల వధయుని స్ఫురించుచున్నది. [2] అస్త్రమయానంతరము హనుమద్విభీషణు లిరువురు నుల్కా (కాగడా) హస్తులై రణరంగ మంతయు వెదకి జాంబవద్వచనమున నోషధి పర్వతము దెచ్చెడు సమయమున నడ్డుపాటొనర్చిన దేవతల నదలించి యతిత్వరతో వాయుసుతుఁడు దెచ్చి సకలవానరులు బ్రతికిన వెనుక నచ్చోటనే వైచివచ్చి రామ పార్శ్వస్థితుఁ డాయెను. ఇదియంతయుఁ బూర్వరాత్రమున జరగినకార్యమని నిశ్చయము చేయఁదగు. అంతదూరముపోయి పర్వతమును దెచ్చి వనచరులఁ బునర్జీవితులఁ జేసి మరలి యథాస్థానమున నగ్గిరినుండి వచ్చుట యను నీ మహత్కార్య మింతస్వల్ప కాలమునసై యుండునా యను సందేహము కలుగకమానదు. సూక్ష్మదృష్టిని విచారించినయెడ నొక లౌకికదృష్టాంతమున నీసందియముడఁగు. దానినీక్రిందవివరించెద..

విజయనగరమను పత్తనమున నొకజననిగర్భమున నవమాసములుండి పిదప భూపతితుఁడై దినక్రమమున వృద్ధినొంది తనవయఃకాలమున, వారణాసి (కాశి) ప్రయాగ (అలహాబాదు) లవపురము (లాహోరు) కాళీఘట్టము (కలకత్తా) మొదలగు మహాపట్టణముల నుత్సవసమయమందు భూమిపైని దాఁ బరుండి, తనపై పెద్ద పెద్దఱాలను వేయించుకొని వాని నితరులచే బ్రద్దలుగఁ గొట్టించుటయు, నినుపగొలుసులఁ ద్రెంపివేయుటయు తనపై నొకసజీవమగు నేనుఁగును నడపించుటయు, పండ్రెండుజనములతో నిండియుండు మనదేశపుబండి (రెండుయెడ్లనుకట్టుబండి) ని పైనుంచి యీడ్పించుకొనుటయు, నిరువది గుఱ్ఱములబలముగల యొక వైద్యుతయాంత్రికశకటము నిండుపరుగున వచ్చెడు సమయమున ప్రాణభయమని జంకక నొకభుజమున డీకొని యాబండిని నాఁపుటయు మొదలగు ననేకాతి మానుష

(1) 6-74-12 సప్తషష్టిర్హతాః కోట్యో । వానరాణాంతరస్వినాం । అహ్నః పంచమశేషేణ । వల్లభేనస్వయంభువః ॥

(2) 6-74-7 తావుభౌయుగపద్వీరౌ । హనుమద్రాక్షసోత్తమౌ । ఉల్కాహస్తౌతదారాత్రౌ। రణభూమౌవిచేరతుః ॥

కృత్యముల నొనర్చు కోడి రామమూర్తి నాయుఁడుగారిని దృష్టాంతముగ గ్రహించిన నాంజనేయు నధిక్షేపించు నవనాగరికుల సందియము లడఁగిపోవును.

సామాన్య నరునియం దిట్టియతిశయమును మనము కనులారఁ జూచుచుండ నవతారము లని నుడువఁ బడు వారల విషయమున సందియ మొందుట చాల వెఱ్ఱితనము. ఇఁక నాకు సందేహనివృత్తి యయినది గాన ముందంజ వేయుదును. మనసుకంటె నతివేగవంతుండని నతనిని నచ్చటచ్చట వర్ణించియుండుటచే నిశ్చయముగ నిక్కార్య మాయనవలన జరిగినదనుటయె నిశ్చయము. ఇంతియకాక [1]లక్ష్మణ పతనసమయమున కాలవిలంబమున దోషమును గష్టమును సంభవించునని యెంచి వాయుసూనుఁ డతివేగమునఁ జని పర్వతమును దెచ్చెననియుఁ గలదు. [1]ఆతఁడు సప్తాశ్వమార్గగామియై మార్తాండ తేజఃతుల్యమగు నాశిఖరమును దెచ్చుతఱి సూర్యప్రకాశమున రెండవసూర్యునివలె ప్రకాశించె ననుచోటను [2]నాయోషధ పరిమళమున నిద్రింగూరిన జనులు మేల్కాంచినటులు తెలుపనొందిరనుచోటను నర్థవిషయమును చింతించి సూర్యోదయానంతర మోషధిపర్వతానయన మని చెప్పం జనదు. కుంభనికుంభులయుద్ధము రాత్రియందని వర్ణింపఁబడినందున నామఱుదినము (ఏకాదశి) అని యనుకొంటిమా మూఁడహోరాత్రములు యుద్ధమొనర్చి త్రయోదశ్యపరరాత్రమున వధింపఁబడిన నింద్రజిద్విషయము విరోధముగనుండును. కుంభనికుంభుల యుద్ధమునకుఁ బూర్వమే యోషధి పర్వతానయనము గాన దశమిరాత్రియందే పర్వతమును దెచ్చి వానరుల నందఱిని వెదకి పునర్జీవితులుగఁ జేయుట పూర్వరాత్రకృత్యము. ప్రతిభాస్కర శబ్దమువలనఁ గలిగిన సూర్యోదయ మనుసందేహము, పర్వతమును నాంజనేయులును నెఱుపుపసుపు గలసినవర్ణముగనుండుటచే నుపమావాచకముగ నెంచిన సమ్మతముగ నుండు. రాత్రి నిద్రగూరిన జనులుదయమున మేల్కాంచినట్లనుట యోషధిప్రభావసూచకముగ గ్రహింపవలయు. [3] అస్తమయానంతర ముల్కాహస్తులగు వానరులు లంకాభిముఖులరై చని వెదకిరనుట దశమి సాయాహ్నమున నింద్రజిద్యుద్ధము వానరనాశనమును నస్తమయానంతరము వానరుల వెదకుటయు నంత జాంబవద్వాక్యమున నోషధి పర్వతముఁ

(1) 6-102-28 కాలాత్యయేనదోషస్స్యా । ద్వైక్లబ్యంచమహద్భవేత్ । ఇతి సంచింత్యహనుమాన్ । క్షిప్రంగత్వామహాబలః ॥

(1) 6-74-70 సభాస్కరాధ్వానమనుప్రపన్న । స్తంభాస్కరాభంశిఖరంప్రగృహ్య । బభౌతదా భాస్కరసన్నికాశో । రవేస్సమీపేప్రతిభాస్కరాభః ॥

(2) 6-74-75 సర్వేవిశల్యావిరుజఃక్షణేన । హరిప్రవీరా నిహతాశ్చ యేస్యుః । గంధేనతాసాం ప్రవరౌషధీనాం । సుప్తానిశాంతేష్వివసంప్రబుద్ధాః ॥

(3) 6-75-4 తతో స్తంగత ఆదిత్యే । రౌద్రేతస్మిన్నిశాముఖే । లంకామభిముఖాస్సోల్కాః । జగ్ముస్తే ప్లవగర్షభాః ॥

దెచ్చి వానరుల జీవింపఁ జేసి మరల నచట నుంచుటయు ననునవి పూర్వరాత్రి కృత్యములుగ స్థిరపఱుపఁబడినవి. నిశాముఖే అనుశబ్దమున నాంజనేయుని వేగాతిశయసూచనయుం గూడఁ గలదు. [1] సంగరమున కుంభకర్ణుఁడీల్గె; కుమారులు హతులైరి గాన పుత్రభ్రాతృవధాదులఁ గుందెడు రావణుఁడు భయస్వాంతుండై యుద్ధమునకు రా శంకించును గాన లంకనుండి రాక్షసనిర్గమనమునకు లఘుశరీరులు మహాబలులునగు వానరులందఱుల్కాహస్తులై సదనములనుండి వెడలఁగొట్టుఁడని సుగ్రీవుం డంజనీసుతున కాజ్ఞాపింప నపుడ లంకాదహనము గావించిరి. అనంతరము కుంభనికుంభ యూపాక్ష శోణితాక్ష ప్రజంఘాదులు వెలికిరాఁ, బోరాట మంకురించె. [2] ఆసమయమున చంద్రకాంతియు నక్షత్రములశోభయు, వీరలు ధరించిన యాభరణముల ప్రభయు, ప్రాసాదాదుల రుచియుం గలసి హరిరాక్షస సైన్యముల విశేషముగఁ బ్రకాశింపఁ జేసె ననుటవలన నాదినము కృష్ణపక్ష దశమిగాన రాత్రి యిరువది గడియలకుఁ జంద్రోదయ మైనందున మధ్యరాత్రమున యుద్ధారంభము నపరరాత్రమున వీరల వధయు జరిగినదని మనచదువరులే దృఢముగ జెప్పఁగలరు. [3] అనంతర మేకాదశి యుదయమున నంబరగతుఁడగు నింద్రజిత్తు చక్షుర్గోచరుఁడు గాక యే శ్రీరామ లక్ష్మణులను వానరసైన్యముల నంపతంపరల చే నొంప, [4] లక్ష్మణుఁడు కోపసంరక్తలోచనుఁడగుచు సర్వరాక్షస నిర్మూలనముం జేయు బ్రహ్మాస్త్రమును ప్రయోగించెదనని జ్యేష్ఠునకుం జెప్ప [5] నొకరక్కసునిఁ గూర్చి యందఱ సమసింపం జేయుట యశాస్త్రీయమనియు, యుద్ధముచేయనివానిని దాఁగినవానిని, శరణాగతుఁడైనవానిని, పాఱిపోయినవానిని, జంపంజనదనియు, నతితీక్ష్ణములగు బాణముల నాతని నొంప యత్నింతమనియు, నంతరితరథుఁడును మాయకుఁడు నగు నీతని వానరులు చూచిన విడువఁజాలరనియుఁ జెప్పి తద్యత్నము వీరలుచేయుతఱి నాతండు (ఇంద్రజిత్తు) లంకాప్రవేశ మొనర్చి రక్కసుల నాశ

(1) 6-75-2 యతోహతఃకుంభకర్ణః। కుమారాశ్చనిషూదితాః। నేదానీముపనిర్హారం। రావణో దాతుమర్హతి ॥ 3 యేయేమహాబలాస్సంతి। లఘవశ్చప్లవంగమాః। లంకామభ్యుత్పతన్త్వాశు। గృహీత్వోల్కాఃప్లవగర్షభాః ॥

(2) 6-75-57 చంద్రాభాభూషణాభాచ। గృహాణాంజ్వలతాంచభా। హరిరాక్షససైన్యాని। భ్రాజయామాససర్వతః ॥

(3) 6-80-22 సతువైహాయసంప్రాప్య। సరథోరామలక్ష్మణౌ। అచక్షుర్విషయేతిష్ఠ। న్వివ్యాధనిశితైశ్శరైః ॥

(4) 6-80-37 లక్ష్మణస్తుసుసంక్రుద్ధో। భ్రాతరంవాక్యమబ్రవీత్। బ్రాహ్మమస్త్రం ప్రయోక్ష్యామి। వధార్థంసర్వరక్షసామ్ ॥

(5) 6-8-39 నైకస్యహేతోరక్షాంసి। పృథివ్యాంహంతుమర్హసి। అయుధ్యమానంప్రచ్ఛన్నం। ప్రాంజలింశరణాగతం। పలాయంతంప్రమత్తంవా। నత్వంహంతుమిహార్హసి। అస్యైవతువధేయత్నం। కరిష్యావోమహాబల ॥

నముంగూర్చి చింతనొంది రోషారుణిత నయనుండగుచుఁ బశ్చిమద్వారమున బలయుతుఁడై బయలు వెడలి హనుమత్ప్రముఖ వానరులందఱు గనుచుండ మాయాసీతవధం జేసి నికుంభిలాప్రవిష్టుఁడై హవనక్రియం జరపుచుండె. ఇచట సీతావధమునుగాంచిన వానరులు విషణ్ణవదనులై రామునకుం దెలుప నిర్విణ్ణుఁడయి యెట్టకేలకుఁ దేఱిచూచు నంతనె విభీషణుఁడే తెంచి మేఘనాదు (ఇంద్రజిత్తు) ని మాయాకృత్య మియ్యదియనియు నాతండిపుడు నికుంభిలాప్రవిష్టుఁడై హోమంబుఁ జేయుచున్నవాఁడనియు నయ్యది నిర్విఘ్నముగ జరిగిన నతండేరికి నజయ్యుండనియుఁ దెలిపి లక్ష్మణునితోడఁగూడి తద్భంగమొనర్పఁ జని విఘ్నంబుఁ గావించియు నది మొదలు మూఁడహోరాత్రములు ఘోరయుద్ధము జరుగ నతండీల్గె. [1] మూఁడుదినములనుటకు యుద్ధమొనర్చుచున్న వారలకు గొప్పకాలము జరిగెనని యొక సర్గయందే రెండుమాఱు లుండుటవలన రెండరోజులనియు,[2] మూఁడవదినమున యుద్ధమునందన రథము నశింప ద్వితీయ రథానయనము కొఱకు లంకకుఁ జను వెడ దిశలన్నియు దట్టమగు చీఁకటిని బిక్కటిల్లి యుండెననుటచే మూఁడవదిన మర్ధరాత్రసమయమనియు గ్రహించి యనంతరము రావణాత్మజుఁడు హతుఁడై ధరణిపయిం బడెననుట నాయపరరాత్రమున మరణము నిశ్చయమనినుడువుటకు [3] వీరుఁడగు నింద్రజేత నెట్టన మూఁడహోరాత్రములకు వధింపఁబడెనను శ్రీరామోక్తి ననుసరించియు సందర్భవిరోధము లేకుండ గణింప నేకాదశ్యుదయము మొదలు త్రయోదశ్యంత మీాతని యుద్ధమనియు నాదినాంతమున నతని మరణమనియుఁగూడఁ జదువరులు తెలిసికొనఁ జాలుదురు. ఇంకొక యంశమును గూడఁ జర్చింతము. ఇంద్రజిన్మరణానంతరము రక్కసులు జేనికిం దెలుప నతం డనేకవిధములఁ బ్రలాపంబు లొనర్చి రాక్షసహరణమునకు నైదేహియె కారణమని మదినెంచి యద్దానిం దుంప యత్నింప సుపార్శ్వుం డితనిని వారించి ' [4] యిపుడు కృష్ణపక్ష చతుర్దశి ప్రారంభము. రేపమావాస్య గాన బలయుతుడవై విజయముకొఱకు బయలువెడలి రణరంగమున రాముని గెలిచి జనక

---

(1) 6-89-27 తయోరథ మహాన్ కాలో । వ్యత్యయాన్యుధ్యమానయోః । నచతౌయుద్ధవైముఖ్యం । శ్రమంవాప్యుపజగ్మతుః ॥

6-89-41 తయోరథ మహాన్ కాలో । వ్యత్యయాద్యుధ్యమానయోః । నచతౌయుద్ధవైముఖ్యం । శ్రమంవాప్యుపజగ్మతుః ॥

(2) 6-91-5 తమసాబహులే నేమా । స్సంసక్తాస్సర్వతోదిశః । నేహాభిజ్ఞాయతేస్వోవా । పరోవారాక్షసోత్తమాః । ధృష్టంభవన్తోయుధ్యన్తు । హరీణాంమోహనాయవై । అహంతురథమాస్థాయ । హ్యాగమిష్యామిసంయుగమ్ ॥

(3) 6-92-16 అహోరాత్రైస్త్రిభిర్వీరః కథంచిద్వినిపాతితః ॥

(4) 6-93-65 అభ్యుత్థానంత్వమద్యైవ । కృష్ణపక్షచతుర్దశీం । కృత్వానిర్యాహ్యమావాస్యాం । విజయాయబలైర్వృతః ॥

జ నొందు'మని నుడివె. కాన నింద్రజి న్మరణాంతర మవిలంబముగఁ గృష్ణపక్ష చతుర్దశి రాఁగఁ దత్పూర్వము త్రయోదశి యనియు, తదాదిగ విలోమముగ మూఁడుదినములు గణుతిఁజేయ నేకాదశి యితని యుద్ధారంభదినమనియు, కృష్ణపక్షమనుట నన్నిటం దగినప్రమాణముగఁ గన్పట్టును. ఇంతియెకాక రామ రావణయుద్ధ మమావాస్య రేయుం బవలనియు రాత్ర్యంతమున రావణుని మరణమనుటకుం గూడ సహాయముగ నున్నయది. అనంతరము రావణుఁడు సభాసదనమునకుం జని దుఃఖితుఁడగుచు రక్కసులకు నంజలియొనర్చి మీరలందఱు రథగజతురగ పదాతులం గూడియుంటిరి గాన నపరిమిత శరవర్షములం గురిపించి నరరాజులను వానరసమూహముతోన జముని సదనమునకుం బంప సమర్థులరుగాన యత్నింపుఁడు. [1] అటుగానిచో జనులందఱుఁ దిలకించుచుండ నేనొక్కఁడను మీసహాయమున రేపు లయమొనర్చెదనని నుడువ పరిఘపట్టిస శరాద్యాయుధయుతులై రక్కసులందఱు వానరులపయిఁ బడి నుగ్గునూఁటాడ ఫలవృక్షములకుం బక్షులు గుమిగూడి చను నటు లొకరక్కసునకు నూర్గురువనచరుల వంతున జుట్టును మూఁగి బాధించిన నోర్చియు నసురులచే వనచరులు పీడితులై దశరథసుతుని శరణువేఁడ నతఁడు సింగిణిం జేఁబూని కోలలం బవనుఁడు వనమునఁ దరుజాలములఁ జీకాకుచేయుపగిది నదలింపం జెదరియు, బెదరియు, మ్రగ్గియు నేయెడఁగాంచిన రాముండు గన్పట్టునటులు దోఁప గాంధర్వాస్త్రమునం [2] బదివేల యనీకముల రథంబులును, పదునెనిమిదివేల యనీకముల గజములును, పదునాల్గువేల యనీకముల హయములును, రెండులక్షల యనీకముల కాల్బలమును దివసాష్టమ భాగము (3½ గడియ) న నంతము గావింప హతశేషులగు రక్కసులు లంకకుం జనినతోడనే లలనాజనసంకులంబు కలంకఁజెంది దుర్ముఖియగు శూర్పణఖ సుముఖుఁడగు రాముని నేల గామించె, విఫలంబగుడు నంతం జనక ఖరదూషణాదులం బురికొల్పెఁ దురమున వారలీల్గుట నిదర్శనముగ నుండ రామునతి సీతం డేల చెఱగొనె, వెండియు సీతనిమ్మని విభీషణుఁడు వలుక నటులు సేయక యాతనిని విడనాడుటయుం జూడఁ దనగృహంబునకుం జిచ్చుదా నిడుకొనుచందమాయె; సీతనింబట్టి మనకు నిట్టిశోకంబు వాటిల్లెనయ్యో! నాధవుండీల్గె, నాతండ్రి యంతమునొందె, నాసుతుఁడు మృతుండాయె. నను శబ్దము లెటుఁజూచిన వినంబడుట యేకాక యువతీజనపరిదేవనంబు నారాత్రియంతయును విని మఱునాఁడుదయమున (అమావాస్య) మహోదర మ

---

(1) 6-94-5 అథవాహం శరైస్తీక్ష్ణై । ర్భిన్నగాత్రం మహారణే । భవద్భిశ్శ్వోనిహంతాస్మి । రామంలోకస్యపశ్యతః ॥

(2) 6-94-31 అనీకందశసాహస్రం । రథానాంవాతరంహసామ్ । అష్టాదశసహస్రాణి । కుంజరాణాంతరస్వినాం । చతుర్దశసహస్రాణి । సారోహాణాంచవాజినాం । పూర్ణేశతసహస్రేద్వే । రాక్షసానాంపదాతినాం । దివసస్యాష్టమేభాగే । శరైరగ్నిశిఖోపమైః । హతాన్యేకేనరామేణ । రక్షసాంకామరూపిణామ్ ॥

మహాపార్శ్వులం బిలిచి రథమాయత్తం బొనర్పుఁడని నుడువ వారలటులగావింపఁ జిఱునవ్వొలయ ఖర కుంభకర్ణ ప్రహస్తేంద్రజిత్తుల మరణమునకుం బరితపించెడు నాదు చిత్తమునకు రామలక్ష్మణులఁ జంపుటచే శాంతిం జేసి [1] నెవరు పతిపుత్రభ్రాతృ నిధనమునకుం గుందెదరో వారల యాస్రప్రమార్జనము (కన్నీరుదుడుచుట) వానరులం జంపి కావింతునని నుడివి మీరలును నాతోడన నరదమునకుం జనుండని చేయున దెద్దియు లేక రాజాజ్ఞానుసారముగ ననువర్తింప నష్టతురగ రథారోహణం బొనర్చి యాతుధానులు, భీమ నాదములం దెసలు చెవుడుపడు నట్లొనర్చుచుఁ దోడనరా రామలక్ష్మణులున్న యెడ కభిముఖముగ నరుదెంచునపుడినుండు [2] నష్టప్రభాయుతుఁడుగఁ గన్పట్ట దిశలు తిమిరావృతంబులుగ న్దోఁపనిట్టి యపశకునంబులంగనియు శంక లేక వనచరులపయింబడి సంకులపుంబోరాటమున దశముఖుఁడు సర్వతోముఖుఁడుగ విజృంభణమొనర్చి వానరులఁ గర్ణనాసోరుబాహు శిరఃకృత్తగాత్రులం గావింప దాడికోర్వమి వానరులందందఱుగ రథమును రాముపయిం బరపునెడ సుగ్రీవుఁ డడ్డపడి దురమొనర్ప నంతవిరూపాక్షుండు కదనమునకు రాఁగడ తేరుపంబడియె. దశవదనుండదిగని మహోదరునింబురికొల్ప నతండును నాక్షణమునఁ జంపంబడియె. అంత మహాపార్శ్వుండే తేరనాతని మిత్త్రికిం బలిగావించి వనచరుల్పు చెలరేఁగుతఱి రావణుండధికరోషారుణితనయనుండగుచు లక్ష్మణునితోఁ బోరాడి విడిచి శ్రీరాముపయిని బాణములనేయ నతండును శరజాలములఁ బఱపి పరస్పర వధకాంక్షచే దురమునుడుగకయుండుటయు లక్ష్మణుండు సాయమురానతనిని నొంప నంతనె విభీషణుండగ్రజుపయిన బలుశరములం బఱప దశవదనుఁ డతని నదలించి శక్తిని సౌమిత్త్రిపయిం బనుప నాతఁడు [3] మూర్ఛనొందియుండుతఱి [4] శ్రీరాముఁడు విషాదమునొందియు, [5] నియ్యది కాలంబు కాదని మరలి రావణునొంప నతఁడు పలాయనంబొందె. అంతలక్ష్మణపతనకారణమున విలాపంబొనర్చియు, సుగ్రీవాదులచే నాశ్వాసింపఁబడి యూరకయుండ సుషేణుం డంజనీసూనునకుం బర్వతానయనవిధముం దెలుప నతండు చని గొని తేర యౌషధప్రభావమున లక్ష్మణునితోడ వానరులందఱు నపగతరు

(1) 6-96-18 హతో భర్తా హతో భ్రాతా । యాసాంచ తనయా హతాః । వఘేనాద్యఽపోస్తాసాం । కరోమ్యస్రప్రమార్జనమ్ ॥

(2) అహారేవ యుద్ధారంభ ఇతి సూచయతి ॥

(3) 6-101-36 తతో రావణవేగేన । సుదూరమవగాఢయా । శక్త్యానిర్భిన్నహృదయః । పపాత భువి లక్ష్మణః ॥

(4) 37 తదవస్థం సమీపస్థో । లక్ష్మణం ప్రేక్ష్య రాఘవః । భ్రాతృస్నేహాన్మహాతేజా । విషణ్ణహృదయోఽభవత్ ॥

(5) 39 న విషాదస్య కాలోఽయ । మితి సంచింత్య రాఘవః । చక్రే సుతుములం యుద్ధం । రావణస్య వధే ధృతః ॥

జులై రి. ఆసమయమమావాస్య పగలిరువదియైదు గడియలు సుమారుండవచ్చునని యోచింపవలయు. [1] తదనంతరము లక్ష్మణాదులతో దివాకరుండస్తమించుటకుముందుగ నీదురాత్ముని వధింపఁ గోరెదనని నుడువ నంతదశముఖుఁడు మరలసమరముఖుఁడై వచ్చుటయు నిరువురకు ఘోరయుద్ధముపక్రమముగాఁగ నంతసాయంకాలమున [2] ధరాగతుండగు రామునకును రథగతుండగు రావణునకును యుద్ధము సరికాదని దేవగంధర్వాదులనుచుండఁ బాకశాసనుఁడు మాతలిం బిలిచి శక్తిశూలధనుర్బాణసహితమగు నారథమును రామవిజయమునకుఁ గొనపొమ్మని నుడువ నతండటులొనర్ప నాయరదమునకుఁ బ్రదక్షిణంబు సలిపి యధిరోహణం బొనర్చిన వెనుక ఘోరతమముగ సంగరమగుటయు నంత రావణునిశక్తి కొంచెము క్షీణముగఁ గన్పట్టసూతుఁడు రథమును వెనుదీయ నంత నతనిపై రావణుఁడు గినిసి రాఘవాభిముఖముగ నరదమును బోఁదోలుమన నటులుసేయ శ్రీరాముఁడపుడు చింతాక్రాంతుండై యుండఁగ దేవఋషిసంఘముతోడ నగస్త్యుఁడేతెంచి [3] యాదిత్యహృదయోపదేశముఁ జేయుసమయమరుణోదయకాలమని నుడువఁదగు. [4] అనంతరము మాతలి వాక్యమున బ్రహ్మాస్త్రప్రయోగముఁ జేయ [5] లోకవిరావణుఁడగు రావణుఁడు విగతజీవుండై పుడమిపయింబడియె. [6] ఇతనియుద్ధమనువసదినమున రేయుంబవలుజరగెనని నుడువవలయు. ఉదయానంతరము ధాతృ సం॥ చైత్ర శు 1 దినమున [7] విభీషణవిలాపమును [8] మం

---

(1) 6-102-48 అహంతువధమిచ్ఛామి। శీఘ్రమస్యదురాత్మనః। యావదస్తంనయాత్యేష కృతకర్మాదివాకరః ॥

(2) 6-103-5 భూమావస్థితస్యరామస్య । రథస్థస్యచరక్షసః । నసమంయుద్ధమిత్యాహు । ర్దేవగంధర్వదానవాః ॥

(3) 6-107-6 రశ్మిమంతం సముద్యతం । దేవాసురనమస్కృతమ్ । పూజయస్వవివస్వంతం । భాస్కరంభువనేశ్వరమ్ ॥

(4) 6-111-2 విసృజాస్మైవధాయత్వ । మస్త్రంపైతామహంప్రభో । వినాశకాలఃకథితో । యస్సురైస్సోద్యవర్తతే ॥

(5) 6-111-21 గతాసుర్భీమవేగస్తు । నైఋతేంద్రోమహాద్యుతిః । పపాతస్యందనాద్భూమౌ। వృత్రోవజ్రహతోయథా ॥

(6) 6-110-37 దేవదానవయక్షాణాం । పిశాచోరగరక్షసాం । పశ్యతాంతన్మహాద్యుద్ధం । సర్వరాత్రమవర్తత ॥

(7) 6-112-1 భ్రాతరంనిహతంస్పృష్ట్వా । శయానంరామనిర్జితం । శోకవేగపరీతాత్మా । విలలాపవిభీషణః ॥

(8) 6-114-2 దశగ్రీవంహతంస్పృష్ట్వా । రామేణాచింత్యకర్మణా । పతింమన్దోదరీతత్ర । కృపణాపర్యదేవయత్ ॥

డోదరీ ప్రలాపమును [1] విభీషణుఁడగ్రజున కగ్నిసంస్కారాది కృత్యములు జరపుటయు మఱునాఁడు (చైత్ర శు 2) [2] విభీషణుని లంకారాజ్యమునకుఁ బట్టాభిషిక్తునిఁ జేసిరి. లోకమున నాశౌచము పదిదినములుండుట యాచారముగ నుండ మరణానంతర దినమున (రెండవదినము) బట్టాభిషేకముఁ జేయుటెటులని మన చదువరులకు మాత్రమేకాక వినినవారలకుఁగూడ సందేహముగలుగక మానదు. కాన ప్రమాణమునువివరించెద. [3] అగ్నివేద, సమన్వితుఁడగు విప్రున కొకదినము మాత్ర మాశౌచ మనియు, కేవలవేదముఁ జదువు వానికి మూఁడుదినములనియు, రెంటిహీనునకుఁ బదిదినములనియు స్మృతులలో గన్పట్టుచు గాన నితఁడగ్నివేదసమన్వితుఁడగుట నొకదిన మాశౌచమని నిర్ణయమొనర్చి మఱుదినమునఁ బట్టాభిషేక మొనర్పఁ జను. అనంతరము సీతాశోధనయు [4] తత్సమయ సమాయాత పితామహాది స్తుతియు, [5] హుతవహుఁడు తరుణాదిత్య వర్ణాభయగు జనకజను రామున కర్పించుటయు, విమానాగ్రగతుఁడగు దశరథున కంజలియొనర్చి యాశీర్వాదములఁ గొనుటయు [6] రామకార్యమున నిధనమొందిన వనచరులు పునర్జీవితులగుటకుఁ బురుహూతువలన వరములఁగొనుటయు ననునీకార్యములు చైత్ర శు 3 దినమున జరిగినయవి. [7] ఆరాత్రియంతయు నచటనే కడపి [8] యుదయమైనపిదప విభీషణుఁడు, స్నానాంగరాగ వస్త్రాభరణా

(1) 6-114-112 సదదౌపావకంతస్య । విధియుక్తం విభీషణః । స్నాత్వాచైవార్ద్రవస్త్రేణ। తిలాన్దూర్వాభిమిశ్రితాన్ । ఉదకేనచసమ్మిశ్రా । న్ప్రదాయవిధిపూర్వకమ్ ॥

(2) 6-115-14 ఘటేనతేనసౌమిత్రి । రభ్యషించద్విభీషణమ్ । లంకాయాంరక్షసాంమధ్యే । రాజానంరామశాసనాత్ ॥

(3) యాజ్ఞవల్క్యః "ఏకాహాచ్ఛుధ్యతేవిప్రో । యోగ్నివేదసమన్వితః । త్ర్యహాత్కేవలవేదస్తు । ద్విహీనోదశభిర్దినైః ॥"

(4) 6-120-13 భవాన్నారాయణోదేవః । శ్రీమాంశ్చక్రాయుధోవిభుః । ఏకశృఙ్గోవరాహస్త్వం । భూతభవ్యసపత్నజిత్ ॥

(5) 6-121-1 అఙ్కేనాదాయవైదేహీ । ముత్పపాతవిభావసుః ॥

(6) 6-123-13 సముత్థాస్యన్తిహరయో । యేహతాయుధిరాక్షసైః । ఋక్షాశ్చసహగోపుచ్ఛా। నికృత్తాననబాహవః ॥

(7) 6-123-24 లక్ష్మణేనసహభ్రాత్రా । వాసమాజ్ఞాపయత్తదా । తతస్తుసాలక్ష్మణరామపాలితా । మహాచమూర్హృష్టజనాయశస్వినీ । శ్రియాజ్వలన్తీ విరరాజసర్వతో । నిశాప్రణీతేవహి శీతరశ్మినా ॥

(8) 6-124-1; తాంరాత్రిముషితంరామం । సుఖోత్థితమరిందమం । అబ్రవీత్ప్రాంజలిర్వాక్యం। జయంపృష్ట్వావిభీషణః ॥ స్నానానిచాఙ్గరాగాణి । వస్త్రాణ్యాభరణానిచ । చన్దనానిచదివ్యాని । మాల్యానివివిధానిచ । ఉపస్థితాస్త్వాంవిధివ । త్త్వాస్నపయిష్యంతిరాఘవ ॥

దుల నలంకరించుకొన దయచేయుఁడని శ్రీరాముని వేఁడ, [1] ధర్మచారుఁ
డగు భరతుని విడనాడి నేనొనర్పుటఁ దగదు గాన సుగ్రీవాదుల కందఱకును
నలంకరింపుమని యానతీయ నట్టులు జరిగిన వెనుక భరతునిఁ జూడ చిత్తము త్వర
పడుచున్నయది. విమానముఁగొని తెమ్ము పయనమొనర్చెదనన విభీషణుఁడు సర్వ
ము సజ్జమొనర్ప మా కార్యమునకుఁ దోడ్పడిన వానరుల రత్నవస్త్రార్థ విభూషితులఁ
జేయుమన నతఁడు సంతసించి తగువిధమునఁ బూజయొనర్ప, రాముఁడు విమానా
రూఢుఁడై "మీరందఱు (వానరరాక్షసులు) మదినెంచి మిత్రకార్యమును నెఱవే
ర్చితిరి. మీమీ రాజ్యముల సుఖముగ వసింపుఁ"డనిన [2] నందఱు కరముల మొగిడ్చి
దేవర పట్టాభిషేకమును జూడఁ గోర్కి గలదు, గాన తమతోడ నయోధ్యకుఁ జని మ
రలి మామా దేశములకుఁ బోయెదమని నుడువ నంత నందఱు విమానారూఢులై విను
వీథిఁ బోవునెడ నియ్యది లంక, యిది వనచరనిశాచరులకు జరగిన సంగరరంగము,
యిది మహేంద్రగిరి, యిది కిష్కింధ, యనినంతనె, సీత, తారాప్రభృతులగు వనచ
రయువతులతో నయోధ్యకుఁ జన నిచ్ఛగలదని నుడువుటయు నంత విమానమును ని
లిపి యాదినమంత యచ్చోటన గడపి మఱుదినముదయమున వనచరసతులతోడన వి
మానారూఢులై చనునెడ ఋశ్యమూక పంపాశబరీజనస్థాన పర్ణశాలా గోదావరీ సు
తీక్ష్ణాశ్రమ శరభంగాశ్రమ చిత్రకూట ప్రయాగాదులఁ జూపుచు చనిచని [3] చతు
ర్దశసంవత్సరపూర్తి దినమగు నా పంచమి (చైత్ర శు 5) దినమున భరద్వాజాశ్రమ
మునకుఁ జని మునింగాంచి నమస్కరింప ననామయంబడుగ నాయన చే నతిథిసత్కార
పూర్వకముగ వరంబులంగొని [4] ఋషియాజ్ఞచే యాదినమంతయు నచటనె కడు
పందలఁచి పవనసూతింగని యయోధ్యకుంజని యటఁ గుశలంబు నెఱుఁగుమనియు శృం
గిబేరపురమున గుహునకు క్షేమమును జెప్పుమనియు భరతునింగాంచి మనయుదంతం
బు సాకల్యముగఁ జెప్పి తన్ముఖవర్ణదృష్టివ్యాభాషణంబుఁ (మొగముతీరు చూపు పలు
కు) లరాజ్యంబెవరు పాలింప నెంచునో తెలిసికొనుమని పంప నపుడ చని గుహునిం
గాంచి ప్రవృత్తంబు దెలిపి, యయోధ్యకుం గ్రోశమాత్ర పథమున నాశ్రమమున

---

(1) 6-124-6 తంవినా కైకయీపుత్రం । భరతంధర్మచారిణమ్ । నమేస్నానంబహుమతం । వస్త్రాణ్యాభరణానిచ ॥

(2) 6-125-20 ఊచుఃప్రాంజలయోరామం । వానరాశ్చవిభీషణః । అయోధ్యాంగంతుమిచ్ఛామ । సర్వాన్నయతునోభవాన్ । దృష్ట్వాత్వామభిషేకార్ద్రం । కౌసల్యామభివాద్యచ । అచిరేణాగమిష్యామ । స్వాన్గృహాన్నృపతేస్సుత ॥

(3) 6-127-1 పూర్ణేచతుర్దశేవర్షే । పంచమ్యాంరఘునందనః । భరద్వాజముపాగమ్య । వవందేనియతోమునిమ్ ॥

(4) 6-127-18 అర్ఘ్యమద్యగృహాణేదం । మయోధ్యాంశ్వోగమిష్యసి । బాఢమిత్యేవసంహృష్టో । ధీమాన్వరమయాచత ॥

నారచీరలజినములం ధరించి జటలం జెన్నొంది వ్యసనమున దీనుఁడై కృశుండునై కా
షాయాంబరధరు లగు పురోహితామాత్యయుతుఁడగు నొకనిం గాంచి సన్నివేశముల
నీతంఁడు భరతుఁడని యెంచి యతనితో జనస్థాననివాసియు, జటాధారియు, రావణుని
రణమునం గూల్చి జనకజను మరలనొంది యనుజసహితుఁడగు నీయగ్రజుఁ డిదె రాఁగ
లఁడని నుడువ నతిముదమున నొడలెఱుఁగక పడియు లబ్ధసంజ్ఞుఁడై ప్రియవాదియగు
వాయుసూతి నాలింగన మొనర్చి చిరకాలమున వనవాసముం జేయ నరిగిన మన్నాథు
ని చరితంబు వినం బ్రీతి వొడము చున్నయది. బ్రతికి యుండిన సుఖములఁ బడయవచ్చు
నను సామెతను సుఖము వినవయ్యె. నరరాజునకును వానరరాజునకును సమాగమ
మెటులు జరగె నుడువుమని యడుగ నంజనీసూనుఁడు రాముని వనవాసవిధమును పుత్ర
శోకమున దశరథుని మరణమును, దూతలం బంప నయోధ్యకు నీరాకయు నీరాజ్య
కాంక్షారాహిత్యమును, చిత్రకూటమునకుం జని రాజాజ్ఞచేఁ బాదుకాగ్రహణమును
నివి నీకుం దెలిసినవియే కద ! నీవు చనిన వెనుక దండకారణ్యప్రవేశమును, విరాధవధ
యు, శరభంగదర్శనము నచ్చటబుష్యాశ్రమములవసించుటయు, పంచవటీతీరవాస
ము, శూర్పణఖరాకయు, ముక్కుసెవులఁ దఱుఁగుటయు, ఖరదూషణాదివధయు,
రావణునికడకుం జని యది దుఃఖించుటయు, మారీచసాహాయ్యమున రావణుఁ డేతెంచి
సీతను హరించుటయు, లంకలో నొకరమ్యహర్మ్యమున నునిచియనునయోక్తుల
నుడివిన నసమ్మతిని జూప నశోకవనమున నామెనుంచుటయు, నటకురంగమును జంపి
రాముఁడు పర్ణశాలను జనకజం గానక గోదావరీప్రాంతవనముల వెదకుటయు, నంతక
బంధదర్శనమున భావికాలశుభసూచకముల నతఁడు సెప్పఁ బంపాతీరమున సుగ్రీవుని
తో మైత్రియొనర్చి యాతనిశత్రుఁడగు వాలినిందునిమి వానరరాజ్యమునకుఁ బట్టంబు
గట్టుటయు, దశకోటి వనచరులు సీతాన్వేషణంబునకుం జనుటయు ననేకదినములు గ
డవ సంపాతియను గృధ్రరాజువలన జానకీవృత్తాంతంబు దెలిసికొని నేన (హనుమ)
శతయోజన విస్తారమగు లవణపయోధి లంఘించి సీతనుగాంచి యంగుళీయకమునిచ్చి
చూడామణింగొని రక్కసులనుక్కడంచి లంకనుగాల్చి రామునకీయుదంతంబు విన్న
వించుటయు, యుద్ధయాత్రయొనర్చి సేతువుబంధించి శ్రీరాముఁడు రావణుని, లక్ష్మ
ణుఁ డింద్రజిత్తును దెగటార్చి బ్రహ్మేంద్రాదులవరంబులం గొని భరద్వాజాశ్ర
మమున నేఁడునివసించె. [1] ఎల్లి పుష్యమీనక్షత్రమున నాయనను గనఁగలవని
నుడువఁ జిరకాలమునకు మనోరథమీడేఱెనని శత్రుఘ్నుని రావించి సూర్యో
దయమువఱకు పట్టణమలంకరింపఁ బనిచె. అట శ్రీరాముండు పరివారయు
తుఁడై భరద్వాజాశ్రమమున నాదినముం (చైత్ర శు 5) తయుఁ గడపి మఱుదిన
ము (చైత్ర బ6) దయమున నందిగ్రామముచేరి భరతశత్రుఘ్నుల నుపలాలించి వి

(1) 6-129-57 తంగంగాంపునరాసాద్య । వసంతంమునిసన్నిధౌ । అవిఘ్నంపుష్యయోగేన ।
శ్వోరామంద్రష్టుమర్హసి ॥

మానంబుననిచిపుచ్చ నంత శత్రుఘ్నువచనమున జడలవిసర్జించి యాసాయంతనము న కయోధ్యంజేరి కౌసల్యాకైకేయీసుమిత్రలకు వందనంబులొనర్చి [1] సుగ్రీవాదులకు వేర్వేఱ నిలయపర్యంకములను దీపసహితములుగ నేర్పఱిచి [2] యుషఃకాలమున వానరులు పారావారజలంబు లభిషేకార్థము తెచ్చిన పిదప నుదయానంతరము ధాతృ సం॥ చైత్ర శు 7 గురువారముపుష్యమీనక్షత్రమునఁ బట్టాభిషిక్తుఁడగు సమయమున భరతలక్ష్మణులు వ్యజనముల విసర శత్రుఘ్నుఁడు ఛత్రముంబూన వానరరాక్షసేంద్రులు వింజామరలు వీవ, పవనసుతుఁడు పాదములనొత్త [3] శ్రీరామచంద్రుని సీతతోఁగూడ రత్నమయపీఠమున వసిష్ఠుఁ డునుపఁ బట్టాభిషేకం బపరిమిత వైభవమున జరుగునెడ దేవతలు స్తుతించిరి, గంధర్వులు గానముచేసిరి. అప్సరసలు నర్తనములు సలిపిరి, పుష్పవృష్టియుంగురిసె. అంత నాయుత్సవమును నేత్రసాఫల్యముగ నందఱు(పురజనులు పరజనులు) గాంచి తమతమ యునికికిఁ దగునటులు బహుమతులఁగొని వానరులందఱుఁ జనుటయు నా సం॥ చైత్ర బ 30 రోహిణీనక్షత్రయుతమందవాసరమున [4] నిక్ష్వాకుకులధనమగు శ్రీరంగధామమును విభీషణుఁడు పొంది లంకకుంజనియె. అనంతరము వేనవేలువత్సరములు రాజ్యపాలన మొనర్చి యశ్వమేధాదిక్రతువులంజేసి సమస్తదేవతల సంతుష్టి పఱిచినట్లు వాల్మీకివిరచితమున విశదమగుచున్నది.

---

(1) 6-131-47 పాణౌగృహీత్వా సుగ్రీవం । ప్రవివేశతమాలయమ్ । తత స్తైలప్రదీపాంశ్చ । పర్యఙ్కా స్తరణానిచ । గృహీత్వా వివిశుః క్షిప్రం । శత్రుఘ్నేన ప్రచోదితాః ॥

(2) యథా ప్రత్యూషసమయే । చతుర్ణాం సాగరాంభసామ్ । పూర్ణైర్ఘటైః ప్రతీక్షధ్వం తథా కురుత వానరాః ॥

(3) 6-131-53 తతస్స ప్రయతో వృద్ధో । వసిష్ఠో బ్రాహ్మణైస్సహ । రామం రత్నమయే పీఠే । సహసీతం న్యవేశయత్ ॥

(4) 6-131-91 లబ్ధ్వా కులధనం రాజా । లంకాం ప్రాయా ద్విభీషణః ॥

పూర్వభాగము-సమాప్తము.